27 . 2. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

శుక్రవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 262 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## సిఎం రేవంత్‌లో హిమాచల్ మంత్రి భేటీ

**హైదరాబాద్,ఫిబ్రవరి26 వెలుతురు:** హిమాచల్ ప్రదేశ్ మంత్రి విక్రమాదిత్య సింగ్ హైదరాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసారు. మంత్రిని సిఎం సాదరంగా స్వాగతించి సన్మానించారు.



## భారతీయ విద్యాభవన్ తరహాలో స్కూళ్లు

- మౌళిక వసతులతో పాటు..బ్రేక్‌ఫాస్ట్
- విజయ డెయిరీ ద్వారా అవసరమైన పాల సరఫరా
- రవాణా కోసం ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం
- ప్రైవేట్ స్కూళ్ల ఫీజులకు కళ్లెం వేసేలా చర్యలు
- విద్యారంగంపై సమీక్షలో సిఎం రేవంత్ కీలక ఆదేశాలు



**హైదరాబాద్,ఫిబ్రవరి26 వెలుతురు:** కోర్ అర్బన్ రీజియన్‌లో ప్రభుత్వ స్కూల్స్‌లో మౌలిక సదుపాయాల కల్పనపైన దృష్టి సారించాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. భారతీయ విద్యా భవన్, జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూళ్లల్లో ఉన్న మౌలిక సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉండాలని సూచించారు. గురువారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్






## ప్రభుత్వ పథకాల అమలు బాధ్యత మాదే

- శిక్షణ పూర్తి చేసుకున్న అధికారులతో సిఎం రేవంత్

**హైదరాబాద్,ఫిబ్రవరి26 వెలుతురు:** తెలంగాణ ప్రజలు ఆకలినైనా సహిస్తారు కానీ, ఆధిపత్యాన్ని సహించబోరని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేసి గ్రూప్ 1 పరీక్షలను నిర్వహించి.. నియామక పత్రాలు అందించామన్నారు. గ్రూప్ 1, 2



## వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేస్తాం

- పేదలే ఇందిరమ్మ ప్రభుత్వం పేటెంట్
- వెలుగుమెట్లలో 2023లో ఇళ్లు కూలగొట్టింది బిఆర్ఎస్ ప్రభుత్వమే
- ప్రభుత్వ ప్రగతిని చూడలేని కేసీఆర్ & కో విష ప్రచారం
- వరుస ఎన్నికల్లో ప్రజల బుద్ధి చెబుతున్నా మారని బిఆర్ఎస్ వైఖరి
- కాళేశ్వరం ప్రాజెక్ట్ లో బిఆర్ఎస్ అవినీతికి బిజేపీ సహకారం
- కేసీఆర్ అసెంబ్లీకి రావాలి - మంచి సలహాలు సూచనలు ఇవ్వాలి
- మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్ స్పష్టీకరణ



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 26:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పటివరకు జరిగిన పార్లమెంటు, ఉప ఎన్నికలు, పంచాయితీరాజ్, మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టడాన్ని జీర్ణించుకోలేక ప్రతిపక్ష బిఆర్ఎస్ నేతలు ప్రభుత్వంపై విషప్రచారం చేస్తున్నారని, దీనికి మరోవైపు బిజేపీ నేతలు వంతపాడుతున్నారని మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట స్వామి ఆరోపించారు. గురువారం నాడు సచివాలయంలో

## రాష్ట్రంలో అభివృద్ధిపై వందరోజుల కార్యక్రమాలు

- మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనేలా కార్యాచరణ
- ప్రతీ శాఖ వందరోజుల కార్యాచరణపై ప్రణాళిక
- మార్చి 1న జిల్లా కలెక్టర్లతో సిఎం రేవంత్ సమావేశం
- అధికారుల సమావేశంలో సిఎస్ రామకృష్ణారావు ఆదేశం

**హైదరాబాద్,ఫిబ్రవరి26 వెలుతురు:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై 100 రోజుల కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణా రావు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తోపాటు రాష్ట్ర మంత్రులు ప్రజా ప్రతినిధులు పాల్గొనే ఈ వంద రోజుల కార్యక్రమంలో అన్ని శాఖల వారీగా విస్తృత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. డా.బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక



## ఇజ్రాయెల్-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి26 వెలుతురు:** ఇజ్రాయెల్-భారత్ మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరనుందని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. అలాగే ఇజ్రాయెల్‌లో కూడా త్వరలో యూపీఐ సేవలను వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ మేరకు యూపీఐ

- ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు
- ఇజ్రాయిల్ పర్యటనలో ప్రధాని మోడీ ప్రకటన
- త్వరలోనే ఇండియా వస్తానన్న నెతన్యాహు

పేమెంట్స్ విషయంలో ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. యూపీఐ పేమెంట్స్‌తో పాటు ఏఐ, వ్యవసాయం తదితర రంగాల్లో ఒప్పందాలు కుదిరాయి. రెండు దేశాల మధ్య త్వరలోనే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం జరగనున్నట్టు ఇరు దేశాల ప్రధానులు సంయుక్త ప్రకటనలో వెల్లడించారు. మొత్తం 27 రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు దేశాలు అంగీకరించాయి. మరోవైపు గాజాపై ప్రధాని మోదీ మరోసారి భారత్ వైఖరిని స్పష్టం చేశారు. మానవత్వం ఎప్పుడూ సంఘర్షణకు బలికాకూడదని అన్నారు. ప్రస్తుతం శాంతి ప్రణాళిక ద్వారా ఓ ముందడుగు పడిందని, ఈ ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతుగా నిలుస్తుందని మోదీ

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

- మొత్తం 45 మందిని బదిలీ చేస్తూ ఉత్తర్వులు
- పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం




## ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

- వలసదారుల పట్ల అనుసరిస్తున్న విధానంపై కోర్టు ఆగ్రహం



**న్యూయార్క్,ఫిబ్రవరి26 వెలుతురు :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ఆ దేశ న్యాయస్థానాల్లో వరుసగా

## తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం

- ముగ్గురు మంత్రుల పన్నాగం ఇది
- అసెంబ్లీలో మీ పక్షాన పోరాడుతాం
- కోర్టుల్లో పైసా ఖర్చు లేకుండా నిలబడతాం
- వెలుగుమట్ల బాధితులను పరామర్శించిన కెటిఆర్

### పేదల ఇళ్లు కూల్చిన దుర్మార్గులు





## నదుల అనుసంధానమే శ్రీరామరక్ష

- కాళేశ్వరం కట్టినా మేం అభ్యంతరం చెప్పలేదు
- గోదవరిలో వృధా జలాలు వినియోగంలోకి తెస్తాం
- నదుల అనుసంధానంతో తెలుగుతల్లికి జలహారతి పడతా
- తాగు,సాగునీటి సరఫరా లక్ష్యంగా ప్రాజెక్టుల నిర్మాణం
- సాగునీటి రంగంపై శాసనసభలో సీఎం చంద్రబాబు

### వంశధార నుంచి పెన్నా వరకూ నదులను అనుసంధానించాలి

### పోలవరం - నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుతో మేలు

**అమరావతి,ఫిబ్రవరి26 వెలుతురు:** పోలవరం - నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టు వల్ల ఎవరికీ నష్టం లేదని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు మరోమారు స్పష్టం చేశారు. గోదావరి నుంచి సముద్రంలోకి వెళ్లే వృథాగా వరద జలాలను.. ఆయా ప్రాజెక్ట్‌లకు తరలిస్తామని పేర్కొన్నారు. గోదావరిపై ఎగువన తెలంగాణ రాష్ట్రం కాళేశ్వరం ప్రాజెక్టు కట్టిందని, దీనికి తాము అభ్యంతరం చెప్పలేదని ప్రస్తావించారు. రెండు తెలుగు రాష్ట్రాలకూ దీని వల్ల లాభం కలుగుతుందని ఉద్ఘాటించారు. పోలవరం - నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకి పొరుగు రాష్ట్రం అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. ప్రకృతిని ఆరాధించడం.. నీటిని పూజించే సంప్రదాయం మనదని సీఎం చంద్రబాబు అన్నారు. గోదావరికి అఖండ హారతి ఇచ్చామని, కృష్ణాకు పవిత్ర హారతి ఇచ్చామని గుర్తు చేస్తూ.. నదులను పూజించడం సంప్రదాయంగా పెట్టుకున్నామని తెలిపారు. సాగునీటి రంగంపై సీఎం

## ప్రభుత్వ పథకాల అమలు బాధ్యత మీదే

ఉద్యోగుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలను అమ్ముకున్నామని కోర్టుల్లో లీగల్ లిటిగేషన్ పెట్టారని, రాష్ట్ర ప్రభుత్వం ఒక్క తప్పు కూడా చేయలేదని అన్నారు. బాగా చదువుకున్న వాళ్లను టీజీపీఎస్సీలో నియమించాం. అన్ని జాగ్రత్తలతో పరీక్షలు నిర్వహించి ఫలితాలు ప్రకటించాం. మీరంతా శిక్షణ పూర్తి చేసుకొని ఉద్యోగాల్లో చేరుతున్నారు. ప్రభుత్వం మిమ్మల్నే రాష్ట్ర ప్రతినిధులుగా భావిస్తోంది. మీ ద్వారానే ప్రభుత్వ పథకాలు అమలవుతాయి. మేం ఎన్ని పాలసీలు చేసినా.. దాని అమల్లో మీరే చాలా ముఖ్యం. బాధ్యతాయుతమైన పదవుల్లో చేరుతున్నారు. ఉద్యోగవిరమణ రోజు వరకు ఇదే స్ఫూర్తితో పని చేయాలి' అని దిశానిర్దేశర చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నతాధికారులతోపాటు శిక్షణ పూర్తి చేసుకున్న 271 మంది గ్రూప్-1, 171 మంది గ్రూప్-2 అధికారులు, 51 మంది మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ట్రంప్‌కు మరో ఎదురుదెబ్బ

ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ప్రపంచ దేశాలపై సుంకాల విషయాల ఇప్పటికే కోర్టు నుంచి వ్యతిరేక తీర్పు రాగా.. తాజాగా వలసదారుల విషయంలోనూ అదే అనుభవం ఎదురైంది. అక్రమ వలసదారులను వారికి సంబంధం లేని ఇతర దేశాలకు తరలించడాన్ని అక్కడి ఫెడరల్ కోర్టు తప్పుబట్టింది అక్రమ వలసదారుల విషయంలో ట్రంప్ కార్యవర్గం తీసుకున్న నిర్ణయాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ మసాచుసెట్స్‌లోని యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి తీర్పునిచ్చారు. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత అక్రమ వలసదారులను టా÷-గ్గ÷ట్ చేసిన సంగతి తెలిసిందే. అక్రమ వలసదారులను అమెరికా నుంచి గ్వాటమాల, దక్షిణ సూడాన్, కోస్టారికా వంటి ఇతర దేశాలకు తరలించారు. దీంతో ఈ తరలింపు ముప్పును ఎదుర్కొంటున్న వలసదారులు కోర్టులో దావా వేశారు. దావాపై తాజాగా న్యాయస్థానంలో విచారణ జరిగింది. సరైన భద్రతా చర్యలు తీసుకోకుండా, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, తగిన సమయం ఇవ్వకుండా వారికి సంబంధం లేని వేరే దేశాలకు తరలించడం చట్ట విరుద్ధమని కోర్టు తీర్పునిచ్చింది (÷బి।ట।సజీ ఇనీబీసబి తిపపతిణసజీబితినీని ఇజీబ।). ట్రంప్ కార్యవర్గం నిర్ణయాన్ని తాత్కాలికంగా సస్పెండ్ చేసింది. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు ట్రంప్ యంత్రాంగానికి 15 రోజుల సమయం ఇచ్చింది.

## ఇజ్రాయెల్-భారత్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం

హామీ ఇచ్చారు. ÷ుగా, త్వరలోనే భారత పర్యటనకు రావాల్సిందిగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహును ఆహ్వానించారు. అంతకు ముందు ఇజ్రాయెల్ పార్లమెంట్‌లో ప్రధాని మోదీ చేసిన ప్రసంగాన్ని నెతన్యాహు ప్రశంసించారు. ఆయన ప్రసంగం ప్రతి ఒక్కరినీ కదిలించిందని అన్నారు. భారత్‌కు రుణపడి ఉన్నామని అన్నారు. మోదీ తమకు స్నేహితుడు కంటే ఎక్కువని అభివర్ణించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇజ్రాయెల్ పర్యటన రెండు దేశాల మధ్య సరికొత్త మైత్రికి నాంది పలికింది. విమానాశ్రయం నుంచి ఇజ్రాయెల్ పార్లమెంట్ వరకు మోడీకి లభించిన ఘన స్వాగతం ఈ పర్యటన ప్రాధాన్యతను చాటిచెప్పింది. పర్యటనలో భాగంగా నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు తన వ్యక్తిగత విషయాన్ని ఒకటి పంచుకొని అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు మాట్లాడుతూ.. తన భార్యతో తన మొదటి డేట్ ఒక భారతీయ రెస్టారెంట్‌లో జరిగిందని, ఆ భోజనం అద్భుతంగా ఉండటం వల్లే వారి బంధం బలపడిందని సరదాగా వ్యాఖ్యానించారు. దీనికి తాను, తన పిల్లలు కూడా భారత్‌కు రుణపడి ఉంటామని ఆయన అనగానే ప్రధాని మోడీ నవ్వు ఆపుకోలేక పోయారు. భారతదేశంలోని అపారమైన ప్రతిభను, ఇజ్రాయెల్‌లోని సాంకేతిక పరిజ్ఞానాన్ని కలపడం ద్వారా అద్భుతాలు సృష్టించవచ్చని ఇద్దరు నేతలు ఆకాంక్షించారు. ప్రధానంగా కచ్చితమైన వ్యవసాయం, సాఫ్ట్‌వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయించుకున్నారు. ఆవిష్కరణలు, సాంకేతికత, అభివృద్ధికి సంబంధించి రెండు దేశాల మధ్య 16 కీలక అవగాహన ఒప్పందాలు జరిగాయి. రెండు దేశాల మధ్య స్నేహాన్ని మరింత బలోపేతం చేసేందుకు త్వరలోనే భారత్‌లో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నేతలు నిర్ణయించారు. 'మా వ్యక్తిగత స్నేహం, ప్రభుత్వాల మధ్య సహకారం, ప్రజల మధ్య అనుబంధం నానాటికీ బలపడుతోంది' అని నెతన్యాహు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. దీనిని కొనసాగించేందుకు సాధ్యమైనంత త్వరగా భారతదేశంలో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పర్యటన కేవలం దౌత్యపరమైన ఒప్పందాలకు మాత్రమే పరిమితం కాకుండా, ఇద్దరు దేశాధినేతల మధ్య ఉన్న బలమైన వ్యక్తిగత స్నేహాన్ని ప్రపంచానికి చాటిచెప్పింది.

## వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేస్తాం



ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ బలరాం నాయిక్, రామ సహాయం రఘుమారెడ్డి, ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డి, మాధవరెడ్డితో కలసి మాట్లాడారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ...2023 జూలై 15న వెలుగుమట్లలో నాటి బిఆర్ఎస్ ప్రభుత్వమే పేదల ఇండ్లను కూలగొట్టించిందని చెబుతూ నాడు కూల్చివేత సంఘటనల ఫోటోలను ప్రదర్శించారు. అంతేగాక వెలుగుమెట్లలో పేదలకు ఇండ్లు తిరిగి కట్టిస్తామని హామీ ఇచ్చి గాలికి వదిలేసింది. కానీ ఇందిరమ్మ ప్రభుత్వం హైకోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా అక్కడ అక్రమంగా ఉన్న ఇండ్లను తొలగించడం జరిగింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సూచనల మేరకు అక్కడ అర్హులైన పేదలకు ఇంటి స్థలం, ఇళ్లు ఇస్తాం. పేదలే ఇందిరమ్మ ప్రభుత్వం పెటెంట్. ఈవిషయంలో నిజంగా పేదలపై బిఆర్ఎస్ బావ మరుదులు, ఫాంహౌస్ లో ఉండి కుట్రలు చేస్తున్న కేసీఆర్ వెంటనే స్పందించి కాళేశ్వరంలో దోచుకున్న, దాచుకున్న సొమ్ములో కొంత భాగాన్ని బయటకు తీసి పేదలకు ఇళ్లు కట్టించి పాప పరిహారం చేసుకోవాలని మంత్రి పొంగులేటి సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను కాదని కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్ట్ ను చేపట్టి ఎనిమిదవ వింతగా ప్రచారం చేసుకుంది. వారి హయాంలోనే లక్షలాది కోట్ల ప్రాజెక్ట్ కట్టడం, అవినీతి కారణంగా బీటలువారడం కూడా జరిగింది. నాలుగేళ్లలో 168 టిఎమ్‌సీ నీరు ఇస్తామని చెప్పి దీనిలో 50 టిఎంసీల నీటిని సముద్రం పాలుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ బిఆర్ఎస్ కు ఎటీఎం గా మారిందన్న బిజేపీ నేతలు బిఆర్ఎస్ తో చేతులు కలిపారు. జస్టిస్ ఘోష్ కమీషన్ నివేదిక ఇచ్చినా, అసెంబ్లీలో తీర్మానం చేసి సిబిఐకి ఇచ్చినా ఇంతవరకు కేంద్రం కనీసం స్పందించలేదు.బిఆర్ఎస్ ప్రభుత్వం గతంలో వదిలేసిన ప్రాజెక్ట్ లను మేం పూర్తి చేస్తున్నాం. 16 నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీకి కేసీఆర్, బావ బావమరుదులు వచ్చి మాట్లాడాలి. వారు గతంలో ప్రతిపక్షానికి మాట్లాడే అవకాశం ఇవ్వలేదు. మేం కచ్చితంగా అవకాశం ఇస్తాం.వచ్చి మంచి సలహాలు, సూచనలు ఇవ్వాలి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..బిఆర్ఎస్ ప్రభుత్వం నీటి ప్రాజెక్ట్‌ల విషయంలో ఉత్తర తెలంగాణకు పూర్తిగా అన్యాయం చేసింది. 196 టిఎంసీల నీరు ఇస్తామని చెప్పి 168 టీఎంసీలకు పరిమితం చేసింది. 50 టీఎంసీలు సముద్రంలో కలిపింది. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది. మా ప్రభుత్వం వచ్చాక శ్వేత పత్రం ఇచ్చాం. కాళేశ్వరంపై చర్చించాం. కేంద్రం చర్యలు కోరాం. కాంగ్రెస్ ప్రభుత్వం సుమారు 48వేల కోట్లు మిత్తీగా కట్టింది. కేంద్రప్రభుత్వం ఇకనైనా నిధులు ఇవ్వాలి అని కోరారు. మంత్రి వివేక్ వెంకట స్వామి మాట్లాడుతూ .. బిఆర్ఎస్ పార్టీ అవినీతికి పాల్పడినందును దేశంలోని ప్రాంతీయ పార్టీల్లోకెల్లా ధనిక పార్టీగా మారింది.సుమారు వెయ్యి కోట్ల రూపాయిల ఫిక్స్‌డ్ డిపాజిట్లు , ఎలక్ట్రోరల్ బాండ్లు దీనికి నిదర్శనం. కాళేశ్వరం ప్రాజెక్ట్ కారణంగా ఏర్పడిన నష్టాన్ని కేసీఆర్ నుంచి వసూలు చేయాల్సిన అవసరం ఉంది. కాంట్రాక్టర్లు, కాసుల కోసమే బిఆర్ఎస్ అనుకూల నీటిప్రాజెక్ట్‌లను చేపట్టింది.

# భారతీయ విద్యాభవన్ తరహాలో స్కూళ్లు

సెంటర్‌లో ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌పైన సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశానికి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ బాలకృష్ణా రెడ్డి , విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా , కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ కుమార్, అంబేద్కర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని మార్గనిర్దేశం చేశారు. బ్రేక్ ఫాస్ట్ స్కీమ్‌లో తప్పనిసరిగా పాలు అందజేయాలని నిర్దేశిరచారు. ఇందుకోసం విజయా డైరీ నుంచి పాలు సేకరించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత కోసం ఏఐ టెక్నాలజీని వినియోగించాలని దిశానిర్దేశర చేశారు. కోర్ అర్బన్ రీజియన్ మినహా మిగిలిన నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఒక్కొక మండలంలో ఆరుట్ల స్కూల్ తరహాలో ట్రాన్స్‌పోర్ట్‌తో సహా అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ట్రాన్స్‌పోర్ట్ కోసం ఎలక్ట్రికల్ బస్సుల ఏర్పాటు పైన అధ్యాయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రైవేట్ స్కూల్స్‌లో నిబంధనలకు మించి ఫీజులు వసూలు చేస్తే అనుమతి రద్దుతో పాటు రికవరీ చేసేలా నిబంధన విధించాలని హుకుం జారీ చేశారు. ప్రైవేట్ స్కూల్స్‌లో ఫీజుల నియంత్రణకు సంబంధించి రికమండేషన్స్‌ని ప్రజాభిప్రాయం కోసం వెబ్‌సైట్‌లో ఉంచాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం

**ఖమ్మం,ఫిబ్రవరి26 వెలుతురు:**

తెలంగాణలో దుర్మార్గమైన ప్రభుత్వం రాజ్యమేలుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో తొలగించిన ఆక్రమణలను కేటీఆర్ పరిశీలించారు. బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. వచ్చే నెల16వ తేదీ నుంచి అసెంబ్లీ ప్రారంభ మవుతుందని ఖమ్మం ప్రజల సమస్యను అసెంబ్లీలో ప్రస్తావిస్తామని అన్నారు. మీ అందరికీ న్యాయం జరిగేవరకూ మీ పక్షాన ప్రభుత్వంపై పోరాడతామని చెప్పుకొచ్చారు. తాము అధికారంలోకి రాగానే మీ అందరికీ ఇదే స్థలంలో ఇళ్లస్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తామని కేటీఆర్ భరోసా కల్పించారు. అందరూ ధైర్యంగా ఉండాలని అంటూ బాధితులకు కేటీఆర్ మాటిచ్చారు. హైదరాబాద్ నుంచి ఖమ్మం వరకు ఎక్కడ చూసినా కూల్చివేతలేనని ఆరోపించారు. ఖమ్మంలో కూల్చివేసిన కాలనీ చూశానని.. ముగ్గురు మంత్రులకు 60 ఎకరాల మీద కన్నుబడిందని ఆక్షేపించారు. ముగ్గురు మంత్రులు కలిసికట్టుగా ఈ దుర్మార్గం చేశారని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వంలో ఎవరికీ తాము అన్యాయం చేయలేదని కేటీఆర్ స్పష్టం చేశారు. అందరూ ధైర్యంగా ఉండాలని.. మీ అందరికీ అదే ప్రాంతంలో అక్కడే ఇళ్ల స్థలాలు ఇల్లు ఇస్తామని మాటిచ్చారు. ఇక్కడి వారందరికీ అండగా నిలబడాలని తాను వచ్చానని చెప్పుకొచ్చారు. ఇళ్ల కూల్చివేతపై కోర్టుకి కూడా వెళ్దామని.. మీకెవరికీ ఒక రూపాయి ఖర్చు లేకుండా మా తరపున తమ లీగల్ టీం పోరాడుతుందని మాజీమంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. పేదలు ఎంతో కష్టపడి కట్టుకున్నఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వం బుల్డోజర్లతో కూల్చివేస్తున్న సంగతి తెలిసిందే. రేవంత్ సర్కార్ కనికరం లేకుండా ఖమ్మం అర్బన్ వెలుగుమట్ల భూదాన్ భూముల్లో పేదల ఇళ్లను నేలమట్టం చేస్తోంది. ఈ క్రమంలో వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖమ్మం జిల్లా వెలుగుమట్ల బాధితులను కలిశారు. ఇళ్లు కోల్పోయిన వెలుగు మట్ల బాధితులను కేటీఆర్, పార్టీ నేతలతో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మిమ్మల్ని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుస్తరు. మీకు అది చేస్తం.. ఇది చేస్తం.. అది చేస్తమని.. మీ 900 కుటుంబాల్లో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తాడు. మీరు ఐక్యంగా ఉంటేనే విజయం సాధిస్తరు.. లేదంటే వీళ్లు ఏం చేస్తరు. ఏ 100 మందితో వేలి ముద్రలు తీసుకొని మీకు ఆన్నేన్నో ఇస్తరు.. కేసీఆర్ 2000 డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టించారు. వాటిలో కొన్ని మిగులున్నయట. ఆ ఇండ్లలో కొంతమందికిస్తమని చెప్పి వారిని లాక్కెళతారని కేటీఆర్ హెచ్చరించారు. ఓపీడీఆర్ వాళ్లు గతంలో ఎప్పుడో చేసిన పని. పాపం వాళ్లేం తప్పు చేయలేదు.. మీకు పట్టాలిప్పించారు. వాళ్లు తప్పు చేసిందేమి లేదు.. ఇప్పుడు వాళ్లను పట్టుకుని ప్రభుత్వం నానా మాటలు అంటోంది. ల్యాండ్ మాఫియానట.. ఎవడమ్మా ల్యాండ్ మాఫియా.. ఎవడైతే ఇవాళ మీ చుట్టూ వందల ఎకరాలు కొన్నాడో.. ఎవడైతే పేదవాడి ఇల్లు కట్టుకున్నడో వాడు మాఫియానా..? మీకు జరిగిన కష్టం.. మీ ఏడుపులు రాష్ట్రం మొత్తం చూసింది. మీ పిల్లలు, మీరు పడుతున్న అవస్థలు చూసే కేసీఆర్ సార్ మమ్మల్ని పంపించారు. దయచేసి ధైర్యంగా ఉండండి.. మీకు అన్ని రకాలుగా అండగా అజయ్ అన్న, మా ఎంపీ గాయత్రి రవిచంద్ర ఉంటారన్నారు. ఏ తప్పు జరుగకపోతే ఆర్డీవోను ఎందుకు వెంటనే బదిలీ చేశారు. సమాధానం చెప్పాలే ప్రభుత్వం. మంత్రులు తప్పు చేయకపోతే.. నిజంగా ధైర్యముంటే వాళ్లెందుకు రావడం లేదు.. ఇక్కడికి.. వాళ్లొచ్చి మాట్లాడాలి కదా.. అందుకే మీరు ధైర్యంగా ఉండండి. మీ వెంబడి కేసీఆర్ అన్న ఉన్నడు.. కేటీఆర్ అన్న ఉన్నడు. మేమంతా ఉన్నం. ఎట్టి పరిస్థితుల్లో మీకు న్యాయం జరిగేదాకా మేము అండగా ఉంటామని హామీనిచ్చారు. మీకు అన్ని కాగితాలున్నాయి.. కోర్టుకు పోదాం.. కోర్టుకు కూడా మీరు రూపాయి ఖర్చు పెట్టుకునే పని లేదు. పార్టీ తరపున మేం కొట్లాడుతాం.. మీకు మేం అండగా ఉంటాం. మళ్లీ వస్తాం మిమ్మల్ని కాపాడుకుంటాం. న్యాయపరంగా పట్టాలిప్పించే ప్రయత్నం చేస్తాం. దయచేసి ఐకమత్యాన్ని కోల్పోకండి.. సంఘటితంగా, ఒక్కటిగా ఉండండిని సూచించారు.

## తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

**హైదరాబాద్,ఫిబ్రవరి26 వెలుతురు:**

తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. మొత్తం 45 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. పరిపాలనా అవసరాల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఒకేసారి 45 మంది ఐఏఎస్ అధికారులకు బదిలీలు, పోస్టింగ్‌లు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ బదిలీల్లో కలెక్టర్ల స్థాయిలో పెద్దఎత్తున మార్పులు చోటుచేసుకున్నాయి. పలు జిల్లాలకు కొత్త కలెక్టర్ల నియామకం జరిగింది. మహబూబాబాద్, మెదక్, రాజన్న సిరిసిల్ల, భద్రాద్రి జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించారు. టీఎస్‌జీపీడీసీఎల్‌కు కొత్త సీఎండీ నియామకం జరిగింది. సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) ముఖ్యకార్యదర్శిగా రాహుల్ బొజ్జా నియమితులయ్యారు. బీసీ సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శిగానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. పంచాయతీరాజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సంజయ్‌కుమార్, విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా దాన కిషోర్‌ను నియమించారు. ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ విభాగం కార్యదర్శిగా గౌరవ్ ఉప్పల్, దేవాదాయశాఖ కమిషనర్‌గా ఎం.హనుమంతరావు, ప్రజావాణి రాష్ట్ర నోడల్ అధికారిగా డి.దివ్యను ప్రభుత్వం నియమించింది. వీరితో పాటు పలు జిల్లా కలెక్టర్లనూ ప్రభుత్వం బదిలీ చేసింది. యాదాద్రి భువనగిరి కలెక్టర్‌గా అనురాగ్ జయంతిని నియమించింది. పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా సంజయ్ కుమార్‌ను నియమించారు. విపత్తు నిర్వహణ, రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా దాన కిషోర్‌కు బాధ్యతలు అప్పగించారు. ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా శ్రీధర్‌ను నియమించారు. ఎండోమెంట్స్ కమిషనర్‌గా హనుమంత రావుకు కొత్త బాధ్యతలు అప్పగించారు. ఫైనాన్స్ శాఖ సెక్రటరీగా గౌరవ్ ఉప్పల్‌ను నియమించారు. ఐటీ, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా ఎన్.శ్రీధర్‌కు బాధ్యతలు అప్పగించారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా చిత్రా మిశ్రాను నియమించారు. విజయేంద్ర - మహబూబ్‌నగర్ కలెక్టర్ పదవి నుంచి సోషల్ వెల్ఫేర్ శాఖ కార్యదర్శిగా నియామకం అయ్యారు. అద్వైత్ కుమార్ సింగ్ - మహబూబాబాద్ నుంచి ఢిల్లీ తెలంగాణ భవన్ సమన్వయ శాఖకు బదిలీ అయ్యారు. సిక్తా పట్నాయక్ - నారాయణపేట్ నుంచి ఆర్థిక శాఖకు ప్రత్యేక కార్యదర్శిగా బదిలీ అయ్యారు. సందీప్ కుమార్ ఝా - జనగాం కలెక్టర్‌గా నియామకం అయ్యారు. ముష్రఫ్ అలీ ఫారూఖీ - టీఎస్‌జీపీడీసీఎల్ సీఎండీగా నియామకం అయ్యారు. జితేష్ వి.పాటిల్ - టీఎస్‌జీపీడీసీఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. స్నేహ శబరీష్ - మహబూబాబాద్ కలెక్టర్‌గా నియామకం అయ్యారు. గరిమా అగర్వాల్- రాజన్న సిరిసిల్ల కలెక్టర్‌గా నియామకం జరిగింది. ప్రతిమ సింగ్ - మెదక్ కలెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. అనికేత్ - భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్‌గా ,చాహత్ బజ్పాయి - హనుమకొండ కలెక్టర్‌గా,ఖుష్బూ గుప్తా - మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా , పమేలా సత్పతి - లేబర్ కమిషనర్‌గా, అనురాగ్ జయంతి - యాదాద్రి కలెక్టర్‌గా ,ప్రదీప్ జైన్ - నారాయణపేట్ కలెక్టర్‌గా నియామకం జరిగింది.

## రాష్ట్రంలో అభివృద్ధిపై వందరోజుల కార్యక్రమాలు

ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని సి.ఎస్ నిర్వహించారు. స్పెషల్ సి.ఎస్ లు జయేష్ రంజన్, వికాస్ రాజ్ ,సి.వీ ఆనంద్ , సంజయ్ కుమార్ , మహేష్ దత్ ఎక్కా, సబ్యసాచి ఘోష్, నవీన్ మిట్టల్, దాన కిషోర్, అహ్మద్ నదీమ్, తదితరులు హాజరైన ఈ సమావేశంలో సి.ఎస్ మాట్లాడుతూ, ఈ వంద రోజుల కార్యక్రమంపై ఈ నెల 28వ తేదీన నిర్వహించే కార్యదర్శుల సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా మార్చ్ 1వ తేదీ ఆదివారం నాడు జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. మార్చి 2వ తేదీ నుండి జూన్ 9 వ తేదీ వరకు వివిధ అభివృద్ధి పనులపై ప్రతీ శాఖ తమ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని, జిల్లా కలెక్టర్ల సమావేశంలో చర్చనీయాంశాలు వెంటనే రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు రాష్ట్ర మంత్రులు ప్రారంభిస్తారని ఇందుకు గాను ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ప్రభుత్వ భవనాలను సిద్ధం చేయాలనీ అన్నారు. ప్రధానంగా గ్రామీణాభివృద్ధి, మున్సిపల్, హెల్త్, ఎడ్యుకేషన్, పంచాయితీ రాజ్, వ్యవసాయం, రెవెన్యూ, పర్యాటక, పరిశ్రమలు, మహిళా శిశు సంక్షేమం, గృహనిర్మాణం, రెవెన్యూ, విద్యుత్, కార్మిక తదితర అన్ని శాఖలు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సి.ఎస్ పేర్కొన్నారు. ముఖ్యంగా, పారిశుధ్యం గ్రామీణాభివృద్ధి ఆరోగ్య తదితర కార్యక్రమాలపై నూతనంగా ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లకు అవగాహన చైతన్య కార్యక్రమాల మాదిరిగా కార్యక్రమాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. సచివాలయం తోపాటు హెచ్.ఓ.డి లలో ఈ-ఆఫీస్ ను అమలు చేయాలని ఆదేశించారు.

# నదుల అనుసంధానమే శ్రీరామరక్ష

చంద్రబాబు శాసనసభలో మాట్లాడారు. గంగా- కావేరి అనుసంధానం కావాలనేది నా ప్రగాఢ ఆకాంక్ష అని చెప్పారు. ఏ పనైనా చిన్న ఆలోచనతోనే మొదలవుతుంది. గంగా-కావేరి అనుసంధానం సాధ్యాసాధ్యాలపై ఆనాడే చర్చలు జరిగాయి. నదుల అనుసంధానం చేసి తెలుగుతల్లికి జలహారతి ఇచ్చే బాధ్యత మాది. నదుల అనుసంధానం వల్ల నీటి సమస్యలు తగ్గుతాయి. రాష్ట్రంలో కట్టిన ప్రాజెక్టులన్నీ ఎన్డీయే లేదా తెదేపా హయాంలోనే జరిగాయి. పట్టిసీమ నుంచి 100 టీఎంసీలు కృష్ణాకు తీసుకొచ్చాం. వెలిగొండ ప్రాజెక్టుకు నేనే శంకుస్థాపన చేశా... నేనే పూర్తి చేస్తున్నా. ధవళేశ్వరం వద్ద బ్యారేజీ నిర్మాణం వల్ల కాటన్ దొరను ఇప్పటికీ గుర్తుపెట్టుకుంటున్నారు. గోదావరి జిల్లాల్లో కాటన్ దొర విగ్రహాలు పెట్టి పూజిస్తున్నారని చంద్రబాబు అన్నారు. 2047 విజన్‌లో భాగంగా కూటమి ప్రభుత్వం ప్రధానంగా నీటి భద్రతపైనే దృష్టి సారించిందని సీఎం వ్యాఖ్యానించారు. గోదావరి, కృష్ణా పుష్కరాలను కూడా ఘనంగా నిర్వహించే బాధ్యత తమ ప్రభుత్వానికే దక్కిందని తెలిపారు. గోదావరికి అఖండ హారతి, కృష్ణా నదికి పవిత్ర హారతి ఇవ్వడం ద్వారా జలాలను అత్యంత విలువైన వనరుగా భావిస్తున్నామని పేర్కొన్నారు. గోదావరి నది నుంచి సగటున ఏడాదికి 3 వేల టీఎంసీల నీళ్లు సముద్రంలోకి వృథాగా పోతున్నాయని వివరించారు. వంశధార నుంచి పెన్నా వరకూ రాష్ట్రంలో నదులను అనుసంధానిస్తే సమస్యలు పరిష్కారమవుతాయని సీఎం చంద్రబాబు వెల్లడించారు. గంగా-కావేరీ అనుసంధానం జరగాలన్నది తన ప్రగాఢమైన ఆకాంక్ష అని చెప్పుకొచ్చారు. గంగా - కావేరి అనుసంధానం సాధ్యాసాధ్యాలపై ఆనాడే చర్చలు జరిగాయని ప్రస్తావించారు. నదులు అనుసంధానం చేసి, తెలుగు తల్లికి జలహారతి ఇచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామని తెలిపారు. హంద్రీనీవా ద్వారా 738 కిలోమీటర్ల మేర కాలువలను విస్తరించి కుప్పంలో పరమ సముద్రం చెరువు వరకూ నీరిచ్చామని వివరించారు. మడకశిర వరకూ నీళ్లు తీసుకెళ్లి ఆ ప్రాంత దాహార్తిని తీర్చామన్నారు. ఎన్టీఆర్ హయాంలోనే రాయలసీమకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా లాంటి ప్రాజెక్టులు చేపట్టినట్లు ప్రస్తావించారు. సాగునీటిపై 2014 నుంచి 2019లో రూ.68 వేల కోట్లు ఖర్చు చేశామని పేర్కొన్నారు. గడిచిన 20 నెలలుగా రూ.20 వేల కోట్ల వరకూ ఖర్చు చేయగలిగామని వివరించారు. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకూ నీరిచ్చి, శ్రీశైలంలో నీటిని పొదుపు చేసి 100 టీఎంసీలను రాయలసీమకు తరలించామని వెల్లడించారు. అందుకే ఆ ప్రాంతం రతనాల సీమగా మారిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి మార్కాపురంతో సహా వివిధ ప్రాంతాలకు న్యాయం చేస్తామని సీఎం చంద్రబాబు భరోసా కల్పించారు. ఆర్థిక ఇబ్బందులున్నా కూడా మార్కాపురం, ఒంగోలు జిల్లాలను సస్యశ్యామలం చేస్తామని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. 30 ఏళ్ల ముందు ఆ ప్రాజెక్టు శంకుస్థాపన చేసి.. మొదటి దశను ఈ ఏడాది జూలైలోనే పూర్తి చేసి నీళ్లు ఇస్తామని చెప్పుకొచ్చారు. వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2500 కోట్ల మేర ఇంకా ఖర్చు చేయాల్సి ఉందని వివరించారు. రూ.456 కోట్లతో ఫీడర్ కాలువ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. ఈ క్రెడిట్ మొత్తం వైసీపీనే చోరీ చేస్తోందని ఆగ్రహించారు. వెలిగొండకు నీళ్లు రాకుండానే జగన్ రెడ్డి రిబ్బన్ కట్ చేశారని ఎద్దేవా చేశారు. కుప్పం లోనూ ట్యాంకర్లు తీసుకువచ్చి కాలువలో పోశారని విమర్శించారు. జగన్ హయాంలోని ఐదేళ్లలో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులని నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. రూ.2 వేల కోట్లతో ఉత్తరాంధ్ర ప్రాజెక్టులన్నీ దశలవారీగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టును విధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. డయాఫ్రాం వాల్‌ను గోదాట్లో కలిపేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో మళ్లీ ఆ ప్రాజెక్టును పరుగులు పెట్టిస్తున్నామని చెప్పుకొచ్చారు. పుష్కరాలకంటే ముందు ఆ ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని మాటిచ్చారు. చింతలపూడి ఎత్తిపోతలను పూర్తి చేసి ఏలూరు, కృష్ణా జిల్లాలకు నీరు అందించేలా చర్యలు చేపడతామని పేర్కొన్నారు. 1312 టీఎంసీల నీటిని ఏపీ ప్రాజెక్టుల్లో నిల్వ చేసుకునే అవకాశం ఉందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 'ప్రస్తుతం 793 టీఎంసీల నీటితో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లూ కళకళలాడుతున్నాయి. మే 15 తేదీన నారుమళ్లకు నీరిచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. 16 లక్షల హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ సాగుతో దేశంలోనే అగ్రస్థానంలో ఏపీ ఉంది. నీటి నిర్వహణ నుంచి పొదుపు చేసే వరకూ నీటి వినియోగదారుల సంఘాలకు అప్పగిస్తున్నాం. ఏపీ వ్యాప్తంగా భూగర్భ జలాల పెంపునకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నాం. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా సగటున 7 మీటర్ల లోతులో భూగర్భజలాలు ఉన్నాయి. భూగర్భజలాలు గణనీయంగా పెరగటంతో కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ మోటార్ల ద్వారా వినియోగం కూడా తగ్గింది. తద్వారా రూ.91 కోట్ల మేర విద్యుత్ కూడా ఆదా అయ్యింది. ఏపీలో 50 శాతం గ్రీన్ కవర్ పెరిగేలా చర్యలు తీసుకుంటున్నాం. ఒక్క తిరుమలలోనే 89 శాతం మేర పచ్చదనం ఉంది. గత పాలనలో గుండ్ల కమ్మ గేట్లు కొట్టుకుపోతే గేట్లు పెట్టేందుకు కూడా కాంట్రాక్టర్లు ముందుకు రాలేదు. వైసీపీ హయాంలో పోలవరం డయాఫ్రాం వాల్ కొట్టుకుపోతే.. దాన్ని కూడా గుర్తించలేదు. జగన్ హయాంలో చేయని తప్పునకు నన్ను 53 రోజుల పాటు జైల్లో పెట్టారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకూ నీరు ఇవ్వాలనే లక్ష్యంతోనే పనిచేస్తున్నాను. కావేరిపై రెండు రాష్ట్రాలు ఎలా కొట్టుకున్నాయో చూశాం. నీరుంటే ఎలాంటి సమస్యలూ రావు. నీటి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. కొందరు రాజకీయం కోసమే నీటి సమస్యల్ని తీసుకొస్తున్నారు. ఏపీకి ఉండే వాటర్ సెక్యూరిటీ దక్షిణ భారత్‌లో మరే రాష్ట్రానికీ లేదు. భూమినే జలాశయంగా మార్చి నీటి సంరక్షణ చేయాలని అందరికీ పిలుపునిస్తున్నాను. వ్యవసాయానికి, పరిశ్రమలకు నీరు ఇవ్వడంతో పాటూ ప్రతి ఇంటికీ తాగునీరు ఇస్తే లక్ష్యాన్ని సాధించినట్లే. తెలుగు తల్లికి జలహారతి ఇచ్చేలా ప్రతి ఎకరాకూ నీరిచ్చే ధృఢ సంకల్పంతో పనిచేస్తున్నాం. రాష్ట్రంలో ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు బ్లూ ప్రింట్‌ను కూడా సిద్ధం చేస్తున్నాం' అని సీఎం నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. చేయని నేరానికి నన్ను గత పాలకులు.. 53 రోజులు పాటు జైల్లో పెట్టారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీరు ఇవ్వాలన్న లక్ష్యంతోనే పని చేస్తున్నా. కావేరిపై రెండు రాష్ట్రాలు ఎలా కొట్లాడుకుంటున్నాయో చూశాం. నీరు పుష్కలంగా ఉంటే ఎలాంటి సమస్యలు రావు. నీటి భద్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. కొందరు రాజకీయం కోసమే నీటి సమస్యలను తీసుకొస్తున్నారు. ఏపీకి ఉండే వాటర్‌సెక్యూరిటీ దక్షిణ భారత్‌లో మరే రాష్ట్రానికీ లేదు. భూమినే జలాశయంగా మార్చి నీటి సంరక్షణ చేయాలని అందరికీ పిలుపునిస్తున్నా. సాగునీరు, పరిశ్రమలకు నీరు, ప్రతి ఇంటికీ తాగునీరు ఇస్తే లక్ష్యం సాధించినట్లే. తెలుగుతల్లికి జలహారతి ఇచ్చేలా ప్రతి ఎకరాకు నీరివ్వాలని సంకల్పం. రాష్ట్రంలో ప్రాజెక్టుల పూర్తికి బ్లూప్రింట్ సిద్ధం చేస్తున్నాం అని చంద్రబాబు వివరించారు.

# సంపాదకీయం.. మమతా బెనర్జీ కళ్లు తెరవాలి !



బెంగాల్లో సర్ ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో అక్కడ జ్యుడిషియల్ అధికారుల అజమాయిషీలో జరగాలని ఇటీవల సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతోపాటే సర్ ప్రక్రియను అడ్డుకోరాదని మమతా బనర్జీకి సుప్రీం గట్టిగానే సూచించింది. నిజానికి సర్ ప్రక్రియ ద్వారా ఓట్లను సంస్కరించడం అవసరమే. తమిళనాట లక్షల్లో ఓట్లు తొలగించారు. గుజరాత్‌లోనూ తొలగించారు. ఇప్పుడు దక్షిణాదిలో కూడా సర్ ప్రక్రియ కొనసాగనుంది. ఈ క్రమంలో ఓట్లు తొలగింపు వల్ల ఎవరైనా తమ ఓటు నిజంగానే కోల్పోతే వారి పక్షాన ప్రభుత్వం పోరాడాలి. అంతే తప్ప అడ్డుకోవడం సరికాదు. ఇదేదో రాజ్యాంగ విఘాతం కలిగించారన్న రీతిలో ప్రచారం చేయడం విపక్షాలకు తగదు. ఎన్నికల కమిషన్ ఏం చేసినా, ఎలా చేసినా విమర్శించే విపక్ష స్థానంలో ఉన్న కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డిఎంకెపార్టీలు తీవ్రంగా అడ్డుపడు తున్నాయి. బ్యాలెట్ బాక్స్ లతో ఓటింగ్ విధానం ఎలక్ట్రానిక్ ఓటింగ్ పద్ధతికి మారాక కొన్ని ఎన్ని కల వరకూ బాగా నడిచిందని ప్రశంసలు ఇచ్చిన పార్టీలు ఇప్పుడు ఆ విధానం వల్ల తమకు నష్టం వాటిల్లుతోందని ఘోషిస్తున్నాయి. పార్టీ ఏదైనా తమకు ఓటింగ్ అనుకూలంగా రాకపోయి ఓటమిపాలైతే ఎలక్ట్రానిక్ ఓటింగ్ పక్రి యలో లోటుపాట్లు ఉన్నందునే తాము ఓడిపోయామని విమర్శలు గుప్పిస్తున్నారు. విపక్ష పార్టీలు తమ స్థానాలు మారినా విమర్శలకు వెనుకాడడం లేదు. 'సర్' పేరెత్తితేనే విపక్షాల్లో అదీ అతి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ అపచారం జరిగిందని అంటున్నారు. ఇలా కాకుండా ఎక్కడైనా ఓట్ల తొలగింపుతో ఎవరైనా నష్టపోతే దానిని ఆధారంగా చేసుకుని పోరాడాలి. కానీ మొత్తం ప్రక్రియనే వ్యతిరేకించడం ద్వారా రాజ్యాంగాన్ని తృణీకరిస్తున్నాయని గుర్తించాలి. సుప్రీం ఇచ్చిన ఆదేశాలు లేదా సూచనలు ఆయా రాజకీయ పార్టీలకు కనువిప్పు కావాలి. ఇంకా సర్ ప్రక్రియను అప్రతిష్టపాలు చేయాలనే ఆలోచన నుంచి రాజకీయ పార్టీలు బయటపడాలి. ఎన్నికల కమిషన్ పై సవాల్ చేసిన కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీపై తమ నిరసన ధ్వనులను పెంచుతున్నాయి. ఒకపక్క ఎన్నికల కమిషన్ త్వరలో ఎన్నికలు జరిగే పశ్చిమబెంగాల్, తమిళ నాడు, కేరళ వంటి రాష్ట్రాలలో ఓటర్ల జాబితా విస్తృత సవరణ (సర్) కార్యక్రమాన్ని చేపట్టగా కాంగ్రెస్ అధ్యక్షు డు రాహుల్గాంధీ, 'ఓట్ చోరీ' ప్రచార కార్యక్రమాన్ని బహుళ ప్రచారం చేస్తున్నారు. బీహార్ ఎన్నికల్లో చతికిలపడినా ఓటరు జాబితా విషయంలో రాజీ పడేది లేదనే ధోరణిలో ముందుకు కదులుతున్నారు. బీహార్లో 'సర్' కార్యక్రమం చేపట్టినప్పుడు ఎన్నికల కమిషన్ను కాంగ్రెస్ పార్టీ విపరీ తంగా ఆరోపణలు గుప్పించింది. ఎన్నికల కమిషన్ తన ధోరణిలో తనప్రణాళిక ప్రకారం ఓటరు జాబితా సవరణ కార్యక్రమం చేపట్టింది. ఎన్నికలు సజావుగానే నడిపించింది. బీహార్లో అప్పటికే అధికారంలో ఉన్న పార్టీకే ప్రజలు పట్టం కట్టారు. అంటే విపక్షాల అభ్యంతరాలు ఎవరినీ కదిలించలేదన్నది సుస్పష్టం. అయినా కాంగ్రెస్ తదితర పక్షాలు తాము పట్టిన కుందేటికి మూడే కాళ్లన్న ధోరణిలో తమ పిడివాదంతో విమర్శలు గుప్పిస్తున్నాయి. ఓటు దొంగల కబంధ హస్తాల నుంచి భారత ప్రజాస్వామ్యాన్ని రక్షించే నినాదంతో కాంగ్రెస్ సంతకాల సేకరణ చేస్తోంది. బీహార్ ఫలితాల తర్వాత కాంగ్రెస్ పార్టీ తన ఆలోచనలో మార్పు తెచ్చుకోగలదని అందరూ భావించారు. కానీ అలా జరుగలేదు. కనీసం ఆది నుంచీ ఒకే మాటమీద వ్యవహా రాన్ని నడిపిస్తున్నారు. బోగస్ ఓట్లను చేర్చడం, విపక్ష అనుకూల ఓటర్లను తొలగించడం, ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడడం వంటివి ఎన్నికల కమిషన్ భారతీయ జనతా పార్టీలు కలిసికట్టుగా వ్యవహరిస్తున్నాయన్నది కాంగ్రెస్ ఆరోపణలు. బిజెపి ఓటర్లకు ఆయా నియోజక వర్గాల్లో నగదు పంచుతున్నా చర్యలు తీసుకోకుండా, ఇసి సహకరిస్తోందని విపక్షాలు గట్టిగా నమ్ముతున్నాయి. తాజాగా పశ్చిమ బెంగాల్లో ఓటర్ల జాబితా సవరణ మొదలైంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కూడా ఎన్నికల కమిషన్పై రుసరుసలాడుతున్నారు. దేశవ్యాప్తంగా ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఒక ఉద్దేశపూర్వక కుట్రగా అభివర్ణించారు. బీహార్ లో 'సర్' అమలులో విజయవంతమైన కార్యక్రమంగా రూపొందించి దేశవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమాన్ని చేప ట్టేందుకు ఇసి నిర్ణయం తీసుకుందంటే అది ఎంతోమంచి కార్యక్రమమేననుకోవాలి. అయినా బిజెపియేతర ఇండియా కూటమిలు ప్రధానపక్షమైన కాంగ్రెస్ఎన్నికల కమిషన్ వివవరణలను ఆకళింపు చేసుకోలేకపోయింది. దానికితోడు దేశవ్యాప్త 'సర్' విచారణ కోసం నియమితులైన 16మంది బిఎల్ఎలు ఒత్తిడి వల్లనే మరణించారన్న వార్తలను ఆసరాగా చేసుకుని ఇసి ఒత్తిడిలపై కాంగ్రెస్ ధ్వజమెత్తింది. పశ్చిమ బంగలోని ధులగోరి, బిరాటి, న్యూటేన్ ఘుసురి వంటి ప్రాంతాల్లో ఎక్కువగా ఉండే బంగ్లా దేశీయులు ఓటర్ల జాబితా ఏరివేతలో తగు పత్రాలు చూపలేక అక్రమంగా వలస వచ్చినట్లు తేలినవారంతా ఇప్పుడు బంగ్లాదేశ్ దారిపట్టారు. ఇప్పుడీ కార్యక్రమం వలన పశ్చిమ బెంగాల్లో సంక్లిష్ట పరిస్థితులేర్పడ్డా యి. బంగ్లాదేశ్ నుంచి వచ్చి బెంగాల్లో ఉండేవారి పత్రా లను చూసే పనిని బిఎస్ఎఫ్ జవాన్లకు అప్పగించారు. వెనక్కివెళ్లే సమయంలోనూ వీరే వారిపత్రాలను పరిశీ లించి పోలీసులకు పంపాల్సి ఉంటుంది. ఈ పక్రియ ఎంతో కష్టమైనది. సుదీర్ఘమైనది. బంగ్లాదేశీయుల రివర్స్ మైగ్రే షన్తో బెంగాల్ పోలీసులు సతమత మవుతున్నారు. సరైన పత్రాలు లేనివారిని నిర్బంధించి జైల్లోపెట్టే పరిస్థితి ఉంది. నిజానికి బంగ్లాదేశీయులు పశ్చిమ బెంగాల్లో ప్రవేశించిన ప్పుడు దళారీల ద్వారా ఆధార్ కార్డులు రేషన్ కార్డులు, ఓటరు ఐడీలతో ప్రవేశించారు. ఇప్పుడు అలాంటి ఎన్నీ బయటపడి పత్రాలన్నీ నకిలీవని తేలుతున్నందున మమతా బెనర్జీ సిగ్గుపడాలి.

## ప్రధాని నరేంద్రమోడీ అరుదైన రికార్డు


- ఇన్‌స్టాలో వంద మిలియన్లు దాటిన ఫాలోవర్లు




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి26( వెలుతురు):**
భారత ప్రధాని నరేంద్ర మోదీ మరో అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. ప్రపంచంలో 100 మిలియన్ ఇన్‌స్టా ఫాలోవర్లు కలిగిన తొలి రాజకీయ నేతగా సరికొత్త రికార్డును నెలకొల్పారు. 2014లో ప్రధాని మోదీ తొలిసారిగా ఇన్‌స్టాగ్రామ్‌లో చేరారు. యువతరానికి కనెక్ట్ కావడంతో ఆయన ఫాలోవర్ల సంఖ్య నాటి నుంచీ పెరుగుతూనే ఉంది. ఫాలోవర్ల సంఖ్యాపరంగా ప్రధాని మోదీ తరువాతి స్థానంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిలిచారు. ఆయనను ఇన్‌స్టాలో ఫాలో అయ్యే వారి సంఖ్య 43.2 మిలియన్‌లు. ఆ తరువాతి స్థానాల్లో ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబొవో సుబియాంతో (15 మిలియన్ ఫాలోవర్లు), బ్రెజిల్ అధ్యక్షుడు లూలా డి సిల్వా (14.4 మిలియన్ ఫాలోవర్లు), తుర్కియే అధ్యక్షుడు ఎర్డొగాన్ (11.6 మిలియన్ ఫాలోవర్లు), అ÷-జర్గ÷ంటీనా ప్రెసిడెంట్ జేవియర్ (6.4 మిలియన్ ఫాలోవర్లు) ఉన్నారు. ట్రంప్‌తో పాటు ఆ తరువాత నాలుగు స్థానాల్లో ఉన్న నేతల ఫాలోవర్ల సంఖ్యను కూలిపి చూసినా ప్రధాని మోదీ కంటే తక్కువగానే ఉండటం గమనార్హం. ఇక భారతీయ నేతల్లో కూడా ఫాలోవర్ల సంఖ్యాపరంగా ప్రధాని నెం.1గానే ఉన్నారు. ప్రధాని తరువాతి స్థానంలో ఉన్న యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు 16.1 మిలియన్ ఇన్‌స్టా ఫాలోవర్లు ఉండగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి ఉన్న ఫాలోవర్ల సంఖ్య 12.6 మిలియన్లు. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే ప్రధాని ఇన్‌స్టా వేదికగా వివిధ అధికారిక కార్యక్రమాలు, అంతర్జాతీయ పర్యటనలు, రాజకీయ కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు వివరాలను పంచుకుంటూ ఉంటారు. తన మనసులోని భావాలను కూడా ఫాలోవర్లతో షేర్ చేసుకుంటుంటారు.

## వివాహ బంధంతో ఒక్కటైన విరోష్

**హైదరాబాద్,ఫిబ్రవరి26( వెలుతురు):**



నటులు విజయ్ దేవరకొండ, రష్మిక వివాహబంధంతో ఒక్కటైనట్లు తెలుస్తోంది. గురువారం ఉదయం 10.10కి రష్మిక మెడలో విజయ్ మూడుముళ్లు వేసినట్లు సమాచారం . దీంతో ఈ జంటకు అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ పెళ్లి వేడుక రెండు సంస్కృతులు, సంప్రదాయాల కలయికగా జరుగుతోంది. ఉదయం విజయ్ వైపు నుంచి హిందూ సంప్రదాయ పద్ధతిలో వివాహం జరిగింది. రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ వేదికగా జరుగుతోన్న ఈ వివాహానికి ఇండస్ట్రీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ వివాహ సంబరాల్లో భాగంగా విజయ్ - రష్మిక 'విరోష్ ప్రీమియర్ లీగ్' పేరుతో సరదాగా ఓ చిన్న క్రికెట్ మ్యాచ్‌ను నిర్వహించినట్లు ఇన్‌స్టా వేదికగా పంచుకున్నారు. అలాగే బుధవారం హల్దీ వేడుకను నిర్వహించినట్లు విరోష్ జోడీ తెలియజేసింది. ఇక వీరి వివాహ విందును మార్చి 4న హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు.

## అబద్ధాలు ప్రచారం చేయడంలో ప్రధాని మోడీ గారికి వెన్నతోపెట్టిన విద్య



ఈ మధ్య సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ పోస్టర్ చూశాకముఖ్యంగా "చిన్నప్పుడే రోబోను తయారు చేశాను" అని ప్రధాని మోదీ క్లెయిమ్ చూశాకఒక జశీఅస్త్రతీవం వాదిగా దీని వెనుక ఉన్న మానసిక ధోరణులపై స్పందించకుండాఉండలేకపోతున్నాను. అందుకే ఈ పోస్ట్. ఒక వ్యక్తి తన గతాన్ని వాస్తవాలకు విరుద్ధంగా, అత్యద్భుతమైన కథలతో నిరంతరం పునర్నిర్మించుకోవడాన్ని సైకాలజీలో Pseudologia Fantastica or Mythomania (అబద్ధాలను నిజాలుగా నమ్మించే దీర్ఘకాలిక మానసిక స్థితి) అంటారు. సాక్ష్యాలు లేని విజయాలను, అసాధ్యమైన ఘనతలను పదే పదే వల్లించడం వెనుక ఉన్న అసలు ఉద్దేశం ఒక 'దైవ సమానమైన' లేదా 'అసామాన్యమైన' ఇమేజ్‌ని ప్రజల అచేతన మనస్సులో (Subconscious Mind) ఇంజెక్ట్ చేయడం.
ఒక సైకాలజిస్ట్‌గా, ఈ ప్రవర్తనలోని డొల్లతనాన్ని ఈ క్రింది శాస్త్రీయ అంశాల ద్వారా విశ్లేషిస్తున్నాను.

### 1. The Ghost Past

సాధారణంగా ఏ వ్యక్తికైనా స్కూల్ ఫ్రెండ్స్, కాలేజీ మేట్స్ ఉంటారు. కానీ, ఒక దేశ ప్రధానితో కలిసి చదివామని చెప్పుకునే ఒక్క సహాధ్యాయి కూడా దశాబ్ద కాలంగా బహిరంగంగా సాక్ష్యం చెప్పకపోవడం ఒక 'సిస్టమాటిక్ ఫ్యాబ్రికేషన్' (కృత్రిమంగా సృష్టించిన చరిత్ర)కు నిదర్శనం. రైల్వే స్టేషన్‌లో టీ అమ్మడం అనేది సామాన్యుల సానుభూతిని పొందేందుకు వాడిన ఒక 'పొలిటికల్ ఎమోషనల్ యాంకర్'. ఆధారాలు లేని ఏ గతం అయినా అది కేవలం ఒక కట్టుకథ మాత్రమే.

### 2. Academic Absurdity "

ప్రధాని మోదీ చదివారని చెప్తున్న Entire Political Science అనే డిగ్రీ ప్రపంచంలో ఏ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం ఇవ్వదు. ఇది కేవలం తన విద్యా అర్హతలపై వస్తున్న సందేహాలను పక్కదారి పట్టించడానికి సృష్టించిన ఒక 'ఫాంటసీ టెర్మినాలజీ'. మేధోపరమైన Inferiority Complex ఉన్నప్పుడే మనుషులు ఇలాంటి ఉనికిలో లేని బిరుదులను, అస్పష్టమైన విద్యార్హతలను తగిలించుకుని తృప్తి చెందుతుంటారు.

### 3. Robot Claim

బాల్యంలోనే రోబోను తయారు చేశానని, దానికి మెడల్ వచ్చిందని మోదీ చెప్పడం పరాకాష్ట.

- ప్రపంచంలో మొదటి డిజిటల్ రోబో 'Unimate' 1954లో పుట్టింది. అది కూడా అమెరికాలోని అత్యున్నత ల్యాబ్‌లలో!
- 1960ల కాలంలో భారతదేశంలోని ఒక మారుమూల గ్రామంలో, కనీసం విద్యుత్ సౌకర్యం కూడా సరిగ్గా లేని పరిస్థితుల్లో ఒక బాలుడు రోబోను సృష్టించడం అనేది సైన్స్ ఫిక్షన్ సినిమాల్లో కూడా నమ్మలేని విషయం.
- ఇది కేవలం తనను తాను సర్వజ్ఞానిగా చూపించుకోవాలనే Narcissistic Personality Disorder లక్షణాలను ప్రతిబింబిస్తోంది.

### 4. Delusion of Grandeur

మురుగునీటి గ్యాస్‌తో టీ చేయడం, మేఘాల చాటున రాడార్‌కు విమానాలు దొరకవని చెప్పడం, ఇప్పుడు చిన్నప్పుడే రోబో తయారు చేశాననడం... ఇవన్నీ ఒక వ్యక్తి యొక్క Delusion of Grandeur (తాను అందరికంటే గొప్ప శక్తివంతుడిని, ప్రత్యేకమైన వాడిని అనే భ్రమ)ను సూచిస్తున్నాయి.
తమ అబద్ధాలను ప్రశ్నించని అనుచర గణం ఉన్నప్పుడు, ఇలాంటి నాయకులు వాస్తవ ప్రపంచం (Reality) నుండి పూర్తిగా విడిపోతారు.
ఒక సైకాలజిస్ట్‌కు రాజకీయాలతో పనేంటి అని? చాలామంది అడగవచ్చు. మోదీయులు బూతులు కూడా తిట్టొచ్చు. కానీ ఇక్కడ విషయం రాజకీయం కాదు, Social Mental Health.

- ఒక వ్యక్తి తన ఎదుగుదల కోసం వాస్తవాలను మార్చి చెబితే అది వ్యక్తిగత సమస్య. కానీ, దేశాన్ని ప్రభావితం చేసే వ్యక్తి తార్కికత లేని కథలు చెబితే, అది సమాజంలోని Critical Thinking ను దెబ్బతీస్తుంది.
- స్పష్టమైన ఆధారాలు లేని విషయాలను పదే పదే నిజాలని నమ్మించడం ద్వారా ప్రజల ఆలోచనా శక్తిని గందరగోళానికి గురిచేయడాన్ని సైకాలజీలో గ్యాస్‌లైటింగ్ అంటారు. ఇది సామాజిక వివేకాన్ని మొద్దుబారుస్తుంది.
- సమాజంలో భ్రమలను (Delusions) నిజాలుగా ప్రచారం చేస్తున్నప్పుడు, ఒక సైకాలజిస్ట్‌గా వాటి వెనుక ఉన్న నమూనాలను (Patterns) విశ్లేషించి ప్రజలకు వివరించడం నా వృత్తిపరమైన బాధ్యత.


నిజం ఎప్పుడూ సరళంగా ఉంటుంది. కానీ అబద్ధానికి రంగులు, అద్భుతాలు అవసరం. ఒక నాయకుడు తన అసమర్థతను దాచుకోవడానికి 'అతిశయోక్తుల'ను ఆశ్రయించినప్పుడు, అక్కడ ప్రజాస్వామ్యం కంటే వ్యక్తి పూజ (Cult Personality) ఎక్కువగా కనిపిస్తుంది.
చరిత్రను మార్చవచ్చు కానీ, తర్కాన్ని మార్చలేరు.
ప్రశ్నించడం నేర్చుకోండి... లేదంటే ఈ ఫాంటసీ కథలే రేపటి చరిత్ర అవుతాయి!

(సేకరణ)
**శ్రీ ప్రసన్న కుమార్ శర్మ**
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
తెలంగాణ కాంగ్రెస్ కమిటీ

## (ఆధ్యాత్మికం )

## పవిత్ర రోజాలో ఆరోగ్య రహస్యం

**గుంటూరు,ఫిబ్రవరి26( వెలుతురు):**
రంజాన్ మాసంలో ఉపవాసదీక్ష ప్రత్యేకతే వేరు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపావాస దీక్ష చేయడం ఆరోగ్య రక్షణ రహస్యం దాగివుంది. పవిత్ర గ్రంథమైన ఖురాన్ ప్రకారం ఉపవాస దీక్షలు పాటించడం ఆరోగ్యానికి మంచిదేనని గ్రంథాలు తెలుపుతున్నాయి. రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాసదీక్షలు చేపట్టడడంవల్ల ఎంతో పుణ్యం, మంచి ఆరోగ్యంగా ఉంటామని ఇస్లామిక్ గ్రంథాలు పేర్కొంటున్నాయి. సూర్యోదయానికి ముందు సూర్యాస్తమయం తర్వాత ఆహారం తీసుకోవడం ద్వారా జీర్ణకోశ సంబంధ వ్యాధులు దూరమవుతాయని ప్రకృతి వైద్యులు స్పష్టం చేస్తున్నారు.రోజావల్ల జీర్ణకోశ వ్యాధులు దూరం సహర్, ఇఫ్తార్ వేళలో ఆహారాన్ని తీసుకోవడంలో ఎన్నో శాస్త్రీయ కారణాలు కనిపిస్తున్నాయి. రుషులు, సూర్యోదయానికి ముందు సూర్యాస్తమయం తర్వాత ఆహారాన్ని తీసుకునేవారని, ఉద యం, సాయంత్రం వేళల్లో ఆహారాన్ని స్వీకరించడం ద్వారా ఎన్నో లాభాలున్నాయి. తీసుకున్న ఆహారం సంపూర్ణంగా




జీర్ణమవుతుందని, జీర్ణశక్తి పెరుగుతుందని, దీంతో రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. రోజా సమయంలో ఎక్కువగా పండ్లు ఫలాలు తీసుకుంటారని వీటిలో ఫోరిక్ యాసిడ్, కాల్షియం ఉంటాయి. ఇవి ఎనిమియాను దూరం చేస్తాయి. సంవత్సరంలోని 12 నెలల్లో పవిత్రమైన రంజాన్ మాసానికి విశేష ప్రాముఖ్యత ఉంది. సూర్యోదయానికి ముందు ఆహారం తీసుకోవడంలోనే ఆరోగ్యం దాగి వుందని ఇస్లాం బోధిస్తుంది. మహ్మద్ ప్రవక్త కూడా ప్రాతఃకాలానికి ముందే ఆహారాన్ని స్వీకరించేవారని ఆయన అనుచరులు ఎన్నో హదీసులలో వివరించారు. ఉపవాస వ్రతం రోజా ఈ మాసంలోనే విధిగా నిర్ణయించబంది. వేయి మాసాలకన్నా అత్యంత విలువైన రాత్రి లైలతుల్ ఖద్ర్ మానవాళి మార్గదర్శనం కోసం దైవం పంపిన పవిత్ర గ్రంథం ఖురాన్ కూడా ఈ మాసంలోనే అవతరించింది. ఇన్ని ప్రత్యేకతలు ఉన్న రంజాన్ మాసం రోజాలు ఉండేవారికి అంత పుణ్యం ఉంటుందని ఇస్లామిక్ గ్రంథాలు తెలుపుతున్నాయి. రోజా వల్ల మానవులను మంచివారుగా సౌశీల్యవంతులుగా, దైవభీతి గలవారుగా తీర్చిదిద్ద డం, దీనివల్ల భక్తిని పెంచే అవకాశం ఉంది. స్త్రీ పురుషులందరూ రోజా వ్రతాన్ని తప్పనిసరిగా పాటించాలని దేవుడు ఆదేశించాడు. ఎవరైనా దీన్ని తిరస్కరిస్తే మతభ్రష్టులు, మార్గభ్రష్టులు అయ్యే అవకాశముంది. మానవుల బలహీనతలను, వారి కష్టసుఖాలను బాగా తెలిసిన దేవుడు ఉపవాసాలను విధిగా చేసినప్పటికీ కొందరికి కొన్ని మినహాయింపులు కూడా ప్రసాదించారు. చిన్నపిల్లలు, బాటసారులు, వ్యాధిగ్రస్తులు, వృద్ధులు, గర్భవతులు, బాలింతలు, మతిస్థిమితంలేని వారు అపరిశుద్ధావస్తలో ఉన్న స్త్రీలు ఉపవాసవ్రతం నుంచి మినహాయింపు ఉంది. ఉపవాసాలు ఉండటంవల్ల మనుషులు ఆరోగ్య వంతులుగా ఉంటారని బ్లడ్ ప్రెషర్, షుగర్ సాధారణ స్థితికి వస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. జీర్ణ వ్యవస్థకు విశ్రాంతి కలుగుతుందని తెలిపారు. బరువు తగ్గడానికి ఉపయోగ పడుతుందనితెలిపారు.

https://epaper.velthuru.com

హైదరాబాద్ - రంగారెడ్డి వెలుతురు

## తాళ్లపల్లిగూడ గ్రామంలో నీటి సంపులో పడిపోయి మరణించిన గజ్జల ప్రహర్ష కుటుంబానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి



**మంచాల వెలుతురు ఫిబ్రవరి 26:**
మంచాల మండలం తాళ్లపల్లిగూడా గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం నీటి సంపులో పడిమృతి చెందిన గజ్జల నరేష్ పావని గార్ల కుమార్తె ప్రహర్ష (మిల్కీ)కుటుంబానికి బి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రాంరెడ్డి గారు అండగా నిలిచి ఈ విషయం బి అర్ ఆర్ ఫౌండేషన్ సభ్యుల ద్వా రా తెలుసుకొని ఫౌండే షన్ సభ్యులను వారి ఇంటికి పంపి కుటుంబ సభ్యులకు 20వేలరూపా యలుఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా బి అర్ ఆర్ ఫౌండేషన్ సభ్యుడు పున్నం రాము మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరైనా కష్టాల్లో ఉన్నారని తెలిసినప్పుడు ఆదుకోవాలి అనేచిన్న ఆలోచనతో కులంమతం వంటి వాటితో సంబంధంలేకుండా పేదలందరికీ మేలు చేయా లన్నదే బి అర్ ఆ ర్ ఫౌండేషన్ లక్ష్యం మధ్య తరగతి కుటుంబంలో ఉండి విద్యారంగంలో రా ణించలేక ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారందరికీ బి అర్ ఆర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని అన్నారుఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జోగుశంకర్ ఉప సర్పంచ్ రాజేష్ ఆరుట్ల దండు మైలారం గ్రామ వార్డు సభ్యులు మంగ ఐలేష్ కురుమ మాజీ వార్డ్ సభ్యులు ఎండి సద్దాం హుస్సేన్ పొలమోని నరసింహ మాజీ సర్పంచ్ ఏర్పుల యాదయ్య సాతిరి. కృష్ణ యువ నాయ కులు కొత్తపల్లి సాయిగౌడ్ చిన్నోల్లి రాజ్ తారక్ నరసింహ వెంకటేష్ నితిన్ శ్రీశైలం ఆకారప అరుణ్ ఆమంచ రంజిత్ ఏర్పుల శివ గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## లోయపల్లి గ్రామం లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

**- మధ్యతరగతి పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ వరంలాంటిది**

**- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**మంచాల వెలుతురు ఫిబ్రవరి 26:**
మంచాల మండలం లోయపల్లి గ్రామం లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఈసందర్భంగా మాట్లా డుతూ సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఒక గొప్పవరం లాంటిది దీనిని అర్హులైన వారు అంద రూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు లోయపల్లి గ్రామానికి చెందిన లబ్ధి దారుల119000 రూపాయల సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను ఇవ్వడం జరిగింది ఈకార్యక్రమంలో లబ్ధిదారులు పోలెరాణి వెంకటయ్యగారికి 31000వేల రూపాయల చెక్కును అదేవిదంగా మేగవత్ చందు పంతు44000వేల రూపాయల చెక్కును గంపెల్లి రాములమ్మచిన్న ఎల్లయ్య గారికి 44000 వేల రూపాయల చెక్కులను గౌరవనీయులు ఎమ్మెల్యే మాల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు ప్రజాప్రభుత్వం ఎల్లవేళలా ప్రజలందరికీ అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణు వర్ధన్ రెడ్డిగారు రమాకాంత్ రెడ్డి లోయపల్లి గ్రామ11వ వార్డు సభ్యుడు మిద్దెనవీన్ గౌడ్ ఎస్సీసెల్ గ్రామశాఖ అధ్యక్షులు గు ర్రాల నవీన్ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మేగవత్ కృష్ణ యూత్ కాంగ్రెస్ నాయకులు ఐతరాజు ఆదిత్య(బన్నీ) తదితరులు పాల్గొన్నారు

## మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ గా ఫైజాన్ అహ్మద్

**- కలెక్టర్ తో మర్యాదపూర్వక కలయిక**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్ ):**
మేడ్చల్మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ గా నియమితులైన ఫైజాన్ అహ్మద్, మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి ని కలిశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా ఫైజాన్ అహ్మద్ ఐఎఎస్ (2021)ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం అదనపు కలెక్టర్ ఛాంబర్లో బాధ్యతలు స్వీకరించారు. ముందుగా మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ ను కలిసి పూల మొక్క అందించారు. నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ గా విధులు నిర్వహిస్తూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు నియమితులయ్యారు.

## ఎన్ఎంఎంఎస్ ఫలితాలలో మండలంలోనే టాపర్‌గా నిలిచిన ఆరుట్ల మోడల్ స్కూల్ విద్యార్థులు

**- విద్యార్థులను అభినందించిన మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుప్రియ**



**మంచాల వెలుతురు ఫిబ్రవరి 26:**
మంచాల మండలం ఇటీవల ప్రక టించిన ఎన్ ఎంఎంఎస్ పరీక్ష ఫలితాలలో మంచాల మండ లం నుంచి మొత్తం ఏడు మంది విద్యార్థులు ఎంపిక కాగా అందులో తెలంగాణ మోడల్ స్కూల్ ఆరుట్లకు చెందిన నాలుగురు ఆందోజు అక్షయ్ ఉత్త రపల్లి లోకేష్ దొడ్డి గణేష్ రాత్నవ త్ దత్త విద్యార్థులు విజయం సాధించడం గర్వకారణంగా నిలిచింది ఈ సందర్భంగా గురువారం ఉద యం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుప్రియ తల్లి దండ్రుల సమక్షంలో ఎంపికైన విద్యార్థులను అభినందించి మెమెంటోలు అందజేశారు ఈ కార్యక్ర మంలో మాట్లాడిన ప్రిన్సిపాల్ సుప్రియ ఎన్ ఎం ఎం ఎస్ ద్వారా ఎంపికైన విద్యార్థులకు ప్రభు త్వంప్రతిసంవత్సరంరూ. 12,000 స్కాలర్షిప్ అందిస్తుందని తెలిపారు విద్యార్థుల విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని కూడా ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గారు మరియు తల్లి దం డ్రులు అభినందించారు ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## హెల్త్ కార్డుల విషయంలో ఉపాధ్యాయుల ఉద్యోగుల సందేహాలు నివృత్తి చేయాలి

**- తెలంగాణ ఉపాధ్యాయ సంఘం(టి పి యూఎస్) రాష్ట్రప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య**



**మంచాల వెలుతురు ఫిబ్రవరి 26:**
మంచాల మండల కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కోట్ల కాశిరావు పూజారి రామేశ రాష్ట్ర మీడియా కో కన్వీనర్ సత్తారి రాజిరెడ్డి జిల్లాభాద్యులు జి ల్కపల్లి కరుణాకర్ రెడ్డి పట్నం క్రిష్ణ మంచాల మండల అధ్యక్ష కార్యదర్శులు రావుల శివకుమార్ దత్తాత్రేయ చీర బాలరాజు పాల్గొన్నారు రాష్ట్ర ఉద్యోగఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాం కానీ విధివిధానాల్లో స్పష్టత ఇవ్వాలి పిఆర్ సి అమలు చేసిన తర్వాతనే ఉపా ధ్యాయుల కాంట్రిబ్యూషన్ స్వీకరించాలి అప్పటివరకు ప్రభుత్వమే భరించాలి ప్రభుత్వ వాటా కూడా ఉద్యోగుల జీతంతో పాటు కలిపి చెల్లించాలి క్రింద పేర్కొన్న సందేహాలను నివృత్తి చేయా లి ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగులతో పాటు మోడల్ స్కూల్, గురుకుల కేజీ బి వి ఎస్ ఎస్ ఏ ఉద్యోగులకు కాంటాక్ట్ మరియు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు మరియు సిబ్బందికి కూడ వర్తిం ప జేయాలిఈ కార్డుల ద్వారా అన్ని రకాలవ్యాధుల చికిత్సకు అవకాశం ఉంటుందా నగదు రహి త ఓపీ సౌకర్యం ఉంటుందా ఏ నెల నుండి ఈ హెచ్ ఎస్ అమలు చేస్తారుఉద్యోగ ఉపాధ్యాయు ల నుండి అన్నిక్యాడర్ల వారికి ఒకే విధంగా 1.5% మినహాయింపు చ చేస్తే ఏ నెల నుండి చేస్తా రుపెన్షనర్స్ విషయంలో వాటా 1.5% నుండి తగ్గించే అవకాశం ఉందా రిటైర్డ్ సిపిఎస్ ఉద్యోగ ఉ పాధ్యాయులకు కాంట్రిబ్యూషన్ ఏవిధంగా సేకరిస్తారు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ద్వారా కాకుండా ప్రత్యేక ట్ర స్టు ఏర్పాటు ఏ విధంగా ఉంటుంది. భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగులు లేదా పెన్షనర్లు అయితే వారి కాంట్రిబ్యూషన్ కి సంబంధించిన స్పష్టత ఇవ్వాలి వీటితో పాటు ప్రభుత్వం ఎన్నికల మేనిఫె స్టోలో పేర్కొన్న విధంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమ లుచేయాలి కరువు భత్యం అమల్లో భాగంగా సిపిఎస్ ఉద్యోగులకు చెల్లించే నెలసరి వాయిదా లను ఇప్పటివరకు చెల్లించలేదు వాటిని తక్షణమే చెల్లించాలి ఎన్నో రోజులుగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల మెడికల్ బిల్లులు జిపిఎఫ్ లోన్లు సరెండర్ బిల్లులు వెంటనే చెల్లించాలి పి ఆర్ సి ని తక్షణమే అమలు చేయాలి పదవ తరగతి పరీక్ష విధులు నిర్వహించే ఇన్విజిరేటర్ల రెమ్ము నరేషన్ పెంచాలి స్పాట్ డబ్బులు వెంటనే చెల్లించాలి అని అన్నారు

## డిఆర్ఓ హరిప్రియకు పదోన్నతి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్ ):**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ డిఆర్ఓ హరిప్రియ పదోన్నతి పై అదనపు కలెక్టర్ గా మహబూబ్ నగర్ జిల్లా కలెక్టరేట్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మన చౌదరి డిఆర్ఓ ను శాలువా పూల మొక్కతో సన్మానించారు. డిఆర్ఓ గా విధులను సక్రమంగా నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## అబిడ్స్ పోలీసులు వాహనదారులకు రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు



**బషీర్బాగ్ వెలుతురు 26 ఫిబ్రవరి :**
ఆవిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ పోలీసులు అవగాహన సదస్సును నిర్వహించారు "సజీవంగా ఇంటికి చేరుకోండి' అనే నినాదంతో అబిడ్స్ పోలీసులు వాహనదారులతో కలిసి వినూత్న కార్యక్రమం చేపట్టారు రోడ్డు భద్రత ప్రచారంలో భాగంగా రోడ్డు భద్రతపై ప్రయాణికులకు అవగాహన కల్పించారు. అబిడ్స్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవికుమార్ ఎస్ఐలు ఆర్ పాండురాజు అనిల్ కుమార్ హనుమంతరావు ప్రేమ్ దాస్ అండ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## తొర్రూర్ గ్రామంలో మల్ రెడ్డి బాల్ రెడ్డి లోక కళ్యాణ వేదిక కమ్యూనిటీహాలు క్రీడా ప్రాగణానికి శంకుస్థాపన

**- ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**తుర్కయంజాల్ వెలుతురు ఫిబ్రవరి 26:**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని తొర్రూర్ గ్రామంలో రె డ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మల్ రెడ్డి బాల్ రెడ్డి లోక కళ్యాణ వేదిక,కమ్యూనిటీ హాల్ మరియు క్రీడాప్రాంగణానికి శంకుస్థాపన చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధి కి అవసరమైన మౌలిక వసతుల విస్తరణకు ఎల్లప్పుడూ తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు కమ్యూనిటీ హాల్ సామాజిక కార్య క్రమాలు వివాహాలు సమావేశాలు నిర్వహిం చేందుకు ఉపయోగపడుతుందని క్రీడాప్రాంగణం యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు కార్యక్రమం లో రాష్ట్రరోడ్డుడవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయ కు డు ముద్దగోని రామ్మోహన్ గౌడ్ మాజీ వైస్ ఎం పీపి మల్ రెడ్డి యా దిరెడ్డి నాయకులు వంగేటి లక్ష్మా రెడ్డి తొర్రూర్ రెడ్డి సంక్షేమ సంఘం పెద్దలు సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆదిభట్ల గ్రామప్రజలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఈసీ శేఖర్ గౌడ్ (మామ)

**- ఆదిభట్ల గ్రామ ప్రజలకు అతిత్వరలో ఇంటి స్థలాలు పంపిణీ చేస్తాం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రంగారెడ్డి**



**ఇబ్రహీంపట్నం వెలుతురు ఫిబ్రవరి 26:**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆదిభట్ల గ్రామప్రజలు ఆదిభట్ల గ్రామంలో ఇండ్ల స్థలాలు ఇవ్వాల నికోరుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఈసి శేఖర్ గౌడ్ (మామ) ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి గారిని కలిసి ఆదిభట్ల గ్రామస్తులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామములో 44 సర్వే నంబర్ లో 10 ఎకరాలు ప్రభుత్వభూమి కలదు ఆదిభట్ల ఉన్నటువంటి ఈ ప్రభుత్వభూమి నేను ఇచ్చిన హామీ మేరకు ఆదిభట్ల గ్రామస్తులకు ఈ సర్వే నంబర్ లో ఇళ్ల స్థలాలు కేటాయిస్తానని గత కొన్ని రోజులుగా సిసిఎల్ నడుస్తున్నటువంటి కేసు కొట్టేయడం జరిగింది అది ప్రభుత్వభూమి అని సిసిఎల్ డిక్లరేషన్ చేసింది ఈసందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడుతూ అతిత్వరలో ఆదిభట్ల గ్రామస్తులకు పాట్లపంపిణీ చేయడం జరుగుతుంది అ ని హామీ ఇచ్చాడు ఈకార్యక్రమంలో ఆదిభట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామప్రజలు తదితరు లు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉంటా

**- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**కుషాయిగూడ, ఫిబ్రవరి 26 వెలుతురు:**
జర్నలిస్టుల సంక్షేమం కోసం తన వంతు రాజీలేని కృషిని కొనసాగిస్తానని బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. గురువారం ఏకగ్రీవంగా ఎన్నికైన కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజ హితం కోసం కాప్రా ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు నిర్వహిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా పాత్ర కీలకమని పేర్కొన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాప్రా ప్రెస్ క్లబ్ సలహాదారులు ఎంపల్లి పద్మారెడ్డి, బెలిదే అశోక్, అధ్యక్షుడు మెరుగు చంద్రమోహన్, ఉపాధ్యక్షులు దిలీప్ కుమార్, యావాపురం రవి, దొమ్మాటి కిరణ్ కుమార్, గార్లపాటి శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శులు డి. శ్రీనివాస్, కె. వెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఓ. నరసింహ, కీర్తి శ్రీనివాస్, కోశాధికారి రామచంద్రమూర్తి, కార్యవర్గ సభ్యులు గంగి కృష్ణ, గోవిందు కుంట్ల ఆంజనేయులు, బుడంపల్లి నిరంత్ గౌడ్, తొడుపునూరు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పసిబిడ్డకు న్యాయం చేయాలంటూ బహుజన ప్రజాశక్తి సంఘాల డిమాండ్



**బషీర్బాగ్ వెలుతురు 26 ఫిబ్రవరి :**
నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో 2 నెలల పసిబిడ్డ హత్య కేసులో అగ్రకుల పెత్తందారులపై కేసు నమోదు చేయాలని బహుజన ప్రజా శక్తి ,రజక సంఘాలు డిమాండ్ చేశాయి. హైద్రాబాద్, నాంపల్లిలోని బహుజన ప్రజా షెక్తి,రజక సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వనికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ.. నిందితులపై అత్యాయత్నం కేసు నమోదు చేయాలని, దర్యాప్తు ఆలస్యం చేస్తున్న పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి కోఠి రూపాయల నగదు,ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. పసికందు మరణానికి కారణమైన సర్పంచిని తొలగించి, అగ్రకుల రెడ్డిలను కఠినంగా శిక్షించాలని,లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రజా,రాజకీయ సంఘలని కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## రాష్ట్రంలో త్వరలో భర్తీ అయ్యే నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం అవకాశం కల్పించాలి

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి విజ్ఞప్తి చేసిన బీసీ జేపీసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్**



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 26:**
రాష్ట్రంలో త్వరలో భర్తీ అయ్యే నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 50 శాతం అవకాశం కల్పించి కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయానికి కట్టుబడి ఉందని నిరూపించుకోవాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. 2023 డిసెంబర్ లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నియమించిన కార్పొరేషన్ చైర్మన్ లలో ప్రాధాన్యత కలిగిన మరియు అధిక శాతం పదవులను ఒకే ఒక సామాజిక వర్గానికి కేటాయించారని నియమిత పదవులలో కూడా బీసీలకు అవకాశం ఇవ్వకపోతే ఎలా అని కాంగ్రెస్ పార్టీని ప్రశ్నిస్తున్నాం. పేరుకే సామాజిక న్యాయం అని చెప్పుకొని తిరుగుతూ చేతల్లో చూపించకుంటే ఎట్లా అని అన్నారు. మీ చేతిలో ఉన్న పదవులు ఇవ్వకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామంటే బీసీ సమాజం నమ్మదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న లేకపోయినా పార్టీని నమ్ముకుని పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన బీసీలకు మొదటగా మీ చేతిలో ఉన్న కార్పొరేషన్ చైర్మన్లు మరియు డైరెక్టర్ పదవులను బీసీలకు జనాభా దామాషా ప్రకారం ఇచ్చి బీసీల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని నిరూపించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి విజ్ఞప్తి చేస్తున్నాం

నల్గొండ వెలుతురు

# పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్‌లో గుండాల కానిస్టేబుల్ ప్రతిభ





**గుండాల, ఫిబ్రవరి 25 (వెలుతురు):**
రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన 4వ పోలీస్ స్పోర్ట్స్ గేమ్స్‌లో యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ కమ్మంపాటి ప్రశాంత్ గౌడ్ విశేష ప్రతిభ కనబరిచారు. సైబరాబాద్ కమిషనరేట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ క్రీడా పోటీల్లో ఆయన జూడో విభాగంలో రజత పతకం, రెజ్లింగ్ విభాగంలో కాంస్య పతకం సాధించి మండలానికి గౌరవం తీసుకొచ్చారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ఒక రజతం, ఒక కాంస్య పతకం సాధించడం విశేషమని అధికారులు పేర్కొన్నారు. జాతీయస్థాయిలో ఎంపిక కావడం గొప్ప శుభ పరిణామం అని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్, ఎస్ఐ తేజం రెడ్డి మరియు సహచర సిబ్బంది ప్రశాంత్ గౌడ్‌ను అభినందించారు. పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తూ క్రీడా రంగంలోనూ ప్రతిభ చాటడం అభినందనీయమని, యువ పోలీసులకు ఇది ఆదర్శమని వారు పేర్కొన్నారు.

# కుమ్మర్ల స్థలాన్ని ఆక్రమిస్తున్న గుడి చైర్మన్‌పై చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కన్వీనర్ బిక్షపతి**



**నార్కట్పల్లి, ఫిబ్రవరి 26 (వెలుతురు):**
నార్కట్పల్లి మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయం వెనుక సర్వే నంబర్ 591లో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించే ప్రయత్నాలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం జిల్లా కన్వీనర్ రాధారపు బిక్షపతి డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అన్ని కులాల కమ్యూనిటీ హాల్స్ మరియు దేవాలయాల నిర్మాణం కోసం ఈ భూమిని కేటాయించిన విషయం తెలిసిందే. అదే క్రమంలో మూడు సంవత్సరాల క్రితం నార్కట్పల్లి మండలానికి చెందిన కుమ్మర కులానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం శ్రీ అయ్యప్ప గుడి వెనుక ఉన్న స్థలాన్ని ప్రభుత్వం అధికారికంగా కేటాయించింది. అయితే కుమ్మర సంఘం సభ్యులు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రయత్నాలు ప్రారంభించగానే, అయ్యప్ప గుడి చైర్మన్ బెల్లి వెంకటేశ్వర్లు ఆ స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే గుడికి మూడు వైపులా ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించారని, ప్రస్తుతం కుమ్మర్లకు కేటాయించిన స్థలాన్ని కూడా స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ విషయంపై సమగ్ర విచారణ నిర్వహించి న్యాయం చేయాలని స్థానిక తహాశీల్దార్‌తో పాటు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు బిక్షపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిమ్మనగోటి వెంకన్న, మండల శాఖ అధ్యక్షుడు మిడిదొడ్డి రాజు, పట్టణ శాఖ అధ్యక్షుడు రాధారపు దేవయ్య, మండల కమిటీ సభ్యులు బొడ్డుపల్లి శంకర్, బొడ్డుపల్లి వెంకటేష్, రాధారపు యాదగిరి, మిడిదొడ్డి లింగస్వామి, కొడిమాల చిరంజీవి, చేతరాజు సత్తయ్య, సిలువేరు పరమేశ్, పోతుగంటి యాదయ్య, కొడిమాల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# రామన్నపేట సుభాష్ చౌరస్తా వద్ద రామన్నపేట మండల రజకులు చేసిన నిరసన కార్యక్రమం



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 26:**
నాగర్ కర్నూలు జిల్లా కొమ్మె ర గ్రామంలో జరిగినటువంటి రజక బిడ్డ అయినటువంటి రెండు నెలల పసికందును అగ్రకుల అహంకారంతో తన బూటు కాలితో తన్ని చంపినందుకు నిరసనగా ఈరోజు రజక వృత్తిదారుల సంగం మండల అధ్యక్షులు. కొండూరు శంకర్ అధ్యక్షతన రామన్నపేట సుభాష్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో. మండల అధ్యక్షులు మరియుజిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర వృత్తిదారుల సంఘం ఉపాధ్యక్షులు మాట్లాడుతూ రెడ్డి అనె అగ్రకుల అహంకారంతో దేవాలయానికి టికెట్ లేకుండా వచ్చినందుకు తన బూటు కాలితో తన్ని రెండు నెలల పసికందును అమానుషంగా చంపినందుకు నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు ఇస్తూ నిరసన కార్యక్రమం చేశారు రజకులు అంటే ఈ సమాజంలో కాన్పు నుంచి కాటి వరదాకా తమ సేవలు చేస్తూ సమాజంలో తమ వంతు బాధ్యత వ్యవహరిస్తూ జీవనాధారం సాగిస్తున్నటువంటి రజక కులాలపై చిన్న చూపు మరియు అగ్రకుల పెతందారుల దాడులు ఇంకా జరుగుతూనే ఉన్నాయి. కాలం కంప్యూటర్ కన్నా వేగంగా ముందుకు ఆధునికతతో దూసుకుపోతున్న ఇంకా ఈ అగ్రకులాలకు కులాల వివక్ష తేడాలు చూపిస్తూ చిన్న కులాలని చిన్నచూపు చూస్తూ వారిపై దాడులు చేస్తూ ఉన్నటువంటి ఈ ఘటనలు ఎంతో దుర్మార్గం అయినాయి. ఈ ఘటనకు నిరసనగా ప్రతి గ్రామ గ్రామాన రాష్ట్రస్థాయి వరకు ఆ యొక్క కుటుంబానికి న్యాయం జరగాలని, వారిపై కేసులు పెట్టాలని, పోరాటం చేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ఈ క్రూరమైన దాడులు నశించి మనిషిని మనిషిగా కుల వివక్ష లేకుండా సమాజంలో ప్రతి ఒక్కరు గౌరవించుకుంటూ ముందుకు నడవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామ గ్రామాల రజక సంఘ సోదరులు హాజరై ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారు రాష్ట్రస్థాయి రజక వృత్తిదారుల సంఘం ఉపాధ్యక్షులు అవన గంటి స్వామి యాదాద్రి జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య జిల్లా కమిటీ సభ్యులు వడ్లకొండ రమేష్, పోన్న ఉప్పలయ్య. మండల కమిటీ సభ్యులు నడిగోటి రమేష్ కార్యక్రమంలో వివిధ గ్రామాల రజక సంఘం అధ్యక్షులు కార్యదర్శులు మాంద్ర మల్లేష్, ఎలిమినేటి యాదయ్య, గుండే పురి యాదయ్య, బోనగిరి శ్రీను, బొడ్డుపల్లి కాడయ్య, మంద్రా రవి, నాంపల్లి శ్రీను, బొడ్డు పెల్లి నరసింహా, లింగయ్య, ఆమనగంటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# రంజోల్ పాఠశాలలో బాలికల కోసం వ్యక్తిత్వ వికాస సదస్సు

- తెలంగాణ తల్లి కార్యక్రమంలో విద్యార్థినులకు ప్రేరణాత్మక సందేశాలు...
- భయాన్ని జయించి విజయాన్ని సాధించండి...
- మోటివేషనల్ స్పీకర్ సంతోష్ కుమార్...




**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 26:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పరిధిలోని రంజోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ తల్లి కార్యక్రమం సందర్భంగా బాలికల కోసం ప్రత్యేకంగా ప్రేరణ మరియు వ్యక్తిత్వ వికాస సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల గెజిటెడ్ హెడ్‌మాస్టర్ శ్రీ నాను సింగ్ రాథోడ్ పర్యవేక్షణలో జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ మరియు కెరీర్ కౌన్సిలర్ బి. సంతోష్ కుమార్ విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. జీవితంలో విజయవంతమైన విద్యార్థులుగా ఎదగాలంటే స్పష్టమైన లక్ష్యాలు, క్రమశిక్షణ, కఠిన శ్రమ, సమయపాలన ఎంతో అవసరమని తెలిపారు. భయం, అనుమానం, ఆత్మవిశ్వాసలేమి వంటి భావాలను అధిగమించి ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. బాలికలు చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని ప్రేరణనిచ్చారు. బి. సంతోష్ కుమార్ గతంలో నారాయణఖేడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నాను సింగ్ రాథోడ్ వద్ద విద్యాభ్యాసం చేసిన మాజీ విద్యార్థి కావడం విశేషం. తన గురువుగారికి కృతజ్ఞతగా గురుదక్షిణ రూపంలో సత్కరించి, తమ విజయ ప్రయాణంలో గురువు పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. పాఠశాల సిబ్బంది అంతా సంతోష్ కుమార్ ప్రసంగాన్ని అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఖాజా నిజాముద్దీన్ (స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్) సమర్థవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న విద్యార్థినులకు స్మారక చిహ్నాలు మరియు సర్టిఫికెట్లు అందజేశారు.

## నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ చేతుల మీదుగా స్వర్ణ పతకం అందుకున్న విద్యార్థిని యం.సౌజన్య



**వెలుతురు నారాయణఖేడ్ ఫిబ్రవరి 26 :**
తెలంగాణ హిందీ ప్రచార సభ, హిందీ సేవా సదన్ మహా విద్యాలయ ఆధ్వర్యంలో నిర్వహించిన హిందీ ప్రతిభా పరీక్షలలో నారాయణఖేడ్ పట్టణం వాటికన్ పాఠశాలకు చెందిన విద్యార్థిని యం.సౌజన్య స్వర్ణ పతకం సాధించారు. ఈ మేరకు నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ చేతుల మీదుగా స్వర్ణ పతకం అందజేసినట్లు హిందీ ప్రచార సభ తెలంగాణ అధ్యక్షులు కె.రాంచందర్ తెలిపారు. వీరితో పాటు పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో హిందీ ప్రచార సభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కె.రాంచందర్, ట్రస్మా అధ్యక్షులు కుమ్మరి ప్రకాష్, వాటికన్ పాఠశాల ప్రిన్సిపాల్ కె.రమేష్ పాల్గొన్నారు. స్వర్ణ పతకం సాధించిన విద్యార్థిని సౌజన్యను పాఠశాల డైరెక్టర్ ప్రశాంత్, ప్రిన్సిపాల్ రమేష్, కరస్పాండెంట్ మారుతి, వైస్ ప్రిన్సిపాల్ రాధిక, ఉపాధ్యాయ బృందం అభినందించారు. మరియు హన్మంతరావు పేట గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ అమరవీరుడు లక్ష్మణ్ యాదవ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 26:**
తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం హోతి బి. గ్రామానికి చెందిన లక్ష్మణ్ యాదవ్ వర్ధంతి సందర్భంగా జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు



లక్ష్మణ్ యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి, అనంతరం ఆయన సమాధి వద్ద పూలు సమర్పించి రెండు నిమిషాల మౌనం పాటించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీ. నర్సింహారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. వారి ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేయడం ప్రతి రాజకీయ నాయకుడి, ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. మాజీ వైస్ ఎంపీపీ వి. రాములు మాట్లాడుతూ లక్ష్మణ్ యాదవ్ త్యాగం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి మార్గదర్శకమైందని తెలిపారు. సీడీసీ డైరెక్టర్ మల్లారెడ్డి, మల్చల్మే



సొసైటీ వైస్ చైర్మన్ ఇమామ్ పటేల్ కూడా అమరవీరుల స్ఫూర్తిని యువతలో నింపాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటిసి వాజిద్ పటేల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్, రాజు, జాకీర్ పటేల్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు, గ్రామస్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికలలో పనిచేసిన గ్రామపంచాయతీ సిబ్బందికి అలవెన్స్ ఇవ్వాలి



**గుండాల, ఫిబ్రవరి 26 (వెలుతురు):**
గుండాల మండలంలో నిర్వహించిన సర్పంచ్ ఎన్నికల సందర్భంగా విధులు నిర్వహించిన గ్రామపంచాయతీ సిబ్బందికి అలవెన్స్ చెల్లించాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ఎన్నికల సమయంలో దాదాపు నాలుగు రోజుల పాటు వివిధ గ్రామాల పోలింగ్ బూత్‌లలో పనిచేసిన సిబ్బందికి ఇప్పటివరకు అలవెన్స్ అందకపోవడం పట్ల గ్రామపంచాయతీ కార్మికుల సంఘం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. సిబ్బందితో పనులు చేయించుకొని, అనంతరం "నిధులు లేవు" అంటూ అలవెన్స్ ఇవ్వకుండా ఎంపీడీవో చేతులు దులుపుకోవడం తగదని సంఘం నాయకులు విమర్శించారు. ఇప్పటికే తక్కువ జీతాలతో పని చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందికి ఎన్నికల విధులకుగాను ఇవ్వాల్సిన భత్యం నిలిపివేయడం అన్యాయమని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్మికుల సంఘం నాయకుడు ఇటుక్యాల పరశురాములు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, స్పందించిన కలెక్టర్ గ్రామపంచాయతీ నిధుల నుంచే అలవెన్స్ చెల్లించాలనే ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిసింది. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయతీ సిబ్బందికి ఒక్కొక్కరికి రూ.2000 చొప్పున చెల్లించాలని సూచించినట్లు సమాచారం. అధికారులు వెంటనే చర్యలు తీసుకొని, పనిచేసిన సిబ్బందికి అలవెన్స్ విడుదల చేయాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

# పార్టీలకతీతంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి**



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 26:**
పార్టీలకతీతంగా, నిష్పక్షపాతంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి విడతలవారీగా ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకట రాజిరెడ్డి తెలిపారు. గురువారం నాడు మండల పరిధిలోని పల్లివాడ గ్రామంలో నాంపల్లి విజయలక్ష్మి కృష్ణ దంపతులకు చెందిన ఇందిరమ్మ ఇల్లు గృహ దేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు వాస్తవరూపం దా లుస్తున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే వేముల వీరేశం సహకారంతో నియోజకవర్గానికి 3500 ఇందిర ఇండ్లు మంజూరయ్యాయని, కొన్ని నిర్మాణాలు పూర్తి చేసుకుని గృహప్రవేశాలు జరుగుతుండగా మరికొన్ని వివిధనిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సాధ్యమైంది అన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మేకల మల్లేష్, నాగులంచ నరేష్, వార్డు సభ్యులు సిరిశాల సోమలక్ష్మమ్మ, మల్లేష్ మరియు నాంపల్లి రాజు ,మేకల మహేష్ , దూదిమెట్ల అశోక్, మేడి మల్లయ్య, సింగపాక నరసింహ, నాంపల్లి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని సిజిఎం బాలస్వామిని కలిసిన రామన్నపేట ఉపసర్పంచ్ మోటే రమేష్



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఫిబ్రవరి 26:**
విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని సిజిఎం బాలస్వామినీ కలిసి రామన్నపేట ఉప్ప సర్పంచ్ మోటే రమేష్ పట్టణం లో బీసీ కాలనీ లో కొత్త ఏర్పాటు చేస్తున్నా స్థశీబాలకు ఎల్ టి , 11. కె.వి 33. కె.వి లైన్లను ఒకటే పెద్ద. స్థశీబాలకు ఉండే విధంగా ఎస్సీ కాలనీ లో గొర్ల మల్లయ్య ఇంటి మీద నుండి 11. కె.వి లైన్ ని తొలగిచాలని అదే విదంగా గవర్నమెంట్ జూనియర్ కాలేజీ వద్ద బోనగిరి రోడ్డు మీద ఉన్నటువంటి కరెంటు స్థబాలను తొలగించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో నకిరేకంటి సుదర్శన్, బండ లింగస్వామి, మోట్ మహేష్ ,జడ సంతోష్, సుర్వి హరిబాబు, ఊట్కూరి శ్రీను. విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కట్టుదిట్టంగా వాహన తనిఖీలు

**హైదరాబాద్,ఫిబ్రవరి26( వెలుతురు):**
సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు నిఘా కట్టుదిట్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 'విజిబుల్ పోలీసింగ్'ను ముమ్మరం చేస్తూ.. గల్లీ గల్లీలో గస్తీ పెంచారు. ఇందులో భాగంగా బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి పర్యవేక్షణలో బాలానగర్, అల్లాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో గురువారం ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద కదలికలపై నిశితంగా దృష్టి సారించిన పోలీసులు.. వాహనదారులకు నిబంధనలపై అవగాహన కల్పించారు. బాలానగర్ ఇన్‌స్పెక్టర్ నరసింహ రాజు ఆధ్వర్యంలో గురుమూర్తినగర్ ప్రధాన రహదారి వద్ద తనిఖీలు చేపట్టారు. ప్రయాణికుల లైసెన్సులు, వాహన పత్రాలను పరిశీలించడంతో పాటు పెండింగ్ చలానాలు ఉన్న వాహనాలను గుర్తించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ఎదురయ్యే పరిణామాలను వాహనదారులకు వివరించారు. అటు అల్లాపూర్ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి నేతృత్వంలో విష్ణు విస్తారా రోడ్డులో ముమ్మరంగా తనిఖీలు జరిగాయి. అనుమానిత వ్యక్తులను విచారించడంతో పాటు వాహనాల కదలికలపై నిఘా ఉంచారు. ప్రజల భద్రత దృష్ట్యా ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.

# గీత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

**- బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్**

**- సమస్యలు వివరిస్తున్న కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు యం.వి. రమణ, ఉపాధ్యక్షులు వి వెంకట నరసయ్య**



**హైదరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 26:**

2026 ఫిబ్రవరి 17న కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్, ఇందిరా పార్క్ వద్ద రాష్ట్ర కార్యవర్గం నిరాహార దీక్ష నిర్వహించి 14 డిమాండ్స్ ని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయాం. ఈ విషయాలపై గురువారం రోజున మినిస్టర్ క్వార్టర్స్ లో బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారితో మాట్లాడడం జరిగింది. వృత్తిలో ప్రమాద బాధితులకు ఇవ్వాల్సిన పెండింగ్ ఎక్స్‌గ్రేషియాలకు డబ్బులు మంజూరు చేసామని త్వరలో బాధితులందరికీ పంపిణీ చేస్తామన్నారు. కాటమయ్య రక్షణ కవచం 40 వేల వరకు ఇచ్చామని, వృత్తి చేసే వారందరికీ ఇచ్చేలా తగిన చర్యలు తీసుకుంటామన్నారు, నీరా కేఫ్ త్వరలో ప్రారంభిస్తామన్నారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. మిగతా అంశాలు పరిష్కారం కోసం తగిన కృషి చేస్తామన్నారు. వారికి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నాం. మరియు ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు గారికి, ఎక్సైజ్ కమిషనర్ హరి కిరణ్ IAS గారికి, బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గారికి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. గీత కార్మికుల తక్షణ సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉంటాను

## - బేతి సుభాష్ రెడ్డి




**కాప్రా, ఫిబ్రవరి 26 వెలుతురు:**

జర్నలిస్టుల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు. గురువారం కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఆయన ఘనంగా సన్మానించారు. గత దశాబ్ద కాలంగా కాప్రా ప్రాంత జర్నలిస్టులతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కాప్రాలో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి తాను కృషి చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా జర్నలిస్టుల సంక్షేమం కోసం అవసరమైన చర్యలు తీసుకునేందుకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సలహాదారులు ఏంపల్లి పద్మారెడ్డి, బెలిదే అశోక్, అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్, ఉపాధ్యక్షులు దిలీప్ కుమార్, యావాపురం రవి, దొమ్మాటి కిరణ్ కుమార్, గార్లపాటి శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శులు డి. శ్రీనివాస్, కె. వెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఓ. నరసింహ, కీర్తి శ్రీనివాస్, కోశాధికారి రామచంద్రమూర్తి, కార్యవర్గ సభ్యులు గంగి కృష్ణ, గోవిందు కుంట్ల ఆంజనేయులు, బుడంపల్లి నిరంత్ గౌడ్, తొడుపునూరు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సంక్షేమం, ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి పూర్తి సహకారం..

**- కాప్రా సర్కిల్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్ హామీ.**



**కాప్రా, ఫిబ్రవరి 26 వెలుతురు:**

పాత్రికేయుల సంక్షేమం, ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తానని కాప్రా సర్కిల్ డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేశెట్టి ప్రసాద్ అన్నారు. గురువారం కాప్రా ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు డాక్టర్ ఏఎస్ రావు నగర్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా కేశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ.. తాను గతంలో జర్నలిస్టుగా పనిచేసిన అనుభవం ఉన్నందున పాత్రికేయుల సాధకబాధలు తనకు బాగా తెలుసన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి తన వంతు కృషి ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రెస్‌క్లబ్ అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సలహాదారులు ఏంపల్లి పద్మారెడ్డి, బెలిదే అశోక్, అధ్యక్షుడు మెరుగు చంద్రమోహన్, ఉపాధ్యక్షులు దిలీప్ కుమార్, యావాపురం రవి, దొమ్మాటి కిరణ్ కుమార్, గార్లపాటి శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి ముత్యం ముఖేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శులు డి. శ్రీనివాస్, కె. వెంకట్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఓ. నరసింహ, కీర్తి శ్రీనివాస్, కోశాధికారి రామచంద్రమూర్తి, కార్యవర్గ సభ్యులు గంగి కృష్ణ, గోవిందు కుంట్ల ఆంజనేయులు, బుడంపల్లి నిరంత్ గౌడ్, తొడుపునూరు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాలు

## ట్రాఫిక్ పోలీస్ సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 26, 2026 వెలుతురు:**

తెలంగాణ పోలీసుల ప్రధాన రహదారి భద్రతా కార్యక్రమమైన అరైవ్ అలైవ్ కార్యక్రమం కింద, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ (ఏప్రిల్ 1 నుంచి మల్కాజిగిరి సెక్యూరిటీ కౌన్సిల్‌గా మారనున్నది) మరియు మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసుల సమన్వయంతో చెర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియా, ఆటోనగర్ ప్రాంతాల్లో హెవీ మోటార్ వాహన (హెచ్ఎంవి) డ్రైవర్ల కోసం పలు ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించారు. చెర్లపల్లిలోని సభ్య సంస్థలైన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ మరియు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వద్ద సోలిస్ ఐ కేర్ వైద్య బృందం సహకారంతో రెండు కంటి శిబిరాలు నిర్వహించారు. అదనంగా ఆటోనగర్‌లోని శ్రీ శ్రీనివాస టూర్స్ మరియు ట్రావెల్స్ వద్ద డాక్టర్ అగర్వాల్ ఐ కేర్ మరియు నేత్ర ఐ కేర్ సహకారంతో మరిన్ని రెండు శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో డ్రైవర్ల కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ప్రధాన ఉద్దేశ్యంగా పేర్కొన్నారు. డ్రైవర్ల సమస్యలు పోలీసుల స్పందన శిబిరాల సందర్భంగా డ్రైవర్లు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా: అధిక ప్రకాశం కలిగిన ఫోకస్డ్ ఎల్ఈడి హెడ్‌లైట్లు వల్ల ఎదురుగా వచ్చే వాహనాల డ్రైవర్లకు చూపు ఇబ్బందులు. చెర్లపల్లి ఇండస్ట్రియల్





ఏరియాలో ప్రమాదకర గుంతలు, సురక్షితంకాని యూ-టర్న్ పాయింట్లు. గత వారం రోజులలో మూడు నుంచి నాలుగు వాహనాలు గుంతల్లో ఇరుక్కుపోయిన ఘటనలు. ఈ విషయాలపై ట్రాఫిక్ అధికారులు స్పందిస్తూ, ఫోకస్డ్ ఎల్ఈడి హెడ్‌లైట్లు చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. వాహనాల హెడ్‌లైట్లు హాఫ్ కవర్ లేదా స్ట్రిప్ కవర్ చేయాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సమస్యల పరిష్కారం కోసం ప్లాంట్ మేనేజ్‌మెంట్ ఐ ఏ ఎల్ ఏ (చెర్లపల్లి ఇండస్ట్రియల్ ఏరియా నిర్వహణ సంస్థ)ను సంప్రదించాలని అదనపు డీసీపీ సూచించారు. పాల్గొన్న వాహనాలు లబ్ధిదారులు బి పి సి ఎల్, హెచ్ పి సీ ఎల్ ప్రాంతాల్లో సుమారు 180 హెవీ వాహనాలు ఆటోనగర్‌లో 186 మంది హెవీ వాహన డ్రైవర్లు మొత్తం 366 మంది



లబ్ధిదారులు కంటి పరీక్షలు చేయించుకున్నారు పరీక్షల్లో కొంతమంది డ్రైవర్లకు ముత్యబిందు (క్యాటరాక్ట్), ప్టెరిజియం వంటి సమస్యలు గుర్తించగా, మరికొందరికి కళ్లద్దాలు ధరించాలని, తదుపరి వైద్య చికిత్స పొందాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు కార్యక్రమంలో డీసీపీ (రోడ్ సేఫ్టీ) మనోహర్, అదనపు డీసీపీ (ట్రాఫిక్) శ్రీనివాస్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ అసోసియేట్ డైరెక్టర్ ఎం. సావిత్రి, కుషాయిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రజా సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ మరియు మల్కాజిగిరి ట్రాఫిక్ పోలీసులకు డ్రైవర్లు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. డ్రైవర్ల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణలో ఈ కార్యక్రమం ముఖ్య పాత్ర పోషిస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

# కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట బిఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా





**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 26:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.దకార్మిక చట్టాల అమలులో నిర్లక్ష్యం,కనీస వేతనాల పెంపు లేకపోవడం,కార్మికుల సామాజిక భద్రతా హక్కుల పరిరక్షణలో లోపాలు వంటి అంశాలపై ఈ నిరసన ప్రదర్శన, ధర్నా కార్యక్రమం జరిగింది..ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పసుల శ్రవణ్ ,తౌర్తి శ్రీనివాస్ మాట్లాడుతూబీడీ కార్మికుల హక్కులు కాపాడాలని,బీడీ కార్మికుల వేతనాలు పెంచాలని,అన్ని రంగాల్లో కార్మిక చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, ఆశ, అంగన్వాడీ కార్యకర్తల ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాల పెంపు భద్రతా పథకాలను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులే దేశ ఆర్థిక వ్యవస్థకు మూలం.కానీ ప్రభుత్వాలు పట్టించుకున్న పరిస్థితుల్లో లేవు, ఈపీఎస్ 95 పెన్షనర్లకు రూ 7500 లకు పెంచాలి, ఈ ఎఫ్ పి ఓ కనీస వేతన పరిమితిని పెంచాలని, కరీంనగర్లో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని డిమాండ్. చేశారు,ఈ కార్యక్రమంలో బీడీ కార్మికులు,రైస్ మిల్ కార్మికులు,స్ట్రీట్ వెండర్స్, బి ఎం ఎస్ కార్యకర్తలు,బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి రేణికుంట శంకర్, నక్క అరుణ్, ఆకుల తిరుపతి, మధుకర్, రాజేశం, సుమతి, స్వప్న, అనసూర్య, లక్ష్మీ,అనిత తదితరులు పాల్గొన్నారు.

# కోతి రాంపూర్ అంగన్వాడీ కేంద్రాల చైర్ పర్సన్ లుగా కార్పొరేటర్ మాసం గణేష్, పడిశెట్టి వసంతలక్ష్మి భూమయ్య...







**కరీంనగర్ వెలుతురు ఫిబ్రవరి 26:**

కరీంనగర్ నగర పాలక సంస్థ కోతి రాంపూర్ పరిధిలోగల అంగన్వాడి కేంద్రాల చైర్ పర్సన్ లుగా కార్పొరేటర్ మాసం గణేష్, పడిశెట్టి వసంతలక్ష్మి భూమయ్యలను ఎన్నుకున్నారు. అంగన్వాడీల బలోపేతం , పర్యవేక్షణ కోసం స్థానిక కార్పొరేటర్ల ఆధ్వర్యంలో నూతన కమిటీని గురువారం రోజున ఏర్పాటు చేయడం జరిగింది. 39 డివిజన్ మాసం గణేష్ 9వ డివిజన్ పడిశెట్టి వసంత లక్ష్మి భూమయ్య ఈ కమిటీకి చైర్పర్సన్ గా వ్యవహరించను న్నారు. ఈ కమిటీలో ఏఎన్ఎం గర్భిణీ పిల్లల తల్లులు కిషోర్ బాలికలు సైన్స్ టీచర్ వివో ప్రతినిధి కమిటీ సభ్యులుగా , అంగన్వాడీ కార్యకర్త కన్వీనర్ గా కొనసాగను న్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి భోజనం ,ప్రీస్కూల్ పిల్లల ప్రీ స్కూల్ పిల్లల అవసరాల నిమిత్తం వారికి తగిన సహాయం చేయాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. కోతిరాంపూర్ ,పోచమ్మ వాడ అంగన్వాడి అంగన్వాడీ టీచర్లు కే స్వరూప కే శ్యామల పీ సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**- శ్రీ ఆర్యభట్ట జూనియర్ కళాశాలను సందర్శించిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) ఫిబ్రవరి 26**

కామారెడ్డి జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ అన్ని ముందస్తు భద్రతా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా గురువారం నాడు కామారెడ్డి పట్టణంలోని శ్రీ ఆర్యభట జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐపిఎస్ సందర్శించి, భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. పరీక్ష కేంద్రం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందితో మాట్లాడి, బందోబస్తు విషయంలో ఏమాత్రం అజాగ్రత్త వహించరాదని పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలను సంబంధిత అధికారులు నిరంతరం సందర్శిస్తూ, నిశితంగా పర్యవేక్షిస్తారని ఆయన పేర్కొన్నారు. పరీక్షలు ముగిసే వరకు అంటే తేదీ 18-03-2026 వరకు పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 163 దీఎూ (144 సెక్షన్) అమలులో




ఉంటుందని, అక్కడ ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడటం నిషిద్ధమని స్పష్టం చేశారు. అలాగే కేంద్రాల వద్ద నిషేధిత వస్తువులతో తిరగడం పూర్తిగా నిషేధించబడినట్లు హెచ్చరించారు. ముఖ్యంగా పరీక్షలు జరిగే రోజుల్లో ఉదయం 08:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు పరీక్షా కేంద్రాల నుండి 200 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలను తప్పనిసరిగా మూసివేయాలని ఆయన ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అందరూ సహకరించాలని కోరారు.

# గోవింద్‌పూర్‌లో నూతన శివాలయం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం ఘనంగా

**- వేదమంత్రాల నాదం మధ్య శాస్త్రోక్తంగా కార్యక్రమం...**



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 26:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం గోవింద్‌పూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించబడింది. ఉదయం నుంచే గ్రామంలో భక్తిశ్రద్ధలు వెల్లివిరిశాయి. అర్చకులు వేదమంత్రాల నాదం మధ్య యాగశాల పూజలు, హోమాలు నిర్వహించి శాస్త్రోక్తంగా శివలింగ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన గ్రామస్తులను అభినందిస్తూ, దేవాలయాలు సమాజానికి ఆధ్యాత్మిక దిక్సూచి లాంటివని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి, ఐక్యతకు ఇలాంటి ఆధ్యాత్మిక కేంద్రాలు బలంగా నిలుస్తాయని తెలిపారు. బీజేపీ కౌన్సిలర్లు బొగ్గుల సంతోష్, అప్పం శ్రవణ్, బీజేపీ నాయకులు సోమా అనిల్, మారయ్య, సునీల్ కుమార్, రుషభ్ తదితరులు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అలాగే కార్యకర్తలు, నిర్వాహకులు, గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విగ్రహ ప్రతిష్టాపన అనంతరం మహా మంగళహారతి నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై శివుని ఆశీస్సులు కోరుకున్నారు. మొత్తం కార్యక్రమం భక్తి, శ్రద్ధల నడుమ వైభవంగా కొనసాగింది.

# తెలంగాణ అమరవీరుడు సిరిసిగ లక్ష్మణ్ యాదవ్ 16వ వర్ధంతి వేడుకలు

**- హోతి (బి) గ్రామంలో ఘన నివాళులు.. - కుటుంబ సభ్యులకు సన్మానం...**



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 26:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం జహీరాబాద్ మండలం హోతి (బి) గ్రామ పంచాయితీ కార్యాలయంలో తెలంగాణ అమరవీరుడు సిరిసిగ లక్ష్మణ్ యాదవ్ 16వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ దాసరి మచ్చేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని అమరవీరుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు ఎన్నటికీ మరువలేమని పేర్కొన్నారు. సిరిసిగ లక్ష్మణ్ యాదవ్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అమరవీరుని తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులు సిరిసిగ జగన్, సిరిసిగ శ్రీనివాస్ లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్లు విజయ్ కుమార్, పెంటా రెడ్డి, జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, ఝరాసంగం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ కేతకి ఆలయ టెంపుల్ చైర్మన్ నర్సింహా గౌడ్, సర్పంచులు గోవర్ధన్ రెడ్డి, భీంరావ్, శ్రీనివాస్, అరుణ్ కుమార్, మాజీ సర్పంచులు జగదీష్, చిన్న రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, కరుణ్ రాజ్, మండల బిసి, ఎస్టీ సెల్ అధ్యక్షులు అమీత్ కుమార్, హీరు రాథోడ్, హోతి (బి) గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పర్వేజ్ పటేల్, ఉప సర్పంచ్ నాగలక్ష్మి విష్ణు తదితరులు పాల్గొన్నారు. అలాగే నాయకులు ప్రసాద్, రవి, మహమూద్ సాబ్, ప్రభు, ఖలీల్, సాలోమన్, కుమార్, రాజేందర్, చింటూ, రాజు తదితరులు హాజరై అమరవీరునికి నివాళులు అర్పించారు. కార్యక్రమం సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమరవీరుని స్మరించుకున్నారు.



# కుమ్మెర ఘటనపై స్పందించిన ఎన్‌హెచ్‌ఆర్‌సి

**- నాలుగు వారాల్లో నివేదిక అందించాలని ఆదేశం**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి26 వెలుతురు:**

నాగర్‌కర్నూల్‌లో జరిగిన కుల వివక్ష దాడి , పోలీసుల నిర్లక్ష్యంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ సీరియస్ అయ్యింది. ఘటనపై నాలుగు వారాల్లోగా నివేదిక ఇవ్వాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించింది. న్యాయవాది వినోద్ హిందుస్థానీ దాఖలు చేసిన ఫిర్యాదుపై స్పందిం చిన కమిషన్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్, ఎస్పీకి నోటీసులు జారీ చేసింది. ఈ ఘటనపై తీసుకున్న చర్యల నివేదికను నాలుగు వారాల్లోగా సమర్పించాలని ఆదేశించింది. ఈనెల 18న కుమ్మెర మల్లన్న స్వామి జాతర సందర్భంగా చిలుకేశ్వరం చంద్రకళ కుటుంబాన్ని ఆలయంలోకి ప్రవేశాన్ని నిరాకరించడంతో పాటు రెండు నెలల పసికందును ఉద్దేశపూర్వకంగా తొక్కడంతో ఆ శిశువు మరణించింది. నిందితులపై చర్యలు తీసుకోవాల్సిన చర్యలపై పోలీసులు నిర్లక్ష్యం వహించడాన్ని తప్పుపడుతూ న్యాయవాది కమిషన్‌కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితులు నాగర్‌కర్నూల్ పోలీసు స్టేషన్‌కు వెళ్లినప్పుడు, నిందితులకు ఉన్న రాజకీయ పలుకుబడి కారణంగా ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడానికి అధికారులు నిరాకరించారని ఆరోపించారు. పోలీసులు రాజ్యాంగ రక్షణలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాలను సైతం ఉల్లంఘించారని కమిషన్ గుర్తించిందన్నారు. నిందితులను అరెస్టు చేయడం, విధి నిర్వహణలో విఫలమైన పోలీసు అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, బాధితులకు రక్షణతో పాటు పరిహారం అందించాలని కమిషన్ పేర్కొందని వివరించారు.. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు న్యాయం జరిగే ప్రక్రియలో రాజకీయ పలుకుబడి అడ్డంకి కాకూడదని నిర్ధారించడానికి కమిషన్ జోక్యం ఒక కీలక ముందడుగు అన్ని వినోద్ హిందుస్థానీ పేర్కొన్నారు

# ఘనంగా గోదావరి పుష్కరాల నిర్వహణ

**- మహా కుంభమేలా తరహాలో గోదావరి పుష్కరాలు**

**- ఎపి క్యాబినేట్ సబ్ కమిటీలో నిర్ణయం**



**అమరావతి,ఫిబ్రవరి26 వెలుతురు:**

2027 జూన్ 26వ తేదీ నుంచి జులై 7వ తేదీ వరకు జరిగే గోదావరి పుష్కరాలను 6 జిల్లాలో ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఏపీ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అధ్యక్షతన 2027 గోదావరి పుష్కరాలపై క్యాబినెట్ సబ్ కమిటీ గురువారం సచివాలయంలో భేటీ అయింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులు చర్చించారు. ఈ సమావేశానికి మంత్రులు కందుల దుర్గేశ్, బీసీ జనార్దన్ రెడ్డి, సత్యకుమార్ యాదవ్, గొట్టిపాటి రవి కుమార్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఐదు అంశాలపై ఈ భేటీలో సుదీర్ఘంగా చర్చించారు. గత భేటీలోని అంశాలు, గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, ఆయా శాఖలు రూపొందించిన పీపీటీలు, మంత్రుల సలహాలు, సూచనలు తదితర అంశాలపై చర్చించింది. మహా కుంభమేలా తరహాలో గోదావరి పుష్కరాలు నిర్వహించాలని క్యాబినెట్ సబ్ కమిటీ భావించింది. 8 నుంచి 10 కోట్ల మంది ఈ పుష్కరాలకు వస్తారని క్యాబినెట్ సబ్ కమిటీ అంచనా వేస్తోంది. 4516 మీటర్ల మేర 373 ఘాట్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలకు అంచనా వేసింది. గతంలో ఉన్న 234 ఘాట్ల సంఖ్య పెంపునకు చర్యలు చేపట్టింది. పుష్కరాల ప్రధాన రోజుల్లో దాదాపు కోటి మంది వస్తారని అంచనా వేసింది. పవిత్ర స్నానానికి 2.25 కోట్ల మంది వస్తారని అంచనా వేసింది. భక్తుల సౌకర్యార్థం పిండ ప్రదానం ఘాట్లు, శానిటేషన్ ప్రక్రియ, రోడ్లు, వాటర్ తదితర విషయాల్లో పక్కా ప్రణాళిక ఉండాలని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. సాధారణ ధరలకే టెంట్ సిటీలు, హోమ్ స్టేలు ఏర్పాటుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పర్యాటక మంత్రి కందుల దుర్గేశ్‌తో క్యాబినెట్ సభ కమిటీ చర్చించింది. ఈస్ట్ గోదావరిలో 102 ఘాట్లు, వెస్ట్ గోదావరి 40, కోనసీమ 175, ఏలూరు 36, కాకినాడ 5, పోలవరం జిల్లాలో 11 ఘాట్లు.. మొత్తంగా 369 ఘాట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఏపీలో మొదటి గోదావరి పుష్కర ఘాట్ పోలవరం జిల్లాలో గుండాల, చివరి ఘాట్ కోనసీమ జిల్లాలోని అంతర్వేది, బలుసుతిప్ప, కాకినాడలో గోవలంక ఘాట్, వెస్ట్ గోదావరిలో నర్సాపురం ఘాట్ అని కమిటీ వెల్లడించింది. భక్తుల భద్రతకు పెద్దపీట వేయాలని నిర్ణయం తీసుకుంది. శాఖల మధ్య సమన్వయం కోసం ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్లను నియమించాలని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది.

# కలెక్టర్ బదిలీలో పండగ చేసుకున్న జనం

**- మానుకోటలో బాణాసంచా కాల్చి...స్వీట్లు పంపిణీ**



**మహబూబాబాద్,ఫిబ్రవరి26( వెలుతురు):**

జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌ను ప్రభుత్వం బదిలీ చేయడంతో మానుకోట జిల్లాలో పండగ వాతావరణం నెలకొంది. గత కొంతకాలంగా కలెక్టర్ పనితీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్న గిరిజన ప్రజా సంఘాలు, ఈ బదిలీ వార్త తెలియగానే రోడ్లపైకి వచ్చి సంబరాలు చేసుకున్నాయి. బాణసంచా కాల్చి, ఒకరికొకరు స్వీట్లు పంచుకుంటూ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. గత రెండు సంవత్సరాలుగా కలెక్టర్‌గా పనిచేసిన అద్వైత్ కుమార్, జిల్లా అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని గిరిజన నాయకులు ఆరోపించారు. ఒక గిరిజన జిల్లాగా ఉన్న మహబూబాబాద్‌ను ఆయన తన నిర్ణయాలతో పదేళ్ల పాటు వెనక్కి నెట్టేశారని వారు విమర్శించారు. రైతుల భూ సమస్యలు, పట్టాదారు పాసుపుస్తకాల జాప్యం వంటి కీలక అంశాలను ఆయన గాలికి వదిలేశారని మండిపడ్డారు. జిల్లా కలెక్టర్‌కు వచ్చే ప్రత్యేక నిధులను పేద వర్గాల ప్రజల సంక్షేమం కోసం లేదా అభివృద్ధి పనుల కోసం వినియోగించలేదని బాధితులు పేర్కొన్నారు. ప్రజలకు మేలు చేయాల్సిన నిధులను తిరిగి ప్రభుత్వానికి పంపించేశారని, ఇది జిల్లా ప్రజలకు చేసిన ద్రోహమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా , వైద్య రంగాల్లో నెలకొన్న కనీస సమస్యలను కూడా ఆయన పరిష్కరించలేకపోయారని ధ్వజమెత్తారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం మంత్రులు ఇచ్చిన ఆదేశాలను కూడా కలెక్టర్ లెక్కచేయలేదని, దీనివల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గిరిజన సంఘాలు ఆరోపించాయి. ఈ నేపథ్యంలో ఆయనను బదిలీ చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల గిరిజన జిల్లా ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా సమస్యలను అర్థం చేసుకునే కొత్త కలెక్టర్ రావాలని వారు కోరుకుంటున్నారు.

# జహీరాబాద్ లో 11 కోట్ల ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు 5.50 కోట్లు పెండింగ్

**- బిల్లుల చెల్లింపులో జాప్యం**

**- వెంటనే బిల్లులు చెల్లించాలని ప్రభుత్వాన్ని వేడుకున్న కాంట్రాక్టర్ మీర్ జవీద్ అలీ...**



**జహీరాబాద్ వెలుతురు ఫిబ్రవరి 26:**

జహీరాబాద్ పట్టణంలో 11 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన సమీకృత ఇంటిగ్రేటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ భవనానికి సంబంధించిన 5 కోట్ల 50 లక్షల రూపాయల బిల్లులు ఇప్పటికీ చెల్లించలేదని సంబంధిత కాంట్రాక్టర్ మీర్ జవీద్ అలీ తెలిపారు. ఈ మార్కెట్ నిర్మాణాన్ని అప్పటి ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు మంజూరు చేయగా, టెండర్ ప్రాతిపదికన జెజె కన్‌స్ట్రక్షన్ గ్రూప్‌కు పనులు దక్కినట్లు పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలు, ఇంజినీరింగ్ విభాగ సూచనల మేరకు నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా మార్కెట్ భవనాన్ని సిద్ధం చేశామని కాంట్రాక్టర్ వివరించారు. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం 11 కోట్లు కాగా, అందులో 5.50 కోట్లు టీయూఎఫ్ఐడిసి నిధుల కింద ప్రభుత్వం విడుదల చేసిందని, మిగిలిన 4.50 కోట్లు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ (ఎస్‌డీఎఫ్), 1 కోటి పట్టణ ప్రగతి నిధుల కింద కేటాయించబడినప్పటికీ ఇప్పటివరకు చెల్లించలేదన్నారు. బకాయిల చెల్లింపుల విషయమై పలుమార్లు జిల్లా ఉన్నతాధికారులు మార్కెట్ భవనాన్ని సందర్శించి, తాళాలు అప్పగిస్తే చెల్లింపులు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఆ హామీలు కార్యరూపం దాల్చలేదని తెలిపారు. అప్పటి కలెక్టర్ వల్లూరి క్రాంతి, అదనపు కలెక్టర్ రాజర్షి షా పలుమార్లు స్థలాన్ని పరిశీలించి చెల్లింపులపై హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే 23 ఫిబ్రవరి 2024న మున్సిపల్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వారం రోజుల్లో 5.50 కోట్ల రూపాయల బిల్లులు విడుదల చేస్తామని ప్రకటించినట్లు తెలిపారు. ఆ ప్రకటనపై నమ్మకంతో కొన్ని షరతులతో మార్కెట్ భవనం గ్రౌండ్ ఫ్లోర్ తాళాలను సంబంధిత అధికారులకు అప్పగించినప్పటికీ, రెండు సంవత్సరాలు గడిచినా బిల్లులు జమ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు నాలుగేళ్ల క్రితమే నిర్మాణం పూర్తయిన ఈ మార్కెట్ భవనం ఇంకా పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రాకపోవడంతో పాటు, మిగిలిన బకాయిలు రాకపోవడం వల్ల కాంట్రాక్టర్ మరియు నిర్మాణ సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న 5.50 కోట్ల రూపాయలను విడుదల చేసి, మార్కెట్‌ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆయన కోరారు. "రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించి, టెండర్‌లో మార్కెట్ భవనం దక్కించుకున్న వారికి ఎప్పుడు కేటాయిస్తుందో అన్నది వేచిచూడాల్సిన అంశంగా మారింది."

# పెన్షన్ల హామీ గుదిబండ కానుందా?

**- పెంచితే ఖజానాపై బారీగా భారం**

**- పెంచకుంటే విపక్షాల నుంచి విమర్శలు**

**- మల్లగుల్లాలు పడుతున్న అధికార పక్షం**

**హైదరాబాద్,ఫిబ్రవరి26( వెలుతురు):**

ఆరు గ్యారెంటీలు, పెన్షన్ల పెంపు, తులం బంగారంపై విపక్ష బిఆర్ఎస్ ఎక్కడిక్కడ నిలదీస్తోంది. దీనికితోడు వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో సర్కార్‌ను నిలదీసేందుకు సన్నద్ధం అవుతోంది. బడ్జెట్ లెక్కలు వేసుకుంటున్న ప్రభుత్వం ఈ మొత్తాలకు మరింత వెచ్చించాలంటే జంకుతోంది. ఇప్పటికే వేలకోట్లు అప్పులకు గాను వడ్డీలు చెల్లిస్తోంది. 2024 సామాజిక సర్వే లెక్కల ప్రకారం ప్రస్తుతం 42.7 లక్షల మందికి పింఛను అందుతోంది. ఇందుకోసం ప్రతి నెలా రూ.950 కోట్ల వరకు ఖర్చవుతోంది. ఈ పింఛన్‌ను ప్రస్తుతానికి రూ.500 చొప్పున పెంచితే.. నెలకు సుమారు రూ.210 కోట్లు అదనంగా అవసరమవుతాయి. అంటే ఏడాదికి రూ.2500 కోట్లకు పైగా భారం ప్రభుత్వంపై పడనుంది. దీనిపై తుది నిర్ణయానికి వచ్చాక బ్జడెట్‌లో కూడా ప్రస్తావించే అవకాశాలున్నాయి.

తొలి విడతలో పెంచాలని భావిస్తున్న మొత్తాన్ని కూడా కలిపి బ్జడెట్‌లో కేటాయింపులు చేయన్నుట్లు తెలుస్తోంది. కాగా, దివ్యాంగుల పింఛను పొందేవారు తక్కువ సంఖ్యలోనే ఉన్నారని, వీటి వరకు కొంత ఎక్కువ మొత్తం పెంచాలన్న విజ్ఞప్తులు కూడా ఉన్నాయి. అయితే అందరికీ ఒకే విధంగా, సమ స్థాయిలోనే పెంచాలని ప్రభుత్వం ప్రాథమికంగా ఒక అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. చేయూత ఫించన్లను ఇలా విడతల వారీగా పెంచుతూ ఎన్నికల నాటికి రూ.4 వేలకు తీసుకెళ్లాలన్న యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై ఇప్పటివరకు అధికారుల స్థాయిలో మాత్రం చర్చలు మొదలుకాలేదు. ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకున్నాకే తమకు సమాచారం చేరుతుందని ఉన్నతాధికారి ఒకరు




పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేయూత పథకం కింద ఇస్తున్న పింఛన్‌ను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అయితే రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా.. పింఛను మొత్తాన్ని విడతల వారీగా పెంచాలన్న అభిప్రాయంతో ఉంది. ప్రస్తుతం చేయూత పథకం ద్వారా వృద్ధులు, ఒంటరి మహిళలు, ఎయిడ్స్ రోగులు, డయాలసిస్ రోగులు, చేనేత, గీత కార్మికులు, బీడీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.2016 చొప్పున, దివ్యాంగులకు రూ.4016 చొప్పున పింఛను ఇస్తోంది. కానీ, ఎన్నికల సమయంలో చేయూత పింఛన్‌ను రూ.4 వేలకు, దివ్యాంగుల పింఛన్‌ను రూ.6 వేలకు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం వంటి హామీలను అమలులోకి తెచ్చిన రేవంత్‌రెడ్డి సర్కారు.. ఇప్పుడు పింఛన్ల పెంపుపై దృష్టి సారించింది. అయితే ఈ హామీని కొంతకాలం ఆగాక నెరవేర్చడమా? లేదంటే ఇప్పటి నుంచే విడతల వారీగా పింఛను పెంచుతూ వెళ్లడమా? అని ఉన్నత స్థాయిలో చర్చ జరిగినట్లు సమాచారం. విడతలవారీగా పెంచితే.. తొలి విడతలో రూ.500 పెంచాలన్న అభిప్రాయంతో ప్రభుత్వం ఉందని తెలుస్తోంది.

# కుమ్మెర ఘటనపై లోతుగా దర్యాప్తు

**- బాధ్యులపై కేసు నమోదు: ఎస్పీ**

**నాగర్ కర్నూల్,ఫిబ్రవరి26( వెలుతురు):**

జిల్లాలోని కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన ఘటన కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ఇరు వర్గాల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. ఈ క్రమంలో కుమ్మెర ఘటనపై ప్రెస్ మీట్ నిర్వహించిన జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనపై ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. దేవాలయ పూజారి పెద్ద సాయిలు యాదవ్ సాక్ష్యం ప్రకారం... చిలకేశ్వర మౌనిక, చంద్రకళ అలియాస్ చాకలి కర్రెమ్మ, భౌరమ్మ కుమ్మెర మల్లన్న దర్శనం కోసం వచ్చిన టైంలో రద్దీ ఎక్కువగా ఉందని.. ఆ సమయంలో వారు బారికేడ్ దాటటానికి ప్రయత్నించారని.. క్యూ లైన్ లో వెళ్లమని చెప్పినందుకు తన బావ కొడుకు గణేశ్ కు ఫోన్ చేసి పిలిచిందని తెలిపారు. భౌరమ్మ బావ కొడుకు చాకలి గణేశ్ కుమ్మెర గ్రామం వార్తలు అనే వాట్సప్ గ్రూప్ లో శ్రీనివాస్ రెడ్డి గురించి అశ్లీల ఆడియో పోస్ట్ చేయటంతో గణేశ్ ను శ్రీనివాస్ రెడ్డి ప్రశ్నించాడని తెలిపారు. ఈ క్రమంలో శ్రీనివాస్ రెడ్డి మరికొంతమంది గణేశ్, చంద్రకళను కొట్టారని అన్నారు. దీంతో రెండు వర్గాల మధ్య జరిగిన ఘర్షణలో శ్రీనివాస్ రెడ్డి తలకు గాయమైనట్లు తెలిపారు. ఫిబ్రవరి 18న గణేశ్ పోలీస్ స్టేషన్ లో ఇచ్చిన ఫిర్యాదులో తన భార్య, పాపపై దాడి గురించి ప్రస్తావించలేదని.. ఇరువర్గాల వారు ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇచ్చారని తెలిపారు పోలీసులు. ఫిబ్రవరి 20న గణేశ్ అతని కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్ కు వచ్చి పిటిషన్ ప్రోగ్రెస్ గురించి అడిగారని.. 21న మౌనిక తన రెండు నెలల శిశువు కదలటం లేదని నాగర్ కర్నూల్ ప్రభుత్వాసు పత్రికి వెళ్లగా... డాక్టర్లు పరీక్షించి బ్రెయిన్ డెడ్ అని అదే రోజు ఉదయం 7.55 గంటలకు ప్రకటించినట్లు తెలిపారు. హాస్పిటల్ రికార్డు ప్రకారం కుటుంబం మెడికో లీగల్ కేసు, పోస్ట్ మార్టంకు ఒప్పుకోలేదని..పాప తండ్రి గణేశ్ తల్లి మౌనిక రిజిస్టర్ లో సంతకాలు చేసారని తెలిపారు.పోస్ట్ మార్టం నివేదిక ప్రకారం పాపకు లోపల బయట ఎలాంటి గాయాలు లేవని నిర్ధారణ అయ్యిందని.. తెలిపారు. శ్వాసకోశ సమస్య వల్ల నిలోఫర్ లోని ఎన్.ఐ.సీ.యూలో 30 రోజుల పాటు చికిత్స అందించినట్లు తెలిపారు పోలీసులు. ఫిబ్రవరి 22న మౌనిక తాను ఎస్సి అని మరో కంప్లైట్ ఇచ్చిందని... తనను శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి దేవాలయ ప్రవేశం కోసం వంద రూపాయలు అడిగి కులం పేరుతో దూషించాడని తిట్టడంతోపాటు కొట్టాడని ఆరోపించింది. తనను, తన భర్తను, తన పాపపై దాడి చేసారని, మధు రెడ్డి పాపను తన్నటం వల్ల పాప రెండు మీటర్ల దూరం పడి చనిపోయిందని పిర్యాదు చేసారు. ఎస్సీ, ఎస్టీ పీఓఏ యాక్ట్ కింద కేసు నమోదు చేసి నాగర్ కర్నూల్ డీఎస్పీ విచారణ ప్రారంభించారు.ఈ కేసులో ముగ్గురు నిందితులు శ్రీనివాస్ రెడ్డి, మధు రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి లను 23న అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించామని తెలిపారు. మిగత ముగ్గురు పరారీలో ఉన్నారని... ప్రత్యేక బృందాలు వారి కోసం గాలిస్తున్నాయని తెలిపారు.

# విహెచ్, జెట్టిలకు రాజ్యసభ ఇవ్వాలి

**- ఆ ఇద్దరి సభ్యతంవాలపై ఆలోచన చేయాలని**

**- ఖర్గేను కలిసి కోరిన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి26( వెలుతురు):**

తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల్లో కాంగ్రెస్ సీనియర్ నేత వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకి ఇవ్వాలని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. ఈ మేరకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గురువారం ఢిల్లీలో కలిశారు. ఖర్గేతో ఆయన పలు కీలక అంశాలపై చర్చించారు. తెలంగాణలో ఖాళీ కానున్న రెండు రాజ్యసభ స్థానాలపై సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌తో కూడా ఈ విషయంపై మాట్లాడానని, వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్‌లకి రాజ్యసభ ఇవ్వాలని కోరానని అన్నారు. ఇదే విషయంపై రాహుల్ గాంధీని, మల్లికార్జున్ ఖర్గేని కలవడానికి ఢిల్లీకి వచ్చానని తెలిపారు. రాహుల్ గాంధీ ముందస్తు షెడ్యూల్ కారణంగా ఆయన బిజీగా ఉన్నారని చెప్పుకొచ్చారు. వి. హనుమంతరావు. జెట్టి కుసుమ కుమార్‌లకు రాజ్యసభ అవకాశాలపై ఆలోచన చేయాలని కోరానని తెలిపారు. జెట్టి కుసుమ కుమార్.. యూత్ కాంగ్రెస్ లీడర్‌గా, స్టూడెంట్ లీడర్‌గా.. కమ్మ సామాజిక వర్గం నుంచి ఉన్నారని ప్రస్తావించారు. జెట్టి కుసుమ కుమార్ ఫ్యామిలీ ఫ్రీడమ్ ఫైటర్స్ అని, వాళ్ల కుటుంబం నుంచి అంతా కాంగ్రెస్‌లోనే ఉన్నారని గుర్తుచేశారు. హనుమంతరావు తెలంగాణలో అనేక మంది ముఖ్యమంత్రులతో పని చేశారని వెల్లడించారు. మూడుసార్లు రాజ్యసభ ఎంపీగా పని చేశారని చెప్పుకొచ్చారు. ఆయనకు రాజీవ్ గాంధీ , సోనియాగాంధీ అవకాశాలు ఇచ్చారని తెలిపారు. వి.హనుమంతరావు చురుకైన వ్యక్తి అని, ఆయనకు మరోసారి రాజ్యసభకు అవకాశం ఇవ్వాలని ఖర్గేను కోరానని అన్నారు. కమిటీలో చర్చిస్తామని ఖర్గే హామీ ఇచ్చారని తెలిపారు. రాహుల్ గాంధీ నిర్ణయం మేరకు ముందుకు వెళ్తామని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# విస్తరణ తలనొప్పికి దూరమే..



**హైదరాబాద్, ఫిబ్రవరి26( వెలుతురు):**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనదైన శైలిలో పాలన సాగిస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాల తర్వాత పార్టీ అధిష్టానం వద్ద ఆయన పరపతి గతంతో పోలిస్తే గణనీయంగా పెరిగింది. వరుస విజయాలు తెలంగాణ కాంగ్రెస్‌లో రేవంత్ రెడ్డి మాటకు తిరుగులేని పరిస్థితి కనిపిస్తోంది.మంత్రివర్గంలో ఖాళీగా ఉన్న స్థానాలతో పాటు పని చేయని వారిని తీసేసి కొత్త వారితో భర్తీ చేయాలన్న చర్చ కొంత కాలంగా జరుగుతోంది. అయితే ఇప్పుడున్న మంత్రులను కదిలించడం , కొత్తవారిని తీసుకోవడం వల్ల పార్టీలో అంతర్గత విభేదాలు తలెత్తే ప్రమాదం ఉందని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న టీమ్ తోనే సమన్వయం చేసుకుంటూ వెళ్లడం మేలని ఆయన ఆలోచనగా తెలుస్తోంది. అనవసరంగా కేబినెట్ ప్రక్షాళన చేసి అసంతృప్తికి తావివ్వడం కంటే పాలనపై దృష్టి పెట్టడమే ఉత్తమమని ముఖ్యమంత్రి భావిస్తున్నట్లు సమాచారం. కానీ ఆయనపై ఒత్తిడి పెరుగుతోంది. ఆశావహులు పలువురు తమ ప్రయత్నాలను ఢిల్లీ స్థాయి నుంచి చేసుకుంటున్నారు. మంత్రివర్గ విస్తరణ చేపడితే సామాజిక వర్గాల వారీగా సమతుల్యత పాటించడం రేవంత్ రెడ్డికి పెద్ద సవాలుగా మారనుంది. రెడ్డి సామాజిక వర్గంతో పాటు బీసీ, ఎస్సీ , మైనారిటీ వర్గాలకు సరైన ప్రాతినిధ్యం కల్పించాల్సి ఉంటుంది. ఇప్పటికే ఆశావహుల జాబితా చాంతడంత ఉండటంతో ఎవరిని తీసుకున్నా మిగిలిన వారిలో అసహనం కలిగే అవకాశం ఉంది. ఈ కారణాల వల్ల రేవంత్ రెడ్డి ప్రస్తుతానికి ఎలాంటి రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడటం లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ పై హైకమాండ్ నుండి రేవంత్ రెడ్డికి పూర్తి స్వేచ్ఛ లభించినట్లు సమాచారం. ఎవరిని మంత్రిగా తీసుకోవాలి, ఎవరిని తొలగించాలి అనే నిర్ణయాధికారం ఆయనకే వదిలేసినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ రేవంత్ రెడ్డి తక్షణమే ఈ ప్రక్రియను చేపట్టేందుకు ఆసక్తి చూపడం లేదని ..కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లాంటి వాళ్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.బడ్జెట్ సమావేశాలు, గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలు వంటి కీలక రాజకీయ పరిణామాల తర్వాతే దీనిపై ఒక నిర్ణయం ఉండవచ్చని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అప్పటి వరకు ప్రస్తుత మంత్రుల పనితీరును గమనించి ఆ తర్వాతే మార్పులు చేసే అవకాశం ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో రేవంత్ రెడ్డి తన పట్టును మరింత పెంచుకోవడం పైనే దృష్టి సారించారు. ఆశావహుల్ని ఎలా ఎదురు చూస్తూ ఉండేలా చేయనున్నారు.

# రాజ్యసభ ఎన్నిక ఏకగ్రీవమా...




**హైదరాబాద్, ఫిబ్రవరి26( వెలుతురు):**

తెలంగాణ రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు రాజ్యసభ ఎన్నికల చుట్టూ తిరుగుతోంది. రాష్ట్రం నుంచి ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల కోసం జరగబోయే ఈ ఎన్నికలు ఏకగ్రీవం అవుతాయా లేక పోటీ తప్పదా అన్న ఉత్కంఠను రేపుతున్నాయి. అసెంబ్లీలో ప్రస్తుతమున్న ఎమ్మెల్యేల సంఖ్యను బట్టి చూస్తే, అధికార కాంగ్రెస్ పార్టీకి ఒక స్థానాన్ని సునాయాసంగా గెలుచుకునే సంఖ్యాబలం ఉంది. అయితే, రెండో స్థానాన్ని దక్కించుకోవాలంటే మాత్రం సమీకరణాలు కీలకంగా మారాయి. ఇక్కడే రాజకీయ చదరంగం మొదలవుతోంది.కాంగ్రెస్ పార్టీ ఒక స్థానానికి ప్రముఖ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ పేరును దాదాపు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. గతంలో ఆయనకు తక్కువ కాలమే అవకాశం రావడంతో, ఈసారి ఆయనకే ప్రాధాన్యం ఇవ్వాలని అధిష్ఠానం నిర్ణయించినట్లు సమాచారం.అయితే, రెండో స్థానం విషయంలో మాత్రం పార్టీలో ఆశావహుల జాబితా చాంతాడంత ఉంది. సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి పేరు ఈ రేసులో బలంగా వినిపిస్తోంది. గత రెండేళ్లుగా అటు ప్రభుత్వంలోనూ, ఇటు పార్టీలోనూ కీలక పాత్ర పోషిస్తూ.. పలు ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారు.వీరితో పాటు వి.హనుమంతరావు, మధుయాస్కీ గౌడ్, టి.జీవన్ రెడ్డి, షబ్బీర్ అలీ, జగ్గారెడ్డి, జానారెడ్డి వంటి సీనియర్లు కూడా ఈ పదవిపై ఆశలు పెట్టుకున్నారు.మరోవైపు, ప్రతిపక్ష బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో ఎటువంటి వ్యూహాన్ని అనుసరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. సంఖ్యాబలం తక్కువగా ఉన్నప్పటికీ, ఒక మైనార్టీ అభ్యర్థిని బరిలోకి దించడం ద్వారా కాంగ్రెస్‌ను ఇరకాటంలో పెట్టాలని బీఆర్ఎస్ యోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదే జరిగితే ఎంఐఎం మద్దతు ఎవరికి దక్కుతుందనేది ఉత్కంఠ రేపుతోంది. ఎంఐఎం మద్దతు గనుక కాంగ్రెస్‌కు లభిస్తే రెండో సీటును కూడా వారు సులువుగా గెలుచుకోవచ్చు. అయితే, బీఆర్ఎస్ మైనార్టీ కార్డును ప్రయోగిస్తే మాత్రం కాంగ్రెస్ తన అభ్యర్థి ఎంపికలో ఆచితూచి అడుగు వేయాల్సి ఉంటుంది. సామాజిక సమీకరణాలు దెబ్బతినకుండా చూసుకోవడం అధికార పార్టీకి పెద్ద సవాలుగా మారనుంది.బీజేపీకి ఉన్న 8 మంది ఎమ్మెల్యేలు ప్రస్తుత పరిస్థితుల్లో ఏ పార్టీకి మద్దతు ఇచ్చే అవకాశం లేదు. వారు తటస్థంగా ఉంటే అది పరోక్షంగా ఎవరికి లాభిస్తుందనే లెక్కలు కూడా మొదలయ్యాయి. ఈ నెల 26న నోటిఫికేషన్ విడుదల కానుండగా, మార్చి 5వ తేదీ వరకు నామినేషన్ల దాఖలుకు గడువు ఉంది. ఈ తక్కువ సమయంలో రాజకీయ పార్టీల మధ్య జరిగే అంతర్గత చర్చలు, పొత్తులు ఈ ఎన్నికల తుది ఫలితాన్ని నిర్ణయించనున్నాయి. ఒకవేళ బీఆర్ఎస్ వెనక్కి తగ్గితే ఎన్నికలు ఏకగ్రీవం కావచ్చు, లేనిపక్షంలో తెలంగాణలో మరో రాజకీయ రణరంగాన్ని చూడాల్సి వస్తుంది. మొత్తానికి ఈ రాజ్యసభ ఎన్నికలు రాబోయే రాజకీయ పరిణామాలకు ఒక కీలక మలుపుగా మారనున్నాయి.

# మొదటి ఘాట్ రోడ్డులో ప్రమాదం.. ఒకరు మృతి..

**తిరుమల ఫిబ్రవరి26( వెలుతురు):**



తిరుమల మొదటి ఘాట్ రోడ్డులో రోడ్డు ప్రమాదం జరిగింది. ఒక ద్విచక్రవాహనం అదుపు తప్పి పిట్టగోడను ఢీకొంది. ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయాపడిన వ్యక్తిని స్విమ్స్ ఆస్పత్రికి తరలించారు. 30వ మలుపులో తమిళనాడుకు చెందిన ఇద్దరు వ్యక్తులు బైక్ వెళుతుండగా ప్రమాదం జరిగింది. మురళి స్విమ్స్ అత్యవసర వార్డులో గాయపడి చికిత్స పొందుతున్నాడు. నటరాజన్ మృతి చెందాడు.

# తాకట్టులో బంగారం విడిపిస్తామంటూ మోసం

**హైదరాబాద్, ఫిబ్రవరి26( వెలుతురు):**




వివిధ అవసరాల నిమిత్తం కొంతమంది బంగారం తాకట్టుపెట్టి రుణం తీసుకుంటారు. అయితే ఆ తర్వాత సరైన ఆదాయం లేకపోవడంతో ఈ రుణం పై వడ్డీ పెరుగుతుంది. ఈ సమయంలో బంగారం తీసుకోవడానికి అవకాశం ఉండదు. అయితే కొందరు తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపిస్తాం అంటూ ఇటీవల ప్రకటనలు జోరుగా వినిపిస్తున్నాయి. ఈ ప్రకటనలు పోస్టర్ల రూపంలో మాత్రమే కాకుండా సోషల్ మీడియాలో కూడా కనిపిస్తూ ఉన్నాయి. అయితే కొందరు వీటికి అట్రాక్ట్ అయి మోసపోయిన సంఘటనలు ఉన్నాయి. తాకట్టు పెట్టిన బంగారం విడిపిస్తా అంటూ వ్యక్తుల వివరాలు పూర్తిగా తెలుసుకొని వారి బ్యాంకు ఖాతా నుంచి డబ్బులు కొల్లగొడుతుంటారు. అసలు ఈ మోసం ఎలా ఉంటుందంటే?బంగారం పై రుణం లేదా బ్యాంకు నుంచి రుణం తీసుకున్న వారు.. దీని నుంచి విముక్తి పొందాలని కోరుతూ ఉంటారు. దీనిని అదును చేసుకున్న కొందరు తక్కువ వడ్డీకే కొత్తలోని ఇస్తాం అంటూ ప్రచారం చేస్తారు. అయితే ఒకవేళ ఈ ప్రకటనలకు స్పందిస్తే మోసం చేసేవారు ముందుగా తాకట్టు రసీదు, ఆధార్, ఫోటోలు పంపాలని కోరుతాడు. ఆ వివరాలు వచ్చిన తర్వాత నకిలీ ఒప్పందాన్ని చేసుకుంటారు. ఆ తర్వాత లోన్ ఆఫర్ లెటర్లు పంపిస్తారు. కానీ చివరికి అదేమీ ఇవ్వకుండా మొహం చాటేసి కనిపించకుండా పోతారు.ప్రధానంగా ఇలాంటి వాటిలో నాలుగు రకాల మోసాలు ఉంటాయి. వీటిలో మొదటిది ముందస్తు ఫీజు బస్సులు చేయడం. బంగారం విడిపిస్తామని చెప్పిన వారు ప్రాసెసింగ్ ఫీజు పేరిట ముందస్తుగా డబ్బులు వసూలు చేస్తారు. ఇందులో ఇన్సూరెన్స్, స్టాంపు చార్జీలు అంటూ అదనంగా వసూలు చేస్తారు. రెండోది బంగారం తీసుకుని పారిపోవడం వంటివి కూడా ఉంటాయి. కొందరు గ్యాంగ్ గా ఏర్పడి ఫ్రీ ప్లాన్ తో రెడీగా ఉంటారు. ముందుగా వీరిలో ఒకరు బ్యాంకుకు వెళ్లి బంగారం తీసుకొస్తామంటూ వస్తారు. ఆ తర్వాత బాధితులతో అధికార పత్రం పై సైన్ చేయించుకుంటారు. బంగారం తీసుకున్న తర్వాత ఒక్కసారిగా అదృశ్యం అవుతారు.అలాగే తాకట్టులో ఉన్న ఫైనాన్స్ కంపెనీ తమకు బాగా పరిచయం ఉందని.. సెటిల్మెంట్ చేస్తామని బాధితులను నమ్మిస్తారు. ఇందులో భాగంగా బాధితులను తిప్పుకుంటూ వారి చేత ఖర్చులు చేయిస్తారు. చివరికి బంగారం మాత్రం తాకట్టు లోనే ఉంటుంది. చివరగా తాకట్టు పెట్టిన వారి సమాచారం సేకరించడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తారు. ఇందులో ఆధార్, పాన్, తాకట్టుకు సంబంధించిన రసీదులను తీసుకొని మరోచోట లోన్ పొందుతారు. ఇలాంటి మోసాలు ఎక్కువగా గ్రామీణ, పట్టణాల్లో కనిపిస్తాయి. అప్పుల బాధతో ఉన్నవారు వాటి నుంచి త్వరగా బయటపడేందుకు బాధితులు చెప్పే ప్రతి మాట వింటూ ఉంటారు. అందువల్ల ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సైబర్ క్రైమ్ పోలీసులు సూచిస్తున్నారు.

# క్షేత్రస్థాయిపై దృష్టి

**హైదరాబాద్, ఫిబ్రవరి26( వెలుతురు):**



తెలంగాణ రాజకీయాల్లో పదిహేనేళ్ల పాటు తిరుగులేని శక్తిగా వెలిగిన భారత్ రాష్ట్ర సమితి ఇప్పుడు తిరిగి పూర్వ వైభవం కోసం నిశ్శబ్దంగా పావులు కదుపుతోంది. అసెంబ్లీ ఎన్నికల ఓటమి తర్వాత కొంతకాలం మౌనంగా ఉన్న అధినేత కేసీఆర్, ఇప్పుడు క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు సరికొత్త వ్యూహాలను అమలు చేయనున్నారు. ఎన్నికల ఫలితాల తర్వాత కార్యకర్తల్లో నెలకొన్న నైరాశ్యాన్ని పోగొట్టడంపై కేసీఆర్ ప్రధానంగా దృష్టి సారించారు. నియోజకవర్గాల వారీగా కీలక నేతలతో టెలికాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ, ఓటమికి గల కారణాలను విశ్లేషిస్తున్నారు. పార్టీ శ్రేణులకు అండగా ఉంటామనే నమ్మకాన్ని కలిగిస్తూనే, ప్రభుత్వం చేస్తున్న పొరపాట్లను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేస్తున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేలా ప్రత్యేక బృందాలను సిద్ధం చేశారు.రాజకీయాలు వేగంగా మారుతున్నా కేసీఆర్ ఏమాత్రం తొందరపడకుండా వ్యవహరిస్తున్నారు. వెళ్లే వారిని అడ్డుకోకుండా, మిగిలి ఉన్న నిబద్ధత గల నాయకులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పదవుల కోసం పార్టీ మారే వారితో పోలిస్తే, సిద్ధాంతం కోసం నిలబడే వారే పార్టీకి అసలైన బలమని ఆయన భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ద్వితీయ శ్రేణి నాయకత్వానికి పెద్దపీట వేస్తూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు వారిని సమాయత్తం చేస్తున్నారు. దీనికోసం ప్రతి మండలానికి ఒక ఇన్‌ఛార్జ్‌ను నియమించి కొత్త రక్తాన్ని ప్రోత్సహించాలని నిర్ణయించారు.గతంలో తెలంగాణ సెంటిమెంట్ మీద ఎక్కువగా ఆధారపడిన బీఆర్ఎస్, ఇప్పుడు ప్రజా సమస్యల మీద గొంతు ఎత్తుతోంది. నిరుద్యోగ భృతి, రైతు రుణమాఫీ, పెన్షన్ల పంపిణీలో జరుగుతున్న జాప్యం వంటి అంశాలను అస్త్రాలుగా మార్చుకుంటోంది. ప్రజల పక్షాన నిలబడి పోరాడటం ద్వారా కోల్పోయిన ప్రజాధారణను మళ్ళీ పొందవచ్చని కేసీఆర్ గట్టిగా విశ్వసిస్తున్నారు. శాసనసభలో కూడా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేలా వ్యూహకర్తలతో కలిసి నిరంతర చర్చలు జరుపుతున్నారు. ఓ వైపు తెలంగాణ సెంటిమెంట్ తో పాటు ప్రజా సమస్యలను కూడా ఎక్కువగా తెరపైకి తెచ్చి పోరాడాలని భావిస్తున్నారు.బయటకు పెద్దగా కనిపించకపోయినా, ఎర్రవెల్లి ఫామ్ హౌస్ కేంద్రంగా కేసీఆర్ రాజకీయ చదరంగం నడుపుతున్నారు. ఎప్పుడు ఏ అడుగు వేయాలో తెలిసిన ఆయన, ప్రస్తుత రాజకీయ పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైనప్పుడు దాన్ని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారు. ఒకప్పుడు ఉద్యమ నేతగా పార్టీని ఎలా నిర్మించారో, ఇప్పుడు కూడా అదే పట్టుదలతో పునర్నిర్మాణ బాధ్యతలు చేపట్టారు.సరైన సమయం చూసి బీఆర్ఎస్ పార్టీ మొత్తాన్ని ఒక్క సారి రీయాక్టివేట్ చేస్తారని బీఆర్ఎస్ వర్గాలు భావిస్తున్నాయి. గోదావరి జలాల పేరుతో బహిరంగసభలతో దీన్నిప్రారంభించాలనుకున్నా.. మున్సిపల్ ఎన్నికల కారణంగా వాయిదా వేశారు.

# ముగ్గురు మంత్రులున్నా.... మెడికిల్ మాఫియా..



**ఖమ్మం, ఫిబ్రవరి26( వెలుతురు):**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గ్రానైట్ ఫ్యాక్టరీలు, హోటళ్లు, సినిమాలు, ప్రైవేటు కంపెనీలు, దుకాణాలు, ఇతర ఫ్యాక్టరీలు, ఇలా ఎన్నో ఉన్నాయి. ఇందులో ఎంతలేదన్నా.. కనీసం 2.5 లక్షల మంది వరకు చిరు ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తూంటారు. వీరందరూ ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ (ఈఎస్ఐ) కిందకే వస్తారు.ఉద్యోగులు, కార్మికుల కుటుంబసభ్యులతో కలిపితే సుమారు 10 లక్షల మందికి వైద్య సేవలు అందించాల్సిన ఈఎస్ఐ ఎందుకనో ఈ జిల్లాలో సరైన సేవలు అందించలేకపోతుంది. కేవలం ఒక్కటంటే ఒక్కటే డిస్పెన్సరీ (భద్రాచలం దగ్గర సారపాక)తో జిల్లా మొత్తానికి సేవలు అందుతున్నాయా అంటే పెదవి విరుపే సమాధానంగా కనపడుతోంది.పేరు గొప్ప.. ఊరు దిబ్బలా తయారయ్యింది ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిస్థితి. డిప్యూటీ సీఎంతోపాటు మొత్తం ముగ్గురు ముఖ్యమైన మంత్రులు ఉన్నప్పటికీ.. ఈఎస్ఐ సేవలు అందించడంలో మాత్రం అన్ని జిల్లాల కంటే వెనుకబడే ఉంటోంది. సుమారు 10 లక్షల మంది చిరుద్యోగులకు, కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు సేవలు అందించాల్సిన ఈఎస్ఐ డిస్పెన్సరీల ఏర్పాటు విషయంలో ముగ్గురు మంత్రులు ఏ మాత్రం దృష్టి సారించనట్టుగా కనపడటం లేదు.ఇందుకు ప్రధాన కారణం.. ఇక్కడ ఉన్న కార్మిక, చిరుద్యోగులు భారీగా ఉండటాన్ని పరిగణలోకి తీసుకున్న కేంద్ర ప్రభుత్వం (కార్మిక శాఖ) అదనంగా ఈఎస్ఐ డిస్పెన్సరీలను మంజూరు చేసినా.. వాటిని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేయడం లేదు. దీనితో చాలాకాలం వేచిచూసీ.. మంజూరు చేసిన డిస్పెన్సరీలను సైతం కేంద్రం రద్దు చేసింది. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం ఉన్న ముగ్గురు మంత్రులపై కార్మికులు, చిరుద్యోగులు భగ్గుమంటున్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న కార్మిక లోకాన్ని, చిరుద్యోగులను దృష్టిలో పెట్టుకుని కేంద్రం సుమారు దశాబ్దం క్రితం (2018కి ముందు) మూడు ఈఎస్ఐ డిస్పెన్సరీలను మంజూరు చేసింది. అయితే అప్పటి ప్రభుత్వాలు దీనిపై దృష్టి పెట్టకపోవడంతో ఆ మూడింటినీ కేంద్రం రద్దు చేసింది. 2018లో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 15 డిస్పెన్సరీల ఏర్పాటులో భాగంగా.. ముదిగొండలోనూ ఈఎస్ఐ డిస్పెన్సరీని కేంద్రం మంజూరు చేసింది.అయితే షరా మామూలుగా.. ఈ 15 డిస్పెన్సరీల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. స్థల సేకరణ, భవన నిర్మాణం, సిబ్బందిని నియామకం లాంటివి చేయకపోవడంతో.. ఈ డిస్పెన్సరీల ఏర్పాటు అటకెక్కింది. దీనిపై అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వానికి తాఖీదులు పంపించిన కేంద్రం..ఈ ఏడాది జనవరిలో సీరియస్‌గా వార్నింగ్ ఇచ్చింది. 15 రోజుల్లో డిస్పెన్సరీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలంటూ అల్టిమేటం ఇచ్చింది. అయినా.. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిలో మార్పు రాలేదు. దీనితో 2018లో మంజూరుచేసిన 15 డిస్పెన్సరీలను రద్దుచేస్తూ కేంద్రం ఆదేశాలు జారీచేసింది.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 15 డిస్పెన్సరీలను రద్దయ్యాయి. వాటిటో.. ఖమ్మం జిల్లాలోని ముదిగొండలోని డిస్పెన్సరీకూడా ఉండటంతో ఖమ్మంలోని కార్మికవర్గాలు మండిపడుతున్నాయి. హైదరాబాద్ నగరం తరువాత అత్యధిక మంది కార్మికులు, చిరుద్యోగులు ఉన్న పట్టణాల్లో ఖమ్మం కూడా ఉంది. ఈ నేపథ్యంలో గతంలోనే మూడు మంజూరైనా అప్పటి ప్రభుత్వాలు ఏర్పాటు చేయకపోవడం..తాజాగా ముదిగొండలోనూ ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటుపై జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులకే ఆసక్తి లేకపోవడాన్ని ఇక్కడ కార్మిక వర్గాలు ఎత్తిచూపుతున్నాయి. స్థల సేకరణ, భవన నిర్మాణం, ఉద్యోగులను కేటయిస్తే.. వేలాదిమంది కార్మికులు.. వారి కుటుంబ సభ్యులతో కలుపుకుంటే.. లక్షలాది మందికి విస్తృతమైన సేవలు అందించే సదుపాయాన్ని మంత్రులు పట్టించుకోకపోవడంపై సర్వత్రా అసంతృప్తి వ్యక్తమవుతోంది .ఎప్పుడో సారపాకలో ఏర్పాటుచేసిన ఒక డిస్పెన్సరీ ఉంది. అలాగే గతంలో కేంద్రం తీసుకున్న నిర్ణయం మేరకు బ్రాంచ్ ఆఫీసుగా పిలుచుకునే లోకల్ ఆఫీసు (ఖమ్మంలోని రాపర్తినగర్) మాత్రమే ఈఎస్ఐ పరిధిలో ఉన్నాయి. ఇందులోనూ డిస్పెన్సరీలో మాత్రమే వైద్యులు, సిబ్బంది, మందులు ఉంటాయి. ఇక లోకల్ ఆఫీసు (బ్రాంచ్ ఆఫీసు)లో ఎలాంటి వైద్య సేవలు అందవు.. మందులు అందుబాటులో ఉండవు.కొండొకచో.. వైద్యుడు వచ్చి చూసి వెళుతుంటారు. అంతకుమించి అక్కడ అందే వైద్య సేవలు ప్రత్యేకంగా ఏమీ ఉండవు. ఈ నేపథ్యంలోనే ఖమ్మం లాంటి చోట భారీగా ఉన్న కార్మికులు, చిరుద్యోగులను దృష్టిలో పెట్టుకుని కేంద్రం డిస్పెన్సరీలను మంజూరు చేసినా, రాష్ట్ర ప్రభుత్వం వైఖరితో అవికూడా రద్దు కావడంతో.. జిల్లా నాయకత్వంపై సర్వత్రా తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.డిస్పెన్సరీ ఏర్పాటు అనేది చిన్న అంశంగా బయటకు కనపడుతుందని, ఒకవేళ డిస్పెన్సరీని ఏర్పాటుచేస్తే.. ఖమ్మం జిల్లాలోని వేలాది మంది కార్మికులు, చిరుద్యోగులు, వారి కుటుంబాలతో కలిపి సుమారు 10 లక్షల మంది వరకు ప్రైవేటు ఆసుపత్రులకు దూరం అవుతారు. ఈఎస్ఐ డిస్పెన్సరీల్లో ఒక్క పైసా లేకుండా చికిత్సలు అందిస్తారు. ఒకవేళ వ్యాధి తీవ్రతను బట్టి.. హైదరాబాద్‌లోని ఈఎస్ఐ వైద్య కళాశాలకు, ఆసుపత్రికి రిఫర్ చేస్తారు.దీనివల్ల ప్రైవేటు ఆసుపత్రులకు వచ్చే రోగులు తగ్గిపోయి.. రూ. కోట్లు నష్టపోతామనే ఉద్దేశంతోనే మెడికల్ మాఫియా చాపకింద నీరులా ప్రభుత్వ పెద్దలను ప్రభావితం చేసి డిస్పెన్సరీని ఏర్పాటు చేయకుండా అడ్డుకుందని గట్టిగా అనుమానిస్తున్నారు. అయితే కార్మికులు, చిరుద్యోగుల దృష్టిలో.. ప్రస్తుతం ఏచిన్న వైద్య సేవలు అందాలన్నా.. ప్రైవేటు ఆసుపత్రులనే ఆశ్రయించాల్సి వస్తోంది. దీనికి రూ. వేలల్లో ఖర్చువుతోంది.అదే ఈఎస్ఐ డిస్పెన్సరీలను ఏర్పాటుచేస్తే.. పూర్తి ఉచితంగానే వైద్యసేవలు, మందులు, డ్రగ్స్ అందుతాయని వారంటున్నారు. ఈఎస్ఐ డిస్పెన్సరీల ద్వారా ఉచితంగా వచ్చే వైద్యసేవలు అందకుండా అడ్డుకున్న మెడికల్ మాఫియాపై, అచేతనంగా ఉన్న ముగ్గురు మంత్రులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. కార్మికులు, చిరుద్యోగులు భారీ సంఖ్యలో ఉండటంతో.. ఖమ్మం పట్టణంలో ప్రతి గ ల్లీకి ఒక ప్రైవేటు ఆసుపత్రి కనిపిస్తుంది. అలాగే జిల్లా వ్యాప్తంగాకూడా భారీగా ప్రైవేటు ఆసుపత్రులు ఎప్పుడూ రోగులతో కిటకిటలాడుతూ కనపడుతుంటాయి.




వాస్తవానికి ఇక్కడికి వచ్చేవారిలో 50 శాతం కంటే ఎక్కువ మంది రోగులు కార్మికులు, చిరుద్యోగులు, చిరువ్యాపారులు, వారి కుటుంబ సభ్యులే ఉంటారు. అంటే వీరందరూ ఈఎస్ఐ పరిధిలోకి వస్తారన్నమాట.తాజాగా ముదిగొండలో మంజూరుచేసిన డిస్పెన్సరీని కూడా రద్దు చేయడంతో.. ఈ ప్రభావం కార్మికులపైనే ఎక్కువగా పడుతుందని వారంటున్నారు. అయితే మంజూరైన డిస్పెన్సరీలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఏర్పాటు చేయలేకపోతుందనే అనుమానాలు వీరిని తొలుస్తున్నాయి. పరిస్థితి చూస్తే.. ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు అయితే.. ప్రైవేటు ఆసుపత్రులకు వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా తగ్గి..ప్రైవేటు ఆసుపత్రుల వ్యాపారం దెబ్బతింటుందని, ఈ నేపథ్యంలోనే మెడికల్ మాఫియా ప్రభుత్వ పెద్దలపై ఒత్తిడి తెచ్చి.. డిస్పెన్సరీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం విముఖత చూపించి ఉంటుందని కార్మిక వర్గాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. అందుకే ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ.. మంజూరైన డిస్పెన్సరీ ఏర్పాటుపై దృష్టి పెట్టలేదంటూ వాపోతున్నారు.

# అప్పుడు అన్న...ఇప్పుడు చెల్లి

**- స్కూల్‌లో గుండెపోటుతో బాలిక మృతి**

**జయపుర, ఫిబ్రవరి26( వెలుతురు):**

తొమ్మిదేళ్ల బాలిక స్కూల్‌లో ఆడుకుంటూ కార్డియాక్ అరెస్ట్‌తో కుప్పకూలి పోయింది. రాజస్థాన్‌లో ఈ విషాదకర ఘటన చోటు చేసుకుంది. కార్డియాక్ అరెస్ట్ కారణంగానే ఆ బాలిక చనిపోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. మరో విషాదకర విషయం ఏంటంటే.. ఆ బాలిక అన్న కూడా కొన్ని నెలల కిందట కార్డియాక్ అరెస్ట్ కారణంగానే ప్రాణాలు కోల్పోయాడు. రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాకు చెందిన రాజేంద్ర బపేడియా అనే వ్యక్తి తొమ్మిదేళ్ల కూతురు దివ్య స్థానికంగా ఉన్న ఓ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఐదో తరగతి చదువుతోంది. ఈనెల 23వ తేదీన ఎప్పటిలాగానే దివ్య స్కూల్‌కు వచ్చింది. ఉదయం ప్రేయర్ సమయానికి ముందు తోటి పిల్లలతో కలిసి స్కూల్ గ్రౌండ్‌లో ఆడుకుంది. ఆ సమయంలో ఉన్నట్టుండి దివ్య కుప్పకూలిపోయింది. పాఠశాల సిబ్బంది వెంటనే ఆ బాలికను హాస్పిటల్‌కు తరలించారు. హాస్పిటల్‌కు తీసుకెళ్లే సమయానికే ఆ బాలిక ప్రాణాలు కోల్పోయింది . బాలిక శరీరంపై ఎలాంటి గాయాలూ లేవు. దీంతో ఆ బాలిక కార్డియాక్ అరెస్ట్ కారణంగానే చనిపోయి ఉంటుందని వైద్యులు తెలిపారు. దివ్య అన్న అభిషేక్ కూడా కొన్ని నెలల కిందట ఇంట్లో ఆడుకుంటూ కుప్పకూలిపోయాడు. హాస్పిటల్‌కు తీసుకెళ్లే సరికే ప్రాణాలు కోల్పోయాడు. తాజాగా దివ్య కూడా అదే తరహాలో ప్రాణాలు కోల్పోయింది. నెలల వ్యవధిలోనే రాజేంద్ర కుటుంబం ఇద్దరు పిల్లలనూ కోల్పోవడం విషాదకరం.

# కల్తీపాల బాధితులకు మంత్రి దుర్గేశ్ పరామర్శ

**- అత్యవసర మందులతో చికిత్స అందిస్తున్నట్లు వెల్లడి**



**రాజమహేంద్రవరం, ఫిబ్రవరి26( వెలుతురు):**

రాజమహేంద్రవరంలో కల్తీ పాల ఘటనపై ఏపీ ప్రభుత్వం వేగంగా స్పందించింది. బాధితులను కాపాడేందుకు 'ఫోబి ఫిజల్' అనే ప్రత్యేక ఔషధాన్ని అత్యవసరంగా తెప్పించింది. ఈ ఘటనలో తీవ్ర అస్వస్థతకు గురై కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను మంత్రి కందుల దుర్గేష్ నేడు పరామర్శించారు. బాధితుల కుటుంబసభ్యులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలను స్వయంగా పర్యవేక్షించారు. పరామర్శ అనంతరం మంత్రి దుర్గేష్ మీడియాతో మాట్లాడుతూ వివరాలను వెల్లడించారు. ప్రస్తుతం కిమ్స్ ఆసుపత్రిలో 8మంది బాధితులు చికిత్స పొందుతున్నారని, వీరిలో నలుగురు బాధితులు ప్రస్తుతం వెంటిలేటర్‌పై ఉన్నారని తెలిపారు. వారి పరిస్థితి విషమంగా ఉందని మంత్రి వెల్లడించారు. బాధితులను కాపాడేందుకు 'ఫోబి ఫిజల్' అనే అత్యవసర మెడిసిన్‌ను ప్రభుత్వం ప్రత్యేకంగా తెప్పించిందని మంత్రి చెప్పారు. ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ రవిరాజు ఆధ్వర్యంలో ఈ ఇంజక్షన్లను బాధితులకు ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. చికిత్స సత్ఫలితాలను ఇస్తోందని, ఇప్పటికే కొంతమందిలో యూరిన్ అవుట్‌పుట్ ప్రారంభమవ్వడం సానుకూల పరిణామమని మంత్రి చెప్పారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే ఆహార కల్తీ రాయుళ్లకు మంత్రి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. 'ఆహార పదార్థాలను కల్తీ చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం. బాధ్యులపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాం' అని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. ప్రభుత్వం బాధితులందరికీ అండగా ఉంటుందని, మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

# మున్సిపాలిటీల్లో స్వచ్ఛ నీరు సరఫరా

**- డయేరియా ప్రబలకుండా ముందస్తు చర్యలు**

**- మున్సిపల్ కమిషనర్లకు ప్రభుత్వం ఆదేశాలు**

**అమరావతి, ఫిబ్రవరి26( వెలుతురు):**

మున్సిపాలిటీల్లో డయేరియా ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తల కోసం ఏపీ ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. కలుషితం కాని, సురక్షితమైన తాగునీరు ప్రజలకు అందించేలా మున్సిపల్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపాలిటీల్లో తాగునీరు కలుషితమైతే ఆయా మున్సిపల్ కమిషనర్లను ఉపేక్షించేది లేదంటూ హుకుం జారీ చేశారు. మంచినీటిని పర్యవేక్షించాలని అన్నారు. అన్ని మున్సిపాలిటీల్లో తాగునీటి పైపులైన్లు తనిఖీ చేయాలని కమిషనర్లకు దిశానిర్దేశం చేశారు. డ్రైనేజీల గుండా ఎక్కడైనా డ్రింకింగ్ వాటర్ పైప్‌లైన్లు వెళ్తున్నట్లయితే వెంటనే మార్చాలని సూచించారు. డ్రైనేజీల్లో నీరు నిలవకుండా వెంటనే చర్యలు చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు. తాగునీటిపై ఫిర్యాదులు, సీజనల్ వ్యాధులపై 24 గంటలు పని చేసేలా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరా, డ్రెయిన్ల క్లీనింగ్‌లో అశ్రద్ధ వహిస్తే మున్సిపల్ కమిషనర్లు క్షేత్రస్థాయి సిబ్బందిని బాధ్యులను చేస్తామని స్పష్టం చేశారు. వార్డు సెక్రటరీలు, శానిటేషన్ సెక్రటరీ క్షేత్రస్థాయి తనిఖీల్లో పాల్గొనాలని దిశానిర్దేశర చేశారు. తక్షణమే ఆదేశాలు అమలయ్యేలా చూడాలంటూ మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు.

# తెలుగు రాష్ట్రాల మధ్య తొలి హైటెక్ హైవే

**హైదరాబాద్, ఫిబ్రవరి26( వెలుతురు):**

తెలుగు రాష్ట్రాల మధ్య రాకపోకలు సాగించే వారికి గుడ్‌న్యూస్. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి విశాఖ వెళ్లే వాహనదారులు ఎగిరిగంతేసే వార్త. ఎందుకంటే త్వరలోనే మరో కొత్త హైవే అందుబాటులోకి రానుంది. ఖమ్మం-దేవరపల్లి మధ్య హైటెక్ హంగులతో నిర్మించిన హైవేను మే నెలలో ప్రారంభించేందుకు ఎన్‌హెచ్ఏఐ ఏర్పాట్లు చేస్తోంది. ఈ హైవే అందుబాటులోకి వస్తే హైదరాబాద్-విశాక 56 కి.మీ దూరం తగ్గనుంది.తెలంగాణ-ఏపీ మధ్య ప్రయాణాలు సాగించేవారికి గుడ్‌న్యూస్. త్వరలోనే మరో గ్రీన్‌ఫీల్డ్ హైవే అందుబాటులోకి రానుంది. ప్రస్తుతం హైదరాబాద్-విజయవాడ, హైదరాబాద్-శ్రీశైలం నేషనల్ హైవేలపై రాకపోకలు సాగిస్తున్నారు. ఈ హైవేలపై రద్దీ పెరగటంతో తెలుగు రాష్ట్రాలను కలుపుతూ మరో హైవేను నిర్మించారు. ఖమ్మం-ఏపీలోని దేవరపల్లి మధ్య నిర్మించిన మొదటి యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ హైవే త్వరలోనే వాహనదారులకు అందుబాటులోకి రానుంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో హైటెక్ హంగులతో నాలుగు వరుసలుగా ఈ రోడ్డు రెడీ అవుతోంది.తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం అనేక గ్రీన్‌ఫీల్డ్ నేషనల్ హైవేలు నిర్మాణంలో ఉన్నాయి. వీటిలో మొదటిదిగా.. తెలంగాణలోని ఖమ్మం నుంచి ఏపీలోని దేవరపల్లి వరకు 162.04 కి.మీ. పొడవున చేపట్టిన ఈ




రహదారికి ఎన్‌హెచ్ఏఐ తుదిమెరుగులు దిద్దుకుంటోంది. హైదరాబాద్ నగరం నుంచి విశాఖపట్నం వెళ్లాలంటే ప్రస్తుతం ఎన్‌హెచ్ 65పై సూర్యాపేట, విజయవాడల మీదుగా 676 కిలో మీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. ఈ కొత్త హైవే అందుబాటులోకి వస్తే 56 కి.మీ తగ్గనుంది. ఖమ్మం సమీపంలోని తల్లంపాడు నుంచి ఏపీలోని ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల మీదుగా దేవరపల్లి వరకు ఈ రోడ్డును నిర్మిస్తుండగా.. ఎన్‌హెచ్-365బీజీగా ఈ రహదారికి నంబరును కేటాయించారు.ఇక ఈ హైవే హైటెక్ హంగులతో రూపుదిద్దుకుంటోంది. సీసీ కెమెరాలు, సోలార్ ప్యానళ్లు, సమాచారాన్ని అందించే క్యూఆర్ కోడ్‌లు, అత్యాధునిక రవాణా నిర్వహణ వ్యవస్థ, ఎమర్జెన్సీ మీడియన్ ఓపెనింగ్స్ వంటివి ఏర్పాటు చేశారు. ప్రయాణించిన దూరానికే టోల్ వసూళ్లు చేయనున్నారు. పరిమిత సంఖ్యలో అంటే 19 చోట్ల మాత్రమే ఎంట్రీ, ఎగ్జిట్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. దానికి తోడు ప్రతి 50 కి.మీ రోడ్డుకు రెండు వైపులా దాదాపు 5 ఎకరాల్లో స్థలంలో వాహనదారులు సేదతీరేందుకు ప్రత్యేక స్థలం కేటాయించారు. ఇందులో హోటళ్లు, రెస్టారెంట్లు, టాయిలెట్స్, పెట్రోల్ బంకులు వంటి సౌకర్యాలు ఉంటాయి. హైవేపై ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ స్కాన్ చేయటం ద్వారా మీరున్న లోకేషన్, దగ్గర్లోనే పోలీస్ స్టేషన్లు, పెట్రోల్ బంకులు, హాస్పిటల్స్ వంటి సమాచారం తెలుసుకోవచ్చు.ఇప్పటి వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య యాక్సెస్ కంట్రోల్ గ్రీన్‌ఫీల్డ్ రహదారి ఒక్కటి కూడా లేదు. ఖమ్మం దేవరపల్లి హైవే అందుబాటులోకి వస్తే ఇదే మొదటిది అవుతుంది. ఈ రహదారిని ఈ ఏడాది మేలో ప్రారంభించడానికి ఎన్‌హెచ్ఏఐ ఏర్పాట్లు చేస్తోంది.

# ఎన్ సీఈఆర్టీ బుక్ పై సుప్రీం ఆగ్రహం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి26( వెలుతురు):**

ఎన్‌సీఈఆర్టీ 8వ తరగతి పాఠ్య పుస్తకంలో అవినీతి గురించి ఓ అంశం చేర్చింది. అయితే, న్యాయవ్యవస్థ గురించి గతంలో మాజీ సీజేఐ చేసిన వ్యాఖ్యలను ఉటంకించడం గమనార్హం. దీనిపై తీవ్ర దుమారం రేగుతోంది. అసలు రాజకీయాలే అవినీతిక కేరాఫ్ అడ్రస్ అని, అలాంటప్పుడు వాటి గురించి ఎందుకు పుస్తకంలో పేర్కొనలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశం సుప్రీంకోర్టు దృష్టికి రాగా.. సీజేఐ కూడా తీవ్రంగా స్పందించారు. ప్రతిష్ఠకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని ఆయన స్పష్టం చేశారు.ఎనిమిదో తరగతి సిలబస్‌లో న్యాయవ్యవస్థలో అవినీతి ' ఓ పాఠ్యాంశంగా ప్రవేశపెట్టడంపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. జాతీయ విద్య పరిశోధన శిక్షణ సంస్థ తీరుపై సుప్రీంకోర్టు మండిపడింది. ఇది అందర్నీ కలవరానికి గురిచేసిందని, న్యాయవ్యవస్థ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలను సహించబోమని తేల్చిచెప్పింది. న్యాయస్థానం ఏ సంస్థను, ఏ వ్యక్తిని కించపరచడానికి అనుమతించదని, ఈ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. కొన్ని రోజులు ఆగితే దీనిపై సుమోటోగా విచారణ చేపడతామని పేర్కొన్నారు. ఈ అంశాన్ని సుప్రీంకోర్టు దృష్టికి సీనియర్ న్యాయవాది, ఎంపీ కపిల్ సిబల్ తీసుకొచ్చారు. ఎన్సీఆర్టీ 8వ తరగతిలో న్యాయవ్యవస్థలో అవినీతి గురించి బోధిస్తోందని వివరించారు. ఈ నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం నుంచి స్పందన వచ్చింది.సుప్రీంకోర్టు స్పందన నేపథ్యంలో పాఠ్య



పుస్తకం నుంచి ఈ అంశాన్ని ఎన్సీఈఆర్టీ తొలగించనున్నట్టు ఉన్నతస్థాయి ప్రభుత్వ వర్గాలు బుధవారం వెల్లడించాయి. "దీనిని చేర్చి ఉండకూడదు.. అటువంటి అంశాలను హైలైట్ చేయడం సముచితం కాదు.. బదులుగా స్ఫూర్తిదాయకమైన విషయాలు పొందుపరిచి ఉండాల్సింది" కేంద్ర ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి.. న్యాయవ్యవస్థలో అవినీతి, దుష్ప్రవర్తన ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తాయని, ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ జులై 2025లో చేసిన వ్యాఖ్యలను పాఠ్యాంశంలో ప్రస్తావించారు. "ప్రజలకు విశ్వాసం కల్పించడానికి పారదర్శకత, జవాబుదారీతనం ప్రజాస్వామ్య ధర్మాలు" అని ఆయన అన్న వ్యాఖ్యలను పుస్తకంలో ఉటంకించారు. సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసిన కొద్దిసేపటికే ప్రభుత్వ వర్గాలు ఈ అంశంపై స్పందించాయి.'ఎన్సీఆర్టీ 8వ తరగతి పాఠ్య పుస్తకంలో న్యాయవ్యవస్థలో అవినీతి అనే అంశాన్ని పాఠంగా జోడించింది. మరి మంత్రులు, ప్రజా సేవకులు,దర్యాప్తు సంస్థలు సహా రాజకీయ నాయకులు భారీ అవినీతి సంగతి ఏంటి? వాటిని ఎందుకు పక్కనబెట్టాలి' అని కపిల్ సిబల్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. అయితే, కాగా, కొద్ది రోజుల కిందట 2016 నుంచి 2025 మధ్య సుప్రీంకోర్టు, హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తులపై సుప్రీంకోర్టుకు 7,520 ఫిర్యాదు అందినట్టు న్యాయశాఖ నివేదిక విడుదల చేయడం గమనార్హం. దీనిపై సీనియర్ అభిషేక్ మను సింఘ్వీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇతర రంగాల్లో అవినీతిని పక్కనబెట్టి కేవలం న్యాయవ్యవస్థనే వేలెత్తి చూపుతున్నారని మండిపడ్డారు.పాఠశాల స్థాయిలో విద్యలో పిల్లలకు విద్యావంతులను చేయాల్సింది పోయి ఇలాంటి సంక్లిష్టమై అంశాలను చేర్చడం ఏంటి? అని సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూత్రా ప్రశ్నించారు. ఎనిమిదో తరగతిలో, విద్యార్థులకు పాలనా విభాగాలు, వాటి విధులను పరిచయం చేయడమే ముఖ్య ఉద్దేశ్యం అని ఆయన అన్నారు.

# బాలీవుడ్ వర్సెస్ టాలీవుడ్

**హైదరాబాద్, ఫిబ్రవరి26( వెలుతురు):**

సినిమా ఇండస్ట్రీలో సక్సెస్ లను సాధించిన హీరోకి క్రేజ్ భారీ రేంజ్ లో మార్కెట్ ఉంటుంది. వాళ్ల నుంచి వచ్చిన సినిమాలను ప్రేక్షకులు అలరించడమే కాకుండా వాళ్ళు కనిపిస్తే చాలు వాళ్ళతో ఫోటోలు దిగడానికి కూడా ఎగబడిపోతుంటారు. ఇక ఇలాంటి క్రమంలోనే మన హీరోలు గత 10 సంవత్సరాల క్రితం వరకు తెలుగు సినిమాలకే పరిమితమయ్యారు. కానీ ఎప్పుడైతే బాహుబలి సినిమా వచ్చిందో అప్పటినుంచి పాన్ ఇండియా స్థాయిలో మన హీరోలు సినిమాలను చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు? ఇక ఇప్పటివరకు మన హీరోలు టాప్ లో ఉండాలనే ఆలోచిస్తున్నారు. కానీ బాలీవుడ్ హీరో అయిన రణ్వీర్ సింగ్ దూరంధర్ సినిమాతో సైతం 1000 కోట్ల మార్కెట్ ను దాటేశాడు. కాబట్టి బాలీవుడ్ హీరోలు మరోసారి ఊపందుకునే ప్రయత్నంలో ఉన్నారు. అలాంటి




సందర్భంలో వారిని తక్కువ అంచనా వేసి చూడకూడదు.మన ప్రయత్నంలో మనం ఉండాలి అలాగే వాళ్ళ కంటే బెటర్ సినిమాలను చేసి సూపర్ హిట్లను సాధించడానికి తీవ్రమైన కృషి చేయాలి. ఏ మాత్రం నిర్లక్ష్యం వహించిన కూడా మళ్లీ మన హీరోలు బీట్ చేసి వాళ్ళ ముందుకు దూసుకెళ్లే ప్రమాదం కూడా ఉంది?కాబట్టి ప్రతి విషయంలో మన వాళ్ళు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తే మంచిదని మరి కొంతమంది సినిమా మేధావులు సైతం మన హీరోలను, దర్శకులను హెచ్చరిస్తున్నారు.ఇక ఇలాంటి క్రమంలోనే వీళ్ళు ఎలాంటి సక్సెస్ ను సాధిస్తారు. తద్వారా వీళ్ళకంటూ ఒక ఐడెంటిటి క్రియేట్ అవుతుందా? లేదా అనేది తెలియాలంటే మాత్రం మరికొద్ది రోజులు వెయిట్ చేయాల్సిందే?ఖాన్ త్రయం పని అయిపోయినప్పటికి నెక్స్ట్ జనరేషన్ బాలీవుడ్ హీరోలందరు కూడా మంచి కాన్సెప్ట్ లను ఎంచుకొని సినిమాలు చేస్తున్నారు.కాబట్టి మన హీరోలు సైతం చాలా చాకచక్యంగా వ్యవహరిస్తూ కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలను చేస్తూ తెలుగు ఇండస్ట్రీ స్థాయిని పెంచాల్సిన పరిస్థితి అయితే ఏర్పడింది? ఇక ఏది ఏమైనా కూడా ఇండియాలో ఇప్పుడున్న స్టార్ డైరెక్టర్లందరు మన హీరోల వైపే మొగ్గుచూపుతున్నారు. మన వాళ్ళతో సినిమాలను చేస్తే వాళ్లకు కూడా గొప్ప పేరు వస్తుందని ఆలోచిస్తున్నారు


# బీఆర్ఎస్ వ్యూహాత్మక మౌనం

**హైదరాబాద్, ఫిబ్రవరి26( వెలుతురు):**

తెలంగాణ రాజకీయ ముఖచిత్రం ప్రస్తుతం ఆసక్తికరమైన మలుపు తిరుగుతోంది. కాంగ్రెస్, బీజేపీ మధ్య సాగుతున్న ప్రత్యక్ష పోరాటాలు ప్రజాక్షేత్రంలో హోరెత్తుతుంటే, ప్రధాన ప్రతిపక్షంగా ఉండాల్సిన బీఆర్ఎస్ వ్యూహాత్మక మౌనం పాటిస్తోందనే చర్చ జరుగుతోంది. రాష్ట్రంలో ప్రధాన పోటీ తమ మధ్యే అన్నట్లుగా కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు వీధి పోరాటాలకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. కామారెడ్డిలో మొదలైన నిరసన జ్వాలలు క్రమంగా రాష్ట్రమంతటా విస్తరించడం చూస్తుంటే.. ప్రజల్లో ఇతర ప్రత్యామ్నాయం లేదనే భావన కలిగించడం ఈ రెండు పార్టీల ఉమ్మడి ఎత్తుగడగా కనిపిస్తోంది. క్షేత్రస్థాయి సమస్యలపై ఈ రెండు పార్టీలు పరస్పరం విమర్శలు చేసుకుంటూ వార్తల్లో నిలుస్తుండటంతో రాజకీయం అంతా వారి చుట్టూనే తిరుగుతోంది.మరోవైపు బీఆర్ఎస్ అధినాయకత్వం ప్రస్తుతానికి కొంత వెనక్కి తగ్గినట్లు కనిపిస్తున్నా, అది ముందస్తు వ్యూహంలో భాగమేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు బీజేపీ వైపు మళ్లకుండా ఉండేందుకు, అధికార పక్షం వైఫల్యాలను ఎండగట్టే సరైన సమయం కోసం వేచి చూసే ధోరణిని గులాబీ దళం అనుసరిస్తోంది. కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, ప్రభుత్వ పథకాల అమలులో లోపాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడం ద్వారా మళ్ళీ రేసులోకి రావాలని ప్లాన్ చేస్తోంది.కేవలం మౌనంగా ఉంటే ఇతర పార్టీల దూకుడు పెరిగి తమ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని బీఆర్ఎస్ ద్వితీయ శ్రేణి నాయకత్వం ఆందోళన వ్యక్తం చేస్తోంది. దీనిని అధిగమించేందుకు త్వరలోనే పార్టీ అధిష్టానం నియోజకవర్గాల వారీగా భారీ బహిరంగ సభలు, పాదయాత్రలు లేదా ఇతర ఆందోళన కార్యక్రమాలకు రూపకల్పన చేసే అవకాశం ఉంది. కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్యాడర్‌ను ఉత్తేజితం చేసేలా కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు సమాచారంఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు బీఆర్ఎస్‌కు కొంత హెచ్చరికగా మారాయి. కాంగ్రెస్ తన పట్టును నిరూపించుకోగా, బీజేపీ కొన్ని పట్టణ ప్రాంతాల్లో పుంజుకుంది. ఈ ఫలితాల తర్వాత బీఆర్ఎస్ తన శైలిని మార్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. ఓటర్ల నాడిని పట్టుకోవడంలో ఎక్కడ విఫలమయ్యామనే అంశంపై ఇప్పటికే అంతర్గత సమీక్షలు ప్రారంభమయ్యాయి. స్థానిక నేతలను సమన్వయం చేసుకుంటూ ప్రజల్లోకి వెళ్లడమే తదుపరి లక్ష్యంగా కనిపిస్తోంది.బీఆర్ఎస్ మళ్లీ తన ప్రాభవాన్ని చాటుకోవాలంటే కేవలం విమర్శలకే పరిమితం కాకుండా, నిర్మాణాత్మక పోరాటాలు చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా నీళ్లు, నిధులు, నియామకాల అంశంపై మరోసారి గళం విప్పడం ద్వారా తెలంగాణ అస్తిత్వ కార్డును వాడే అవకాశం ఉంది. కాంగ్రెస్ వైఫల్యాలను, బీజేపీ రాజకీయాలను ఒకేసారి టార్గెట్ చేస్తూ తెలంగాణ రక్షించే పార్టీ అనే నినాదంతో ముందుకు వెళ్తేనే తిరిగి ఆ రెండు పార్టీలకు ధీటైన పోటీ ఇచ్చే అవకాశం ఉంటుంది.

# విజయం వెనుక రహస్యం...

**కరీంనగర్, ఫిబ్రవరి26( వెలుతురు):**



కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ విజయ పరంపర వెనుక ఒక బలమైన దైవ రహస్యం ఉంది. కరీంనగర్ కంచుకోటలో మహాశక్తి కొలువు తీర్చినా, భాగ్యనగర నడిబొడ్డున భాగ్యలక్ష్మి అమ్మవారి చెంత మోకరిల్లినా.. ఆయన వేసే ప్రతి అడుగు ఒక గెలుపు పిలుపుగా మారుతోంది. కార్పొరేటర్ స్థాయి నుండి నేడు కేంద్ర రాజకీయాల్లో చక్రం తిప్పే స్థాయి వరకు ఎదిగిన సంజయ్ ప్రస్థానంలో, 'భాగ్యలక్ష్మి అమ్మవారే' తన విజయలక్ష్మి అని ఆయన ప్రగాఢ నమ్మకం. వరుస విజయాలతో దూసుకుపోతున్న ఈ 'హిందూ హృదయ సామ్రాట్' సెంటిమెంట్ వెనుక ఉన్న ఆసక్తికరమైన ఆధ్యాత్మిక ప్రయాణంపై ప్రత్యేక కథనం..బండి సంజయ్ రాజకీయ ప్రయాణం కార్పొరేటర్ స్థాయి నుండి కేంద్ర మంత్రి వరకు ఎదిగింది అంటే, దానికి ఆయన పోరాట పటిమతో పాటు అమ్మవారిపై ఆయనకున్న అచంచలమైన విశ్వాసం కూడా ఒక కారణం.కార్పొరేటర్‌గా ఉన్న కాలంలోనే కరీంనగర్‌లో మహాశక్తి ఆలయ నిర్మాణానికి సంకల్పించడం ఆయన ఆధ్యాత్మిక చింతనకు నిదర్శనం. ఎంపీగా బాధ్యతలు చేపట్టాక ఆ సంకల్పాన్ని పూర్తి చేసి, ప్రతి ఏటా శక్తి మాల ధరించి అమ్మవారి సేవలో తరించడం ఆయనకు ఒక ఆనవాయితీగా మారింది.హైదరాబాద్‌లోని చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారు బండి సంజయ్ పాలిట విజయలక్ష్మిగా నిలిచారు.ఎన్నికల ప్రచారం ప్రారంభించే ముందు అమ్మవారిని దర్శించుకోవడం. కీలకమైన రాజకీయ నిర్ణయాలు లేదా పోరాటాల సమయంలో ఉదాహరణకు జీహెచ్ఎంసీ ఎన్నికలు, ప్రజా సంగ్రామ యాత్ర భాగ్యలక్ష్మి ఆలయం నుండే అడుగులు వేశాడు. వరుస విజయాలు రెండు సార్లు ఎంపీగా, జీహెచ్ఎంసీలో పార్టీ బలోపేతం ఈ నమ్మకాన్ని మరింత బలపరిచాయి.తెలంగాణలో బీజేపీ అధికారం చేపడితే భాగ్యలక్ష్మి ఆలయాన్ని స్వర్ణ దేవాలయంగా తీర్చిదిద్దుతామన్న ఆయన ప్రకటన కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. హిందూ ధర్మ పరిరక్షణలో భాగంగా ఈ ఆలయ అభివృద్ధిని ఆయన ఒక ప్రతిష్టాత్మక అంశంగా భావిస్తున్నారు.ఇటీవల కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ సాధించిన విజయం ఆయన నాయకత్వానికి మరో నిదర్శనం. గెలుపు అనంతరం మేయర్, డిప్యూటీ మేయర్ మరియు కౌన్సిలర్లతో కలిసి భాగ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకోవడం ద్వారా, తన విజయాలన్నీ అమ్మవారికే అంకితమని ఆయన మరోసారి చాటిచెప్పారు.రాజకీయాల్లో వ్యూహాలు ఎంత ముఖ్యమో, దైవబలం కూడా అంతే అవసరమని నమ్మే నాయకుల్లో బండి సంజయ్ ముందు వరుసలో ఉంటారు. భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో ఆయన మరిన్ని విజయాలు అందుకోవాలని ఆశిద్దాం.

# టాక్సిక్ కోసం యష్ క్రేజీ మేకోవర్..



పాన్ ఇండియా స్టార్, అందులోనూ రాకింగ్ స్టార్ యష్ అనగానే.. ఆ పొడవాటి జుట్టు, గుబురు గడ్డం, ఊరమాస్ లుక్ టక్కున కళ్లముందు మెదులుతాయి. కేజీఎఫ్ సిరీస్ నుంచి దాదాపు ఎన్నో ఏళ్లుగా అదే లుక్ మైంటైన్ చేసిన యష్.. ఎట్టకేలకు ఆ ఐకానిక్ స్టైల్‌కి ఎండ్ కార్డ్ వేశాడు. గీతూ మోహన్‌దాస్ డైరెక్షన్‌లో వస్తున్న తన అప్‌కమింగ్ మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్-అప్స్' కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు. జుట్టు, గడ్డం ట్రిమ్ చేయించుకుంటూ న్యూ లుక్‌లోకి మారుతున్న ఓ మేకింగ్ వీడియోను తాజాగా రిలీజ్ చేయగా.. ఇప్పుడది సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అందులో తన భార్య రాధికా పండిట్ యష్ గడ్డాన్ని పట్టుకుని.. "ఫైనల్లీ.. ఈ గడ్డానికి, జుట్టుకి విముక్తి దొరికింది" అంటూ ఎమోషనల్ అవ్వడం ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటోంది. యష్ క్లీన్ షేవ్ లుక్ బయటకు రావడంతో.. ఈ సినిమాలో అతడు డబుల్ రోల్ చేస్తున్నాడనే ప్రచారానికి ఆజ్యం పోసినట్టైంది. రీసెంట్‌గా ఫిబ్రవరి 21న విడుదలైన పోస్టర్‌లో యష్ 'టికెట్' అనే కుర్రాడి పాత్రలో కనిపించాడు. ఈ మేకోవర్ వీడియో ఆ క్యారెక్టర్ కోసమే. అంతకుముందు జనవరి 8న తన బర్త్‌డే రోజున 'రాయ' అనే మరో లుక్‌ను రిలీజ్ చేశాడు. దీంతో సినిమాలో యష్ రెండు డిఫరెంట్ రోల్స్ ప్లే చేస్తున్నట్లు దాదాపు క్లారిటీ వచ్చేసింది. ఇదంతా ఒకెత్తయితే.. టీజర్‌లో కొన్ని సెకన్ల పాటు కనిపించిన ఓ మిస్టరీ 'జోకర్' క్యారెక్టర్ మరో ఎత్తు. ఆ క్లౌన్ మేకప్‌లో ఉన్నది యష్ మూడో అవతారమా? లేక కథను మలుపుతిప్పే ఏదైనా సింబాలిక్ క్యారెక్టరా? అంటూ ఫ్యాన్స్ బాగా చర్చించుకుంటున్నారు. సినిమా రిలీజ్ అయ్యేలోపు ఈ పజిల్‌ను సాల్వ్ చేసే పనిలో పడ్డారు నెటిజన్లు. ఈ పీరియడ్ గ్యాంగ్‌స్టర్ డ్రామాలో భారీ తారాగణమే ఉంది. రుక్మిణి వసంత్ (మెలిస్సా), నయనతార (గంగ), కియారా అద్వానీ (నాడియా), హుమా ఖురేషీ (ఎలిజబెత్), తారా సుతారియా (రెబెక్కా) లాంటి స్టార్స్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, యశ్ హోమ్ బ్యానర్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో ఒకేసారి షూట్ చేయడం విశేషం. రాజీవ్ రవి సినిమాటోగ్రఫీ అందిస్తుండగా.. రవి బస్రూర్, విశాల్ మిశ్రా, తనిష్క్ బాగ్చీ మ్యూజిక్ ఇస్తున్నారు. ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్‌గా పనిచేస్తున్నాడు. ముఖ్యంగా హాలీవుడ్ స్టంట్ మాస్టర్ జేజే పెర్రీ యాక్షన్ సీక్వెన్స్ డిజైన్ చేయడం సినిమాపై క్యూరియాసిటీని పెంచుతోంది.


# ఒక్కటైన విజయ్ దేవరకొండ- రష్మిక మందన్న

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న (విరోష్) పెళ్లి వేడుకలు రాజస్థాన్ ఉదయపూర్‌లోని ITC మెమెంటోస్ (ఎకాయా ఉదయపూర్) హోటల్‌లో ఘనంగా జరుగుతున్నాయి. సరిగ్గా ఉదయం 10 గంటల 10 నిమిషాలకు రష్మిక మెడలో విజయ్ దేవరకొండ మూడు ముళ్లు వేసినట్లు సమాచారం. అతికొద్ది మంది అతిథుల సమక్షంలో మేళ తాళాల నడుమ ఈ వేడుక అట్టహాసంగా జరిగిందని తెలుస్తోంది. ఉదయపూర్ ప్యాలెస్ వేదికగా అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యులు సమక్షంలో వేదమంత్రాల సాక్షిగా విజయ్ దేవరకొండ - రష్మిక మందన్న ఏడడుగుల బంధంలోకి అడుగు పెట్టారు. దాదాపు 8 సంవత్సరాలుగా డేటింగ్ చేస్తున్న ఈ జంట ఎట్టకేలకు వైవాహిక బంధంలోకి అడుగుపెట్టి అభిమానులను ఖుషీ చేశారు. విజయ్ దేవరకొండ- రష్మిక మందన్న వివాహ బంధంతో ఒక్కటి కావడంతో పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అటు విజయ్ ఫ్యాన్స్, ఇటు రష్మిక ఫ్యాన్స్ ఖుషీ ఖుషీ అవుతూ ఫుల్లుగా ఎంజాయ్ చేస్తున్నారు.




# పర్సనల్ లైఫ్‌లోనూ కియారా సక్సెస్

సినిమా ఇండస్ట్రీలో కొంతమంది హీరోయిన్లు సక్సెస్ ట్రాక్ కంటిన్యూ చేస్తూ పర్సనల్ లైఫ్‌ను కూడా ఎంతో ఎంజాయ్ చేస్తుంటారు. అలా ప్రొఫెషనల్, పర్సనల్ కెరీర్‌లో ఏ లోటూ లేకుండా ఆడియన్స్‌ని ఎంటర్‌టైన్ చేస్తున్న హీరోయిన్ కియారా అద్వానీ). అందంతో పాటు యాక్టింగ్ టాలెంట్‌తో ప్రేక్షకులకు అట్రాక్ట్ చేసే ఈ నటి ప్రస్తుతం బాలీవుడ్ బిజీ భామల్లో ఒకరిగా మారిపోయింది. హిందీతో పాటు తెలుగులోనూ సినిమాలు చేస్తున్న కియారా.. ఒక పక్క సినిమాలు, యాడ్స్ చేస్తూనే మరోవైపు లగ్జరీ లైఫ్ ఎంజాయ్ చేస్తోంది. రామ్‌చరణ్ హీరోగా నటించిన 'వినయ విధేయ రామ', గేమ్ ఛేంజర్ సినిమాలతో పాటు మహేశ్ బాబుతో 'భరత్ అనే నేను'లో నటించి తెలుగు ఆడియన్స్‌ని కియారా అద్వానీ దగ్గరైంది. అందంతో పాటు యాక్టింగ్ టాలెంట్ ఆమె సొంతం. 1992, జులై 31న ముంబైలో కియారా జన్మించింది. ఈ బ్యూటీ అసలు పేరు అలియా అద్వానీ. తండ్రి జగదీప్ అద్వానీ బిజినెస్‌మ్యాన్ కాగా, తల్లి జెనీవీవ్ జాఫ్రీ టీచర్. కియారా ముంబైలోని కేథడ్రల్, జాన్ కానన్ స్కూల్‌లో స్కూలింగ్, తర్వాత జై హింద్ కాలేజీలో మాస్ కమ్యూనికేషన్ డిగ్రీ కంప్లీట్ చేసింది. అయితే ఆమె బంధువులు సినీ ఇండస్ట్రీలో ఉండటంతో చిన్నప్పటి నుంచే బాలీవుడ్ గ్లోరీ, గ్లామర్‌కి అట్రాక్ట్ అయ్యింది. కియారా 2014లో 'ఫగ్లీ' మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత 2016లో వచ్చిన స్పోర్ట్స్ బయోపిక్ 'ఎం.ఎస్ ధోనీ : ది అన్‌టోల్డ్ స్టోరీ'లో ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేసి సక్సెస్ ట్రాక్‌లోకి వచ్చింది. లస్ట్ స్టోరీస్‌లో (2018) పోషించిన అన్ సాటిస్‌ఫైడ్ లైఫ్ పార్ట్‌నర్ క్యారెక్టర్‌తో తనలోని టాలెంట్‌ని బయటపెట్టింది. ఇక షాహిద్ కపూర్‌తో కలిసి సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించిన 'కబీర్ సింగ్'లో ప్రీతి క్యారెక్టర్ హైలెట్. గుడ్ న్యూజ్, షేర్షా, భూల్ భూలైయా 2, జగ్ జగ్ జీయో, సత్యప్రేమ్ కి కథ వంటి మరెన్నో చిత్రాలు చేసింది. డాన్ 3, టాక్సిక్ మూవీల్లోనూ నటిస్తోంది. కియారా కాంటెంపరరీ లైఫ్‌స్టైల్ తన క్యారెక్టర్‌ని రిఫ్లెక్ట్ చేస్తుంది. ఆమె బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాను లవ్ మ్యారేజ్ చేసుకుంది. షేర్షా సినిమా షూటింగ్ టైమ్‌లో వీరి మధ్య ప్రేమ చిగురించింది. ఇప్పుడు వీరిద్దరికి కుమార్తె పుట్టింది. ప్రస్తుతం కియారా ఫ్యామిలీ బాంద్రాలో నివసిస్తోంది. ఈమె తన పర్సనల్ లైఫ్ అప్‌డేట్స్‌ని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటుంది.



# ఇంతవరకూ ఒక్క హిట్టు పడలేదు

ఎవరు ఏ రంగాన్ని ఎంచుకున్నప్పటికీ, అందులో రాణించాలంటే ప్రతిభ ఉండాలి. టాలెంట్ ఒక్కటి ఉంటే సరిపోతుందా అంటే, కొంచెం అదృష్టం కూడా ఉండాలనుకోండి అనే సమాధానం వస్తుంది. అదృష్టం అనే విషయంలో ఎవరి అభిప్రాయాలు వాళ్లకి ఉంటాయి. కాకపోతే అదృష్టం అనే దాని గురించి అప్పుడప్పుడు నమ్మవలసి వస్తుంటుంది. అందుకు కారణాలు .. కళ్లముందు కనిపించేవే అని చెప్పాల్సి ఉంటుంది. ఆశించినస్థాయిలో గుర్తింపు రానప్పుడు .. విజయాలు అందనప్పుడు .. అదృష్టం లేదని చెప్పుకుంటూ ఉంటారు. అలాంటి అదృష్టాన్ని వెతికి పట్టుకునే పనిలో ఉంటారు. ప్రస్తుతం భాగ్యశ్రీ బోర్సే అదే పనిలో ఉందని అంటున్నారు. ఇప్పుడున్న కథానాయికలలో గ్లామరస్ బ్యూటీ ఎవరంటే కుర్రకారు ఠకీమని చెప్పే మాట భాగ్యశ్రీ బోర్సే. తుమ్మెదల్లాంటి కళ్లతో మనసులు దోచే ఈ సుందరికి ఇంతవరకూ హిట్టు పడలేదు. ఆమె అభిమానులు బెంగపెట్టుకోవడంలోని అసలు కారణం ఇదే. ఈ నేపథ్యంలో ఆమె అఖిల్ సరసన నాయికగా 'లెనిన్' సినిమా చేస్తోంది. మురళీ కిశోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను, అన్నపూర్ణ - సితార సంయుక్తంగా నిర్మిస్తున్నారు. 'మే'లో ఈ సినిమాను విడుదల చేసే ఆలోచనలో ఉన్నారు. తమన్ సంగీతాన్ని సమకూర్చిన ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. భాగ్యశ్రీ గ్లామర్ ఈ సినిమాకి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలుస్తుందని అంటున్నారు. ఈ సినిమాతోనైనా ఆమెకి అదృష్టం కలిసొస్తుందేమో చూడాలి మరి.



# హుక్ స్టెప్ ను కాపీ చేశారా?



నేచురల్ స్టార్ నాని హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ ప్యారడైజ్. ఈ సినిమా కోసం అభిమానులు ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న డైరెక్టర్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఇందులో నాని సరికొత్త పాత్రలో కనిపించనున్నారు. దీంతో ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ పై భారీ బజ్ నెలకొంది. నాని ఈ సినిమాలో డిఫరెంట్ లుక్ తో పాటు యాక్షన్ మోడ్ లో కనిపించనున్నాడు. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. తాజాగా ప్యారడైజ్ సినిమా నుంచి ఆయా షేర్ అనే సాంగ్ ను విడుదల చేశారు. అనిరుధ్ ఈ సినిమాకు సంగీతం అందించారు. నాని పుట్టిన రోజు సందర్భంగా ఈ సాంగ్ ని విడుదల చేశారు. విడుదలైన కొన్ని గంటల్లోనే ఈ సాంగ్ సోషల్ మీడియాలో దుమ్మురేపింది. ఎక్కడ చూసిన ఈ సాంగే వినిపిస్తుంది. అలాగే ఈ సాంగ్ లోని హుక్ స్టెప్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. నాని ఈ సాంగ్ లో డాన్స్ అదరగొట్టాడు. ముఖ్యంగా హుక్ స్టెప్ అందరిని విశేషంగా ఆకట్టుకుంది. అయితే ఈ సాంగ్ హుక్ స్టెప్ ను కాపీ చేశారంటూ సోషల్ మీడియాలో కొన్ని మీమ్స్ వైరల్ అవుతున్నాయి. తాజాగా ఓ యూట్యూబర్ మాత్రం ఇందులో నాని వేసిన హుక్ స్టెప్ నాదే అని, కాపీ కొట్టేశారని అంటున్నాడు. బాబా జాక్సన్ పేరుతో ఉన్న ఓ ఇన్ఫ్లుయెన్సర్ సోషల్ మీడియాలో డాన్స్ వీడియోలతో పాపులర్ అయ్యాడు. డిఫరెంట్ డాన్స్ మూవీస్ తో మంచి ఫాలోయింగ్ సొంతం చేసుకున్నాడు. గతంలో ఓ ఫారెనర్ తో కలిసి ఈ డాన్స్ స్టెప్ వేశాడు. అదే స్టెప్ ను ఇప్పుడు నాని ప్యారడైజ్ సినిమాలో కాపీ చేశారని అంటున్నారు. కొంతమంది నెటిజన్స్ ఆ రెండు వీడియోలను పక్కపక్కన పెట్టి ఒరిజినల్, కాపీ అంటూ పోస్ట్ లు పెడుతున్నారు.


# అందం, అభినయంతో మెస్మరైజ్ చేసింది

రీసెంట్ డేస్ లో కొంతమంది హీరోయిన్స్ ఓవర్ నైట్ లో స్టార్ డమ్ సొంతం చేసుకుంటున్నారు. ఒకే ఒక్క సినిమాతో పాపులర్ అవుతున్నారు. ఇప్పటికే మన దగ్గర యంగ్ బ్యూటీస్ చాలా మంది. ఒకొక్క సినిమాకు ఒకొక్క హీరోయిన్ పరిచయం అవుతుంది. అయితే ఓ ముద్దుగుమ్మ మాత్రం ఇండస్ట్రీలో నాయా రికార్డ్ క్రియేట్ చేసింది. కేవలం 22ఏళ్ల ఆ ముద్దుగుమ్మ ఇండస్ట్రీని షేక్ చేసింది. ఆమె అందానికి, నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. ఆమె తొలి సినిమానే వందలకోట్ల కలెక్షన్స్ రాబట్టింది. స్టార్ హీరోలు కూడా ఆమె నటనకు, అందానికి ఫ్లాట్ అయ్యారు. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? ఇటీవలే బాక్సాఫీస్ వద్ద ఓ సినిమా సంచలనం సృష్టిస్తుంది. ఆ సినిమాతో 22 ఏళ్ల హీరోయిన్ రికార్డ్స్ తిరగరాస్తుంది. ప్రస్తుతం బాలీవుడ్ ఇండస్ట్రీలో మారుమోగుతున్న పేరు అనీత్ పద్ద. వయసు 22 సంవత్సరాలు. పంజాబ్ లోని అమృత్ సర్ లో జన్మించిన ఈ వయ్యారి.. మోహిత్ సూరి దర్శకత్వం వహించిన సయ్యారా సినిమాతో కథానాయికగా సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించింది. జూలై 18న విడుదలైన ఈ సినిమా రూ. 570 కోట్లకు పైగా వసూలు చేసింది. ఈ సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది అనీత్ పద్ద. అందం, అభినయంతో మెస్మరైజ్ చేసింది. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరు ఈ అమ్మడు గురించి తెలుసుకోవడానికి ట్రై చేశారు. అనీత్ పద్ద.. ఢిల్లీ విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేషన్ చేస్తుందట. నటనపై ఆసక్తితో మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది అనీత్ పద్ద. ఇప్పటికే పలు యాడ్స్ చేసింది. ఇక సయ్యారా సినిమాతో కథానాయికగా వెండితెరకు పరిచయమైంది. ఫస్ట్ మూవీతోనే ఊహించని విజయాన్ని ఖాతాలో వేసుకున్న ఈ సుందరి.. ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. సయ్యారా సినిమాపై చాలా మంది సెలబ్రెటీలు, స్టార్ హీరోలు కూడా ప్రశంసలు కురిపించారు. హీరోహీరోయిన్స్ పై పొగడ్తలు కురిపించారు.



# ప్రైవేట్ విద్యుత్ బస్సులకు ఆర్టీసీ డిపోలు

- ఆర్టీసికి ప్రయోజకరం కాదన్న లెఫ్ట్
- పునరాలోచన చేయాలని సిపిఎం లేఖ



**అమరావతి, ఫిబ్రవరి26( వెలుతురు):**
ప్రయివేటు విద్యుత్ బస్సులకు ఆర్‌టిసి డిపోలను అప్పగించడాన్ని ఆపాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు. పిఎంఇ పేరుతో ప్రయివేటు విద్యుత్ బస్సులను పూణెళికు చెందిన పినాకల్ కంపెనీ నిర్వహిస్తున్నట్లు, దానికోసం 11 డిపోలకు చెందిన 12 స్థలాలను వారికి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పత్రికల్లో వార్తలు రావడం ఆందోళనకరమని తెలిపారు. పిఎం ఇ-బస్సు సేవ పథకంలో గ్రాస్ కాస్ట్ కాంట్రాక్టు పద్ధతిలో ప్రయివేటు సంస్థల ద్వారా బస్సులు నిర్వహించే పద్ధతి అటు ఆర్‌టిసికి, ఇటు ప్రజలకు ప్రయోజనం కాదని పేర్కొన్నారు. విజయవాడలోని విద్యాధరపురం, గుంటూరు-2, నెల్లూరు-2, తిరుపతిలో మంగళం డిపోలను పూర్తిగా, మరో ఎనిమిది డిపోలను పాక్షికంగా ప్రయివేటు వారికి ఇవ్వాలని ఆర్‌టిసి ఉత్తర్వులివ్వడం, మనుగడకు, ప్రజల ప్రయోజనాలకు నష్టకరమని పేర్కొన్నారు. మరికొన్ని సిఎన్‌జి బస్సులనూ నడపనున్నట్లు వార్తలొస్తున్నాయని, ఈ కొత్త విధానంపై కార్మిక సంఘాలతో, నిపుణులతో చర్చించడంతో పాటు, ఇతర రాష్టాల్లో అమలుతీరుపై సమగ్రంగా అధ్యయనం చేసిన తర్వాతనే తుది నిర్ణయం తీసుకోవాలని కోరారు. విద్యుత్ బస్సులను నడపాల్సి వస్తే దశలవారీ ఆర్‌టిసి సంస్థ ద్వారానే నడపాలని, అందుకు అనుగుణంగా ప్రభుత్వ నిర్ణయం వుండాలని తెలిపారు. విద్యుత్ బస్సుల పేరుతో ప్రయివేటు కన్సార్టియంలకు రూ.కోట్లు విలువ చేసే డిపోలు, స్థలాలను ఇచ్చేసే ప్రతిపాదనలు అంతిమంగా ఆర్‌టిసికి, ప్రజల ప్రయోజనాలకు నష్టం కలుగజేస్తాయని వివరించారు. స్త్రీ శక్తి పథకం అమలు వల్ల ప్రయాణికుల రద్దీ పెరిగిందని, సిబ్బందిపై పని ఒత్తిడి పెరిగిందని తెలిపారు. డిమాండ్‌కు అనుగుణంగా 4 వేల బస్సులు, 11 వేల మంది ఉద్యోగుల అవసరం వుందని కార్మిక సంఘాలు చెబుతున్నాయని, డిపోలను విస్తరించి రవాణా సౌకర్యాలను మరింత పెంచాల్సి వుందని పేర్కొన్నారు. డిపోల ప్రయివేటీకరణను ఉపసంహరించుకుని, రద్దీకి అనుగుణంగా బస్సులను, సిబ్బందిని నియమించాలని శ్రీనివాసరావు కోరారు.

# అసైన్డ్ భూముల చట్టసవరణకు అసెంబ్లీ ఆమోదం

- సౌర విద్యుత్ సంస్థలకు లీజుకు ఇచ్చేలా చట్టం
- రాష్ట్రంలో 10వేల మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టుల లక్ష్యం



**అమరావతి,ఫిబ్రవరి26( వెలుతురు):**
ఏపీ శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో అసైన్డ్ భూముల చట్ట సవరణ బిల్లును రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రవేశపెట్టారు. ఈ బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ.. అసైన్డ్ భూములను సౌర విద్యుత్ సంస్థలకు లీజుకు ఇచ్చేలా చట్టసవరణ చేశామని.. హరిత ఇంధన సంస్థలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. కర్బన ఉద్గారాలు సున్నాకు తీసుకురావటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 10వేల మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటవుతున్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టుల ద్వారా 7 లక్షల 50 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని అంచనా వేస్తున్నామన్నారు. గతంలో ఇలాంటి ప్రాజెక్టులకు అసైన్డ్ భూములు తీసుకోవడం సాధ్యమయ్యేది కాదని, చట్ట సవరణ ద్వారా అసైన్డ్ భూములు లీజుకు ఇచ్చే వెసులుబాటు కలుగుతోందని మంత్రి తెలిపారు. తద్వారా అసైన్డ్ భూముల యజమానులకు అ÷-దదె రూపంలో ఆదాయం వస్తుందన్నారు. రెండేళ్లకు ఒకసారి లీజు మొత్తాన్ని పెంచేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇప్పటి వరకు వివిధ ప్రభుత్వాలు కలిపి 35 లక్షల ఎకరాల భూములను అసైన్డ్ చేశాయని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. అసైన్డ్ భూములు చాలా చోట్ల చేతులు మారాయని.. పేదల నుంచి భూములు తీసుకున్నవారు లబ్ది పొందుతున్నారని తెలిపారు. అసలు లబ్దిదారులకే లీజు డబ్బు అందేలా చూడాలని సూచించారు. కొన్ని చోట్ల అసైన్డ్ భూముల్లో పండ్ల తోటలు సాగు చేస్తున్నారని, అలాంటి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వైసీపీ హయాంలో భూముల ఫ్రీ-హోల్డ్‌లో కుంభకోణం జరిగిందని, దీనిపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

# ది కేరళ స్టోరీ విడుదలకు బ్రేక్

- సెన్సార్ బోర్డును తప్పపట్టిన హైకోర్టు




**తిరువనంతపురం,ఫిబ్రవరి26( వెలుతురు):**
సరిగ్గా విడుదలకు ఒక్కరోజు ముందు 'ది కేరళ స్టోరీ2' మూవీకి న్యాయపరంగా ఎదురుదెబ్బ తగిలింది. సినిమా ప్రచార చిత్రంలో కేరళను తప్పుగా చూపించారని, మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసే అంశాలు ఉన్నాయని సామాజిక మాధ్యమాల వేదికగా చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సినిమా విడుదలపై స్టే విధించాలని, సెన్సార్ సర్టిఫికేషన్ రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై గురువారం రాష్ట్ర హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) తీరును హైకోర్టు తప్పుపట్టింది. సినిమా పునః పరిశీలించాల్సిందిగా జస్టిస్ కురియన్ థామస్ సీబీఎఫ్‌సీకి సూచించారు. అప్పటివరకూ సినిమా విడుదలపై స్టే విధిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. 2023లో వివాదాల నడుమ విడుదలైన 'ది కేరళ స్టోరీ'కి సీక్వెల్‌గా ఈ సినిమా రూపొందింది. దీనికి కామాఖ్యా నారాయణ్ సింగ్ దర్శకత్వం వహించగా విపుల్ అమృత్‌లాల్ షా నిర్మించారు. ఉల్కా గుప్తా, అదితి భాటియా, ఐశ్వర్య ఓజా నటించారు. ప్రేమ మాయలో పడి కొందరు అమ్మాయిలు.. కన్నవాళ్లను ఎదురించి తమ ప్రియుడితోనే జీవితం అనుకుని దూరమవుతుంటారు. కానీ రోజులు గడుస్తున్నకొద్దీ ఆ ప్రేమే ఓ పెద్ద మోసమని తెలుసుకున్నాక దిక్కుతోచని పరిస్థితుల మధ్య ఎవరికీ చెప్పుకోలేని హింసని భరిస్తుంటారు. అలాంటి నిజజీవిత కథాంశంతో 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్' రూపొందింది. ఫిబ్రవరి 27న ఈ మూవీని విడుదల చేస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. కేరళ హైకోర్టు ఉత్తర్వులతో ప్రస్తుతం వాయిదా పడింది.

# గ్రామ సచివాలయాలు..వార్డుల మార్పు

- పంచాయితీరాజ్ చట్టసవరణకు అసెంబ్లీ ఆమోదం
- స్వర్ణగ్రామం, స్వర్ణవార్డులుగా ఇక పిలుపు

**అమరావతి,ఫిబ్రవరి26( వెలుతురు):**
ఏపీ శాసనసభలో గ్రామ, వార్డు సచివాలయాల చట్ట సవరణ బిల్లుకు ఆమోదం లభించింది. ఈ బిల్లు ద్వారా రాష్ట్రంలోని గ్రామ, వార్డు సచివాలయాలను ఇకపై స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డులుగా పిలుస్తారు. గురువారం మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ఈ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యంతో పనిచేస్తోందని, ఈ విజన్‌కు అనుగుణంగా సచివాలయాల విధుల్లో మార్పులు చేశామని మంత్రి వివరించారు. అందుకు తగినట్లుగా సచివాలయాల పేర్లను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డులుగా మారుస్తూ చట్ట సవరణను ప్రతిపాదించినట్లు తెలిపారు. దీనిపై ఈ ఏడాది జనవరిలో గవర్నర్ గెజిట్ ద్వారా ఆర్డినెన్స్ జారీ చేశారన్నారు మంత్రి.



సచివాలయాలు చాలా చోట్ల అ÷-దదె భవనాల్లో నడుస్తున్నాయని, ప్రభుత్వ భవనాలున్న చోటికి వాటిని మారుస్తున్నామని మంత్రి తెలిపారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సిబ్బందికి పదోన్నతులు కల్పిస్తామని, అన్ని విభాగాల్లో సిబ్బందికి పదోన్నతులు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వెల్లడించారు. జిల్లా స్థాయిలో జాయింట్ కలెక్టర్ స్థాయి అధికారిని గవర్నింగ్ బాడీగా నియమించామని మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. ÷ాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ.. వికసిత్ ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనకు ఈ చట్ట సవరణ ఉపయోగపడుతుందన్నారు. స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డుల పేర్లు ప్రజలను మానసికంగా సిద్ధం చేస్తాయని అన్నారు. రాయలసీమలో ఉద్యాన పంటలు ఎక్కువగా ఉండటంతో అక్కడి సిబ్బందిలో హార్టికల్చర్ నిపుణులను నియమించవచ్చని సూచించారు. అభివృద్ధికి అసలైన చిరునామాగా ఆంధ్రప్రదేశ్‌ను మార్చాలన్నారు. సంపద సృష్టించే క్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు అన్నారు. విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ.. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర 2047 ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వం పీ4 కార్యక్రమాన్ని సచివాలయాల ద్వారా అమలు చేస్తోందని చెప్పారు. సచివాలయ సిబ్బందికి గవర్నింగ్ బాడీ ఎవరనే విషయంలో స్పష్టత లేదని.. దీనిపై చట్ట సవరణ ద్వారా స్పష్టత ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు.

# తిరుమల లడ్డూపై మండలిలో స్వల్పకాలిక చర్చ

- పరస్పర విమర్శలతో సభలో గందరగోళం
- చర్చకు ముందే ప్రకటన చేస్తామన్న మంత్రి కేశవ్
- చర్చకు ముందు కుదరదన్న ఛైర్మన్
- గందరగోళం మద్దే సభ నేటికి వాయిదా

**అమరావతి,ఫిబ్రవరి26( వెలుతురు):**
ఏపీ శాసనమండలిలో తిరుమల లడ్డూ అంశంపై స్వల్పకాలిక చర్చలో వాదోపవాదాల మధ్య చర్చ ప్రారంభం అయ్యింది. అయితే పరస్పర విమర్శలతో సభను ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు శుక్రవారానికి వాయిదా వేశారు. చర్చ సందర్భంగా అధికార, విపక్ష సభ్యుల ఆందోళనలతో గందరగోళం ఏర్పడటంతో సమావేశాలను ఛైర్మన్ శుక్రవారం వాయిదా వేశారు. స్వల్పకాలిక చర్చలో భాగంగా తొలుత వైసీపీ సభ్యుడు పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డికి మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారు ఛైర్మన్. చర్చ సాగుతుండగా ప్రభుత్వం తరఫున స్టేట్‌మెంట్ ఇచ్చేందుకు తనకు అవకాశం కల్పించాలని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. స్వల్పకాలిక చర్చలో స్టేట్‌మెంట్ చేసే అవకాశం మంత్రికి ఉండదని..



రిప్లై మాత్రమే ఉంటుందని మండలి ఛైర్మన్ స్పష్టం చేశారు. స్టేట్‌మెంట్ కాపీలు సిద్ధం చేయాలని మండలి ఛైర్మన్ లేఖ రాశారని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. తన అనుమతి లేకుండా ఆ లేఖ సిద్ధం చేశారని ఛైర్మన్ తెలిపారు. ఈ క్రమంలో కల్తీ నెయ్యి అంశంపై శాసనమండలిలో గందరగోళం నెలకొంది. చర్చకు ప్రతిపక్షానికి ముందుగా అవకాశం ఇస్తామని మండలి ఛైర్మన్ మోషేను రాజు అన్నారు. దీంతో ప్రభుత్వం నుంచి స్టేట్‌మెంట్ వద్దంటారా అంటూ మంత్రి పయ్యావుల కేశవ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. 'స్టేట్‌మెంట్ ఇస్తామని మేము ముందే చెప్పాం. లఘు చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఎంత సమయమైనా చర్చకు అనుమతించండి. అర్ధరాత్రి వరకు చర్చ కొనసాగించినా మాకు ఇబ్బంది లేదు. వినేందుకు కూడా ఓపిక లేనప్పుడు ప్రశ్నలు ఎందుకు అడగాలి. చర్చకు వైకాపా సభ్యులు ఎందుకు భయపడుతున్నారు' అని ప్రశ్నించారు. తిరుమల లడ్డూపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ముందుగా ప్రభుత్వం నుంచి స్టేట్‌మెంట్‌కు అవకాశం కల్పించాలన్నారు మంత్రి. చర్చకు ప్రభుత్వం భయపడుతోందని విపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు. దేవదేవుడి ప్రసాదాన్ని రాజకీయాలకు వాడుకుంటున్నారని ఆయన విమర్శించారు. తిరుమల లడ్డూపై సభలో చర్చ చేపట్టాలని వైసీపీ సభ్యులు ఆందోళనకు దిగారు. అధికార, విపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం, గందరగోళం ఏర్పడింది. ఈ నేపథ్యంలో శాసనమండలి సమావేశాలను రేపటికి వాయిదా వేస్తున్నట్లు మండలి ఛైర్మన్ మోషేన్ రాజు ప్రకటించారు.

## డయేరియా నివారణకు అన్ని చర్యలు తీసుకున్న ప్రభుత్వం

- ముందస్తు చర్యలతో ప్రాణనష్టాన్ని నివారించిన అధికారులు
- డయేరియాప్రాంతాల్లో కేంద్రమంత్రి రామ్మోహన్ పర్యటన

**శ్రీకాకుళం,ఫిబ్రవరి26( వెలుతురు):**
డయేరియా ప్రభావిత ప్రాంతాల్లో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు గురువారం పర్యటించారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుతం శ్రీకాకుళం కార్పొరేషన్‌లో డయేరియా అదుపులోకి వచ్చిందన్నారు. ప్రభుత్వం డయేరియా వ్యాప్తి జరుగుతుందని తెలిసిన వెంటనే అన్ని రకాల చర్యలు చేపట్టిందన్నారు. ప్రస్తుతానికి 102 మంది మాత్రమే చికిత్స పొందుతున్నారని.. మొత్తం 120 కేసులు రిపోర్ట్ అయ్యాయని వెల్లడించారు. ప్రజలను ఆదిలోనే అప్రమత్తం చేయటంతో ప్రాణనష్టం నివారించగలిగామని కేంద్రమంత్రి చెప్పుకొచ్చారు. ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించిందని



అన్నారు. మంచినీటి సమస్య ఉందనే అపోహలు ఉన్నాయని... దానిపై మరింత విస్తృతంగా పరీక్షలు చేస్తున్నామని రామ్మోహన్ నాయుడు చెప్పారు. శ్రీకాకుళం కార్పొరేషన్‌లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జరిగిన అభివృద్ధిపై చర్చకు రాగలరా అంటూ వైసీపీకి సవాల్ విసిరారు కేంద్రమంత్రి. గత ప్రభుత్వంలో పనులన్నీ అయినవారికి కేటాయించి డబ్బులు తినేశారని ఆరోపించారు. రూ.100 కోట్లు పైగా గ్రాంట్స్ మంజూరుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. డయేరియా విషయంలోనూ వైసీపీ శవ రాజకీయం చేస్తోందని మండిపడ్డారు. వైసీపీ హయాంలో కాంట్రాక్టులు సిండికేట్ చేసి కమిషన్లు తీసుకున్నారని కేంద్రమంత్రి ఆరోపించారు. విమర్శలు చేస్తున్న వైసీపీ నేతలు.. వారి హయాంలో ఎందుకు పనులు మొదలు పెట్టలేదని కేంద్రమంత్రి రామ్మోహన్ ప్రశ్నించారు. డయేరియా వల్ల చనిపోయిన ఒకరికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించామని.. మిగతా వారి మరణాలపై పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. వైసీపీ నేతలు.. ప్రజల చావులను కోరుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్ కూర్మారావు సేవలు కార్పొరేషన్‌కు అవసరమని అన్నారు. హీట్ ఆఫ్ మూమెంట్‌లో ఆయన్ను సస్పెండ్ చేశారని.. దీనిపై ప్రభుత్వంతో మాట్లాడతానని చెప్పారు. కమిషనర్ కూర్మారావు విధుల్లో చేరిన 20 రోజుల్లో మంచి పనులు చేపట్టారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# గాలేరు-నగరిపై మండలిలో వాదోపవాదాలు

- రాయసలీమ ఎత్తిపోతల ఎప్పటికి పూర్తి చేస్తారన్న బొత్స
- వినే ఓపిక ఉండాలని మంత్రి నిమ్మల ఎదురుదాడి

**అమరావతి,ఫిబ్రవరి26( వెలుతురు):**
గాలేరు-నగరిపై చర్చలో అధికార, ప్రతిపక్షం మధ్య వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి. గాలేరు నగరి ప్రాజెక్టుపై వైసీపీ సభ్యులు ప్రశ్న లేవనెత్తారు. వరద నీరు కేవలం 30 రోజులు మాత్రమే వస్తుందని.. జగన్ ప్రభుత్వం 3,825 కోట్ల రూపాయలతో రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. గాలేరు నగరి ప్రాజెక్టుకు ఎంత బడ్జెట్ కేటాయించారని.. ఎప్పటిలోగా పూర్తి చేస్తారని ప్రశ్నించారు. మూడోసారి వాయిదా అనంతరం ఏపీ శాసనమండలి తిరిగి మొదలైంది. రాయలసీయ నీటి ప్రాజెక్టులపైనే మండలిలో మరోసారి రచ్చ జరిగింది. గాలేరు నగరి ప్రాజెక్టు, రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయాలపై వైసీపీ సభ్యులు ప్రశ్నలు సంధించగా మంత్రులు సమాధానాలు ఇచ్చారు. మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానం ఇస్తూ.. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి ఇతర ఎత్తిపోతల పథకాలకు ఉన్న తేడా తెలుసుకుని ప్రశ్నలు అడగాలని సూచించారు. ధైర్యంగా వాకౌట్ చేయకుండా సమాధానాలు వినాలన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై మరోసారి వివరాలు చెబుతానని మంత్రి తెలిపారు. సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. రాయలసీమ ఎత్తిపోతల పథకం అందరికీ అవసరమన్నారు. తెలంగాణ సీఎం రేవంత్



రెడ్డి వ్యాఖ్యలు వాస్తవమా? కాదా? అని ప్రశ్నించారు. ఈ పథకాన్ని ఎప్పటిలోగా ప్రారంభించి, ఎప్పటిలోగా పూర్తి చేస్తారో స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్ని ట్రిబ్యునల్ గొడవలు వచ్చినా ఆనాటి ప్రభుత్వం ముందుకు వెళ్లిందని బొత్స సత్యనారాయణ గుర్తు చేశారు. మంత్రి నిమ్మల రామానాయుడు మరోసారి స్పందిస్తూ.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన రోజే మాజీ మంత్రి హరీశ్ రావు కూడా మాట్లాడారని అన్నారు. 'జగన్‌తో మాట్లాడాం... అంతకుమించి ముందుకు వెళ్ళవద్దని జగన్‌కు చెప్పినట్లు బీఆర్‌ఎస్ నాయకులు చెప్పారు' అని తెలిపారు. తెలంగాణ రాజకీయ ప్రయోజనాల కోసం వారు మాట్లాడారని మంత్రి చెప్పారు. మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. రాయలసీమ లిఫ్ట్ విషయంలో తప్పంతా వైసీపీదే అని ఆరోపించారు. ప్రాజెక్టును ఆపి తప్పు చేసింది ఎవరో వైసీపీ నేతలు తెలుసుకోవాలన్నారు. సభా సాక్షిగా రాయలసీమకు జగన్ సర్కారు ఏమీ చేయలేదని వైసీపీ సభ్యులు నిరూపించారని చెప్పారు. 'జగన్‌తో మాట్లాడి రాయలసీమ లిఫ్ట్‌పై తామే స్టే తెచ్చామని ఆనాటి ఇరిగేషన్ మంత్రిగా ఉన్న హరీశ్ రావు స్పష్టంగా చెప్పారు. ఈ విషయాన్ని తెలంగాణ శాసనసభ వేదికగా హరీశ్ రావు తెలిపారు' అని మంత్రి గుర్తుచేశారు. చేతకాని వైసీపీ దద్దమ్మ ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టిందని విమర్శించారు. ప్రాజెక్టు ఆపితే... చేతకాకుండా కోర్టుకు వెళ్లి అఫిడవిట్ వేస్తే దానికి తాము సమాధానం చెప్పాలా అంటూ మంత్రి పయ్యావుల కేశవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com